ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
31-12-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 331, పేజీలు : 10+4 వెల : 6.50

## అయ్యప్పపై విమర్శలతో ఆందోళనలు, ఉద్రిక్తత
3లో

## నిప్పంటించుకొని ఇంజినీరింగ్ విద్యార్థిని ఆత్మహత్య

## ప్రధాని మోడీకి మాతృ వియోగం

### నూరేళ్ల జీవితాన్ని ముగించిన హీరాబెన్

### గుజరాత్‌లోని గాంధీ నగర్‌లో స్వయంగా అంత్యక్రియలు జరిపిన ప్రధాని





శుక్రవారం గాంధీనగర్‌లో తల్లి పాడె మోస్తున్న ప్రధాని మోడీ

**అహ్మదాబాద్, డిసెంబరు 30:** ప్రధాని నరేంద్రమోడీ మాతృమూర్తి హీరాబెన్ శుక్రవారం పరమపదించారు. వందోఏట ప్రవేశించిన మాతృమూర్తి అంటే ప్రధాని నరేంద్రమోడీకి ఎంతో ప్రేమ, గౌరవం. గుజరాత్‌పర్యటన ప్రతిసారి ఆయన తన తల్లిని కలిసి ఆశీస్సులు పొందడం క్రమం తప్పకుండా నిర్వహిస్తారు. గురువారం ఆమె ఆరోగ్యం కుదుటపడుతోందని వైద్యులుతెలిపినా శుక్రవారం తెల్లవారు ఝామున 3.30 గంటలకు ఆమె కన్నుమూసినట్లు యుఎన్ మెహతా హార్ట్ ఆసుపత్రి ప్రకటించింది. రెండురోజులక్రితం ఆమె అనారోగ్యానికి గురికావడంతో అహ్మదాబాద్ లోని యుఎన్ మెహతా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్డియాలజీ అండ్ రీసెర్చి సెంటర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ ఉన్న హీరాబెన్ ఆరోగ్యం విషమించడంతో తుదిశ్వాస విడిచారు. ఇటీవలే ఆమె వందవ పుట్టినరోజు వేడుకలు జరిగాయి. మాతృమూర్తి మరణంతోప్రధానిమోడీ ఢిల్లీనుంచి అహ్మదాబాద్ బయలుదేరారు. తాను పాల్గొనాల్సిన కార్యక్రమాలన్నింటినీ ఆయన రద్దుచేసుకున్నారు. రెండురోజులక్రితమే తన తల్లిని ఆసుపత్రిలో కలిసి చికిత్స వివరాలను డాక్టర్లనుంచి కూడా ప్రధానిమోడీ వాకబుచేసారు. వైద్యులు ఆమె ఆరోగ్యం నిలకడగానే ఉందని తెలపడంతో ఆయన తిరిగి ఢిల్లీకి వెళ్లారు. హీరాబాగా ≫2

## ఫిబ్రవరి 15 నుంచి సిబిఎస్ఇ పరీక్షలు
2లో

## యాదాద్రీశుని సేవలో రాష్ట్రపతి

### గవర్నర్ తమిళిసై, మంత్రి సత్యవతి రాథోడ్‌తో కలిసి ముర్ము పర్యటన

**యాదగిరిగుట్ట, డిసెంబరు 30, ప్రభాతవార్త :** యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని శుక్రవారం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం ఉదయం హైదరాబాద్ బొల్లారం రాష్ట్రపతి నివాస గృహం నుండి ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ప్రత్యేక హెలిక్యాప్టర్‌లో 9.30 నిమిషాలకు హెలిపాడ్‌కు చేరుకున్నారు. వారితో గవర్నర్ తమిళిసై, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ వెంట రాగా యాదాద్రి క్రింద ఏర్పాటు చేసిన ప్రత్యేక హెలిపాడ్‌లో రాష్ట్రపతికి విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వరరెడ్డి, ≫2



శుక్రవారం యాదగిరిగుట్టలో రాష్ట్రపతి ముర్ము, గవర్నర్ తమిళిసై, మంత్రి సత్యవతి రాథోడ్ తదితరులు

# 1365 గ్రూప్-3 పోస్టులు

### 26 శాఖల్లో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ

### అత్యధికంగా ఆర్థిక శాఖలో 712 పోస్టులు

### జనవరి 24 నుంచి దరఖాస్తుల స్వీకరణ

### నోటిఫికేషన్‌ను జారీ చేసిన టిఎస్‌పిఎస్‌సి

**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్ల జారీ ప్రక్రియ కొనసాగుతోంది. గురువారం 783 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం గ్రూప్-2 నోటిఫికేషన్ వెలువడగా.. శుక్రవారం 1365 సర్కార్ కొలువుల భర్తీ కోసం గ్రూప్-3 నోటిఫికేషన్ వెలువడింది. దరఖాస్తులను జనవరి 24 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. ఫిబ్రవరి 23 వరకు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నట్లు కమిషన్ కార్యదర్శి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మొత్తం 26 శాఖల్లో 1365 పోస్టులను భర్తీ చేయనున్నారు. 1365 గ్రూప్-3 పోస్టుల భర్తీ కోసం టీఎస్‌పీఎస్‌సీ శుక్రవారం నోటిఫికేషన్ నంబర్ 29/2022ను జారీ చేసింది. గ్రూప్-3 పోస్టుల్లో ఆర్థిక శాఖలో 712 పోస్టులున్నాయి. ఉన్నత విద్యలో 89 పోస్టులు, రెవిన్యూ శాఖలో 73, హోం డిపార్ట్‌మెంట్‌లో 70 పోస్టులు ఉన్నాయి. డిసెంబర్ నెలలోనే గ్రూప్- 2, 3, 4 నోటిఫికేషన్లను తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్‌సీ) జారీ చేసింది. డిసెంబర్ 1న 9168 పోస్టుల భర్తీ కోసం గ్రూప్-4 నోటిఫికేషన్‌ను టీఎస్‌పీఎస్‌సీ జారీ చేయగా.. శుక్రవారం (డిసెంబర్ 30) నుంచి దరఖాస్తులను సైతం స్వీకరిస్తున్నారు. డిసెంబర్-28న 783 పోస్టుల భర్తీ కోసం గ్రూప్-2 నోటిఫికేషన్ వెలువడగా.. దరఖాస్తులను జనవరి 18 నుంచి ఫిబ్రవరి 16 వరకు స్వీకరించనున్నట్టు టీఎస్‌పీఎస్‌సీ ప్రకటించింది. డిసెంబర్-30న 1365 పోస్టుల భర్తీ కోసం గ్రూప్-3 నోటిఫికేషన్‌ను టీఎస్‌పీఎస్‌సీ జారీ చేసింది. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను జనవరి 24 నుంచి ఫిబ్రవరి 23 వరకు స్వీకరించనున్నట్టు కమిషన్ నోటిఫికేషన్‌లో పేర్కొంది.

**వివిధ శాఖలో వారీగా పోస్టుల వివరాలు..**

వ్యవసాయ శాఖ- 27, పశుసంవర్థక శాఖ- 02, బీసీ సంక్షేమ శాఖ-27, ఎనర్జీ శాఖ-02, అటవీశాఖ- 07, ఆర్థికశాఖ-712, పౌరసరఫరాల శాఖ-16, జీఏడీ - 46, వైద్య, ఆరోగ్యశాఖ- 39, ఉన్నత విద్య శాఖ-89, హోంశాఖ- 70, పరిశ్రమల శాఖ-25, ఇరిగేషన్ శాఖ- 01, కార్మికశాఖ-33, మైనారిటీ సంక్షేమ శాఖ-06, మున్సిపల్ ≫2

## 5204 స్టాఫ్ నర్సుల భర్తీకి నోటిఫికేషన్

### వైద్య, ఆరోగ్యంతోపాటు సంక్షేమ గురుకులాల్లో నియామకాలు

### జనవరి 25 నుంచి దరఖాస్తులు

**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్ల ప్రక్రియ కొనసాగుతూనే ఉంది. గురువారం 783 గ్రూప్-2 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వెలువడిన మరుసటి రోజే శుక్రవారం 5204 స్టాఫ్‌నర్స్ పోస్టుల భర్తీ కోసం తెలంగాణ మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్‌ను జారీచేసింది. వైద్య, ఆరోగ్య శాఖలో స్టాఫ్ నర్సుల నియామకాలతోపాటు.. వివిధగురుకులాల్లోనూ స్టాఫ్‌నర్సుల నియామకాలను ఈ నోటిఫికేషన్ ద్వారా చేపట్టనున్నారు. రాష్ట్ర ≫2

## 950మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్ల నియామకం నేటినుండి
3లో

# సంక్రాంతిలోగా రుణమాఫీ!

### రైతులకు న్యూఇయర్ గిఫ్ట్!

### కుటుంబంలో ఒకరికి వర్తింపు

### అక్రమాలకు చెక్‌పెట్టే దిశగా చర్యలు



**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** రైతులకు సిఎం కెసిఆర్ న్యూఇయర్ గిఫ్ట్‌ను అందించబోతున్నారు. రెండు రోజుల క్రితం రైతులకు 10వ విడత రైతు బంధును ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం రుణ మాఫీని కూడా క్లియర్ చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. దీనికి సంబంధించి లక్ష రూపాయల వరకూ పంట రుణాలను రెండు పర్యాయాలు మాఫీ చేసే విషయంపై సంక్రాంతి లోపుగా ఒక ప్రకటన చేయనున్నారు. ఇప్పటికే 25 వేల రూపాయలు, 50 వేల రూపాయల లోపు వరకూ ఉన్న రుణాలను రెండు విడతలుగా మాఫీ చేయడం జరిగింది. ఇక వచ్చే ఏడాది జనవరి నెల నుండి రెండు దశల్లో 75 వేల రూపాయలు, లక్ష రూపాయల వరకూ రుణాలను మాఫీ చేయాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నిర్ణయించినట్లు అధికారవర్గాల ద్వారా వెల్లడవుతోంది. ఈ నేపథ్యంలో మొత్తంగా జనవరి నెల నుండి మార్చి నెలాఖరు వరకూ మళ్లీ వ్యవసాయ రుణాల మాఫీని పూర్తి చేసే దిశగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలియవచ్చింది.
మరోపక్క రుణ మాఫీలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఒకే కుటుంబం నుండి ఎక్కువ మంది వ్యక్తులకు లబ్ది చేకూరకుండా చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా ఆధార్ లింక్, పట్టాదార్ పాసు పుస్తకాలు, రేషన్ కార్డులతో క్రాస్ చెకింగ్ ద్వారా ఒకే కుటుంబంలో రిపీట్ రుణాలు పొందిన వారికి రుణ మాఫీ విషయంలో చెక్ పెట్టనుంది. ఇందుకు ఒక ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి ఆధార్ అనుసంధానంతో ఒక కుటుంబం ఒక లబ్దిదారులు అనే విధంగా రుణ మాఫీ జరుగనుంది. కాగా ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు 2018 సంవత్సరం నుండి పెండింగ్‌లో ఉన్న లక్ష రూపాయల వరకూ వ్యవసాయ రుణాల మాఫీని చేస్తున్నట్లు ప్రకటించారు. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 36.8 లక్షల మంది రైతుల పంట రుణాలను మాఫీ చేసేందుకు ప్రతిపాదనలను అధికారులు రూపొందించారు. ఇందుకోసం 25 వేల కోట్ల రూపాయలు అవసరం అవుతాయని అప్పట్లో అధికారులు అంచనా వేశారు. ఒకేసారి మొత్తంగా లక్ష రూపాయల వరకూ రుణాలను మాఫీ చేయడం కష్టమని గుర్తించిన ప్రభుత్వం నాలుగు విడతలుగా అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు అనుగుణంగా 2020 సంవత్సరంలో మొదటి విడతలో 2.96 లక్షల మంది రైతులకు 25 వేల రూపాయల వరకూ పంట రుణాలను మాఫీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 408 కోట్ల రూపాయలను ఖర్చు చేసింది. ఇక 2021లో రెండో విడతగా దాదాపు 6.06 లక్షల మంది రైతులకు సంబంధించి 50 వేల రూపాయల వరకూ రుణాలను మాఫీ చేయడం జరిగింది. ఇందుకు 4,900 కోట్ల రూపాయలను వినియోగించింది.
మరోపక్క రుణ మాఫీలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఒకే కుటుంబం నుండి ఎక్కువ మంది వ్యక్తులకు లబ్ది చేకూరకుండా చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా ఆధార్ లింక్, పట్టాదార్ పాసు పుస్తకాలు, రేషన్ కార్డులతో క్రాస్ చెకింగ్ ద్వారా ఒకే కుటుంబంలో రిపీట్ రుణాలు పొందిన వారికి రుణ మాఫీ విషయంలో చెక్ పెట్టనుంది. ఇందుకు ఒక ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి ఆధార్ అనుసంధానంతో ఒక కుటుంబం ఒక లబ్దిదారులు అనే విధంగా రుణ మాఫీ జరుగనుంది.





ప్రమాదంలో ధ్వంసమైన వాహనం, చికిత్స పొందుతున్న రిషబ్

## ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన స్టార్ క్రికెటర్ రిషబ్

### డివైడర్‌ను ఢీకొన్న వాహనం, రూర్కి సమీపంలో దుర్ఘటన

**రూర్కీ,డిసెంబరు 30:** టీమిండియా స్టార్‌క్రికెటర్ రిషబ్‌పంత్‌కు రోడ్డుప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. ఢిల్లీనుంచి ఉత్తరాఖండ్ వెళుతుండగా ఆతడు ప్రయాణిస్తున్న మెర్సిడిస్ కారు డివైడర్‌ను ఢీకొట్టడంతో ఈప్రమాదంజరిగింది. వాహనంలో మంటలు చెలరేగాయి. రూర్కి సమీపంలోచోటుచేసుకున్న ఈ ప్రమాదంలో పంత్ తీవ్రంగా గాయపడటంతో హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ప్రమాదసమయంలో తన మెర్సిడెస్ కారును పంతే నడిపాడు. మంటలు చెలరేగిన వెంటనే ఆతడు కారు విండో పగలగొట్టుకుని బయటకు దూకేశాడని స్థానికులు చెపుతున్నారు. ప్రమాద తీవ్రతకు కారు పూర్తిగా దగ్ధమైంది. ఘటనలో పంత్ తల, మోకాలికి తీవ్ర గాయాలయ్యాయి. వీపుభాగం కాలిపోయింది. కాలికి గాయం అయినట్లు తెలుస్తోంది. పోలీసులు ఆప్రాంతానికి చేరుకుని ప్రమాద ప్రాంతాన్ని పరిశీలించారు. పంత్‌ను రూర్కిలోని స్థానిక ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్సకోసం ఆతడిని డెహ్రాడూన్‌లో మ్యాక్స్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం పంత్ ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు ≫7

## కెసిఆర్ సర్కార్‌పై చార్జ్‌షీట్ వేస్తాం

### బిజెపి ఎంపి డా.లక్ష్మణ్



**హైదరాబాద్, డిసెంబరు 30 ప్రభాతవార్త:** కెసిఆర్ ప్రభుత్వంపై చార్జ్‌షీట్ వేస్తామని బిజెపి రాజ్యసభ సభ్యుడు డా.లక్ష్మణ్ అన్నారు శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణాలో 90 అసెంబ్లీ స్థానాలు, దేశ వ్యాప్తంగా 400 పార్లమెంటు స్థానాలే లక్ష్యంగా బిజెపి రూట్ మ్యాప్ సిద్ధమైందన్నారు. కెసిఆర్ హఠావో, తెలంగాణ బచావో పేరుతో ప్రజల్లోకి వెళ్తామన్నారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే తెలంగాణ ప్రజలకు ఉచిత వైద్యం, విద్య అందిస్తామన్నారు. ఏప్రిల్ నెలలో తెలంగాణలో జరిగే బిజెపి భారీ బహిరంగ సభకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా గానీ, బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. ఈ బహిరంగ సభలో కెసిఆర్ ప్రభుత్వంపై చార్జ్‌షీట్ విడుదల చేస్తామన్నారు. ప్రతి నియోజకవర్గంలోనూ బిజెపి టికెట్ కోసం నలుగురు అభ్యర్థులు పోటీ పడుతున్నారని అన్నారు. తెలంగాణ అత్యధిక పార్లమెంటు ≫7

## సర్పంచ్‌ల నిధులు వారంలో ఇవ్వాలి

### లేకుంటే ప్రగతిభవన్ బద్దలు కొడతాం

### తెలంగాణ పంచాయతీ ఛాంబర్ అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి హెచ్చరిక



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,డిసెంబరు30:** సర్పంచ్‌ల నిధుల దోపిడీపై తెలంగాణ పంచాయతీ ఛాంబర్ ఆగ్రహం వ్యక్తం చేసింది. సర్పంచ్‌ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వైఖరిని నిరసిస్తూ హైదరాబాద్‌లోని లక్డీకపూల్‌లో ఉన్న పంచాయతీ ఛాంబర్ కార్యాలయంలో భవిష్యత్తు కార్యాచరణపై శుక్రవారంనాడు సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు మంజూరు చేసిన ఆర్థిక సంఘం నిధులను రాష్ట్రప్రభుత్వం దోపిడీ చేసిందని, రాష్ట్ర ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుంటామని తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ ప్రెసిడెంట్ సత్యనారాయణరెడ్డి హెచ్చరించారు. వారం ≫2

## జాతీయ రహదారిపై పత్తి రైతుల ధర్నా

### గిట్టుబాటు ధర చెల్లించాలని డిమాండ్

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :** పండించిన పత్తికి గిట్టుబాటు ధర చెల్లించాలని డిమాండ్ చేస్తూ పత్తి రైతన్నలు కదం తొక్కారు. శుక్రవారం కొమురంభీం జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన రైతులు పెద్ద ఎత్తున జిల్లా కేంద్రానికి తరలివచ్చారు. జిల్లా రైతు హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రైతులు ఆసిఫాబాద్ ఛత్రపతి శివాజీ భవనం నుండి ప్రారంభమైన రైతు ర్యాలీ పలువీధులగుండా అంబేద్కర్ చౌక్ వద్దకు చేరుకున్నారు. అనంతరం రహ ≫7

# ఇళ్లలో పనిచేస్తూ పెంచి పెద్దచేసిన అమ్మ..

## విలువలతో కూడిన నిస్వార్థ జీవితం ఆమెది: తల్లి జ్ఞాపకాల్లో ప్రధాని మోడీ



శుక్రవారం గాంధీనగర్‌లో తల్లి హీరాబెన్ అంత్యక్రియల్లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 30**: చిన్ననాటి నుంచే ఎన్నో కష్టాలను చవిచూసిన అమ్మ జీవిత ప్రయాణం ఓ తపస్సులాంటిది. ఓ సామాన్య గృహిణిగా ఉంటూ పెంకుటింట్లో తమను పెంచి జీవిత పాఠాలు నేర్పిన ఆమెది విలువలతోకూడిన నిస్వార్థ జీవితం. ఓ నిరాడంబర కుటుంబం నుంచి భారత ప్రధానిగా ఎదిగే క్రమంలో అమ్మ హీరాబెన్ చూపిన ప్రభావం ఎనలేనిది. నామనసు, వ్యక్తిత్వంతో పాటు ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడంలో అమ్మ పాత్ర ఎంతో ఉంది అంటూ మాతృమూర్తి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తన బ్లాగ్‌లో వివరించారు. ఆమె ఓ సామాన్య గృహిణి. అందరు తల్లుల మాదిరే అసాధారణ మహిళ. ధీరత్వానికి చిహ్నం. చిన్నతనంలోనే మాతృమూర్తిని కోల్పోయి జీవితంలో ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్న ధీశాలి. తన తల్లి ముఖం కూడా ఆమెకు గుర్తులేదు. కనీసం తల్లి ఒడిలో పడుకుని సేదదీరిన క్షణాలు కూడా ఆమెకు లేవు. అమ్మ అనే జ్ఞాపకాలు లేకుండానే బాల్యం గడిపింది. మేం వాద్‌నగర్‌లో చిన్న పెంకులతో కూడిన మట్టింట్లో ఉండేవాళ్లం. నిత్యం ఎన్నో కష్టాలు. వర్షాకాలం వచ్చిందంటే చాలు ఇల్లంతా వర్షం నీటితో నిండిపోయేది. ఆ నీళ్లను పట్టుకునేందుకు అవి కారే చోట బకెట్లు, ఇతర సామగ్రిని అమ్మ ఉంచేది. అమ్మ కేవలం ఇంట్లో పనులకే పరిమితం కాలేదు. కుటుంబ ఖర్చుల కోసం ఇతర పనులు చేసేవారు. సమీపంలోని కొన్నిఇళ్లలో పాత్రలు కూడా కడిగేవారు. మిగతా సమయాల్లో చరఖా తిప్పేవారు. జీవితంలో ఎన్ని కష్టాలు వచ్చినా ఆమె ఎన్నడూ వెనకడుగు వేయలేదు. ఎదురైన సమస్యలన్నింటినీ ధైర్యంతో విజయవంతంగా ఎదుర్కొంది. ఎంతో శుభ్రతపాటించే అమ్మ పారిశుధ్య పనులు చేసేవారంటే ఎంతో గౌరవం. పరిశుభ్రత విషయంలో ఆమె నిక్కచ్చిగా ఉండేది. వాద్‌నగర్‌లో మా ఇంటి సమీపంలోకి ఎవరైనా పారిశుధ్య కార్మికులు వస్తే వారిని మా ఇంట్లో టీ తాగకుండా వెళ్లనిచ్చేవారు కాదు. ఇతరుల ఆనందం చూసి ఎంతో సంతోషించే ఆమెచాలా విశాల హృదయురాలు. ఒకసారి మా నాన్న ప్రాణ స్నేహితుడు చనిపోతే వారి కుమారుడు అబ్బాస్‌ను అమ్మ ప్రేమగా చూసేవారు. 2001లో గుజరాత్ ముఖ్యమంత్రిగా తొలిసారి బాధ్యతలు తీసుకునే ముందు అమ్మ ఆశీర్వాదం కోసం వెళ్లాను. ఆ సమయంలో ప్రభుత్వంలో ఎందుకు పనిచేస్తున్నావో నాకు తెలియదు కానీ ఎన్నడూ లంచం తీసుకోవద్దని కోరుకుంటున్నా అని చెప్పడం నాకు బాగా గుర్తు. ఓసారి నాకు పాఠాలు నేర్పిన గురువులందరికీ సత్కారం చేయాలని భావించా. ముఖ్యంగా నాకు అతిపెద్ద గురువైన అమ్మనుకూడా. కానీ అందుకు నిరాకరించిన ఆమె నేనొక సామాన్య వ్యక్తిని. నేను నీకు జన్మనివ్వొచ్చు. కానీ నీకు విద్యాబుద్ధులు చెప్పి పెద్ద చేసింది మాత్రం ఆ గొప్పవారేనని చెప్పింది.

ఆ కార్యక్రమానికి అమ్మ రాలేదు. కానీ నాకు అక్షరాలు నేర్పిన ఉపాధ్యాయుడు జేఠాభాయ్ జోషి కుటుంబం నుంచి ఒకరిని ఆహ్వానించాలని స్పష్టం చేసింది. అమ్మ ఆలోచనా విధానం, దూరదృష్టితో కూడిన ఆలోచన ఎల్లప్పుడూ నాకు స్ఫూర్తినిస్తాయి. ధీరత్వానికి చిహ్నం. పేదల సంక్షేమం కోసం పనిచేయాలనే తపన, స్ఫూర్తి ఆమె నుంచే వచ్చింది. ఓ భారతీయ మాతృమూర్తిలో ఉండే తపస్సు, నిస్వార్థం, సేవాతత్వాన్ని మా అమ్మ జీవితంలో చూశాను. అమ్మతో పాటు ఆమెలాంటి కోట్ల మంది మహిళలను చూసినప్పుడు భారత మహిళకు ఏదీ అసాధ్యం కాదనే విషయం స్పష్టంగా తెలుస్తుంది అని ప్రధాని మోడీ తన తల్లి గురించిన జ్ఞాపకాలను బ్లాగ్‌లో వివరించారు.



తల్లితో ప్రధాని మోడీ (ఫైల్)

# మాతృ వియోగం

పిలిచే మోడీ మాతృమూర్తి ప్రధాని తమ్ముడు పంకజ్ మోడీనివసిస్తున్న రాయసన్ గ్రామంలోనే ఉంటున్నారు. ప్రధాని తన పర్యటనల్లో ఎక్కువగా రాయసన్ సందర్శించి తన తల్లితో ఎక్కువ సమయం గడిపేవారు. గుజరాత్ గాంధీనగర్‌లోని హీరాబెన్ నివాసంనుంచే ఆమె అంతిమయాత్రను శుక్రవారం ప్రారంభించారు. మాతృమూర్తి పాడెను మోడీ మోసారు. అంతిమయాత్ర వాహనంలోనూ తల్లి పార్థీవదేహం వద్దనే కూర్చుని ఆయన భావోద్వేగానికి గురయ్యారు.

గాంధీనగర్ శ్మసానవాటికలో హీరాబెన్ అంత్యక్రియలు పూర్తిచేసారు. మోడీ తన సోదరులతోకలిసి ఆమె అంతిమ సంస్కారాలు నిర్వహించారు. మాతృమూర్తి శాశ్వతంగా దూరం అయ్యారని మోడీ భావోద్వేగంగా ట్వీట్‌చేసారు. నాతల్లి వందేళ్ల జీవితాన్ని పూర్తిచేసుకుని దేవుడి చెంతకు చేరిపోయారు. ఆమె జీవితప్రయాణం ఒక తపస్సులాంటిది. సన్యాసినిలా, కర్మయోగిలా, విలువలకు కట్టుబడిన వ్యక్తిలా నిస్వార్థజీవితాన్ని గడిపారు. ఆమెలో త్రిమూర్తులు ఉన్నట్లు భావిస్తున్నానని మోడీ ట్వీట్‌చేసారు. ఆమె వందవ పుట్టిన రోజున ఆమెను కలిసి ఆశీస్సులుపొందినపుడు తన తల్లి తనతో ఒక్కటే మాట చెప్పిందని, నీమనస్సుకు నచ్చినవిధంగా పనిచేయి. ఎంతో స్వచ్ఛతతో జీవించు అని బోధించారని ఈసందర్భంగా మోడీ గుర్తుచేసుకున్నారు.

**విషాదంలోనూ విధులు మరువని మోడీ**

మాతృమూర్తిని కోల్పోయిన విషాద వార్తను తెలుసుకున్నప్పటికీ ప్రధానిమోడీ పశ్చిమబెంగాల్‌కు సంబంధించిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోల్‌కత్తాలో వేదికపై కేంద్ర మంత్రులు అశ్వినివైష్ణవ్, గవర్నర్ సివి ఆనందబోస్ తదితరులు పాల్గొన్నారు. తల్లిని కోల్పోయిన విషాదంలో ఉన్నా మోడీ ఈ కార్యక్రమాన్ని వర్చువల్‌గా ప్రారంభించారు.

ఇతర అధికారిక కార్యక్రమాల్లోకూడా పాల్గొన్నారు. అంత్యక్రియల్లో పాల్గొని తన బాధ్యతలు పూర్తిచేసిన ప్రధాని అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా కోల్‌కత్తా కార్యక్రమాలన్నింటినీ వర్చువల్‌గానే ప్రారంభించారు. అధికార కార్యక్రమాలను రద్దుచేసుకుని గుజరాత్‌కు రావద్దని తన మంత్రివర్గ సహచరులకుసైతం సందేశాలు పంపించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న తర్వాతనే ఢిల్లీకి రావాలని చెప్పారని రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. కేంద్ర మంత్రి అమిత్‌షాకూడా ముందస్తు షెడ్యూలుతో కర్ణాటక వెళ్లారు.

ఓవైపు బాధ గుండెలను పిండేస్తున్నా దేశం కోసం పనిచేసే మోడీలాంటి నాయకులు అతి తక్కువమంది మాత్రమే ఉన్నారని, తల్లి ప్రాణాలు కోల్పోయినా అమె అంత్యక్రియల్లో పాల్గొన్న వెంటనే షెడ్యూలుప్రకారం ఆయన అన్ని కార్యక్రమాల్లోనూ పాల్గొన్నారని, మోడీ నిజమైన కర్మయోగి అని హ్యాట్సాఫ్ అని మాలాంటి వాళ్లందరికీ మీరే స్ఫూర్తి అని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ అన్నారు. ప్రధాని నిబద్ధతను కార్యదీక్షను కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా కొనియాడారు. దేశమే ఫస్ట్, వ్యక్తిగతం లాస్ట్ అంటూ తమిళనాడు బిజెపి అధ్యక్షుడు అన్నామలై ట్వీట్‌చేసారు. దేశ అభివృద్ధికి నిర్విరామ కృషిచేస్తున్న ప్రధానిమోడీకి వ్యక్తిగత అంశాలు కూడా ఆటంకం కలిగించలేవని బిజెపి ప్రధాన కార్యదర్శి సిటిరవి అన్నారు.

### SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:30/12/22

DAY - SINGAM SERIES Dr No:167
1st Prize Rs.100000/- 479632
2nd Prize Rs.7000/- 25761
3rd Prize Rs.3500/-
20718 33184 41465 81947 83142
87542 88508 89019 90863 92599
4th Prize Rs.200/-
1838 2002 3226 4544 4585 5113 5866
9011 9824 9977
5th Prize Rs.100/-
0355 1203 1424 4693 5157 6612 7147
7902 8370 9871
6th Prize Rs.50/-
0263 1808 2856 4039 5437 7005 8995
0337 1839 3102 4046 5571 7185 9050
0452 1959 3152 4106 5940 7206 9178
0506 1997 3197 4156 5973 7284 9182
0796 2198 3239 4593 6119 7409 9402
0934 2238 3438 4642 6159 7674 9589
0946 2263 3627 4738 6263 7705 9599
1168 2351 3653 4905 6363 8011 9616
1193 2467 3680 4968 6400 8013 9784
1316 2491 3738 5008 6446 8423 9803
1627 2628 3760 5015 6603 8441
1629 2721 3802 5133 6810 8493
1694 2759 3810 5148 6892 8613
1700 2800 3880 5198 6916 8681
1799 2841 3978 5322 6998 8801

DAY - KUIL SERIES Dr No:167
1st Prize Rs.100000/- 862493
2nd Prize Rs.7000/- 15957
3rd Prize Rs.3500/-
16009 23634 33242 39958 53851
60235 63674 67214 76392 81805
4th Prize Rs.200/-
1187 1740 3607 5606 5811 5854 6420
7167 7789 9160
5th Prize Rs.100/-
0350 0361 1328 4242 4469 4556 4782
7074 8936 9877
6th Prize Rs.50/-
0186 1880 3374 4775 6686 7567 9164
0202 1928 3578 5028 6705 7638 9172
0225 2208 3602 5088 6765 7761 9319
0227 2275 3675 5189 6806 7921 9338
0312 2287 3707 5266 6906 8102 9519
0600 2547 3810 5349 6991 8417 9738
0605 2722 3877 5529 7052 8485 9797
0606 2729 3899 5742 7110 8508 9879
1221 2752 3948 5909 7264 8557 9942
1461 2848 4250 5950 7293 8560 9969
1483 2884 4252 6081 7371 8756
1525 3039 4429 6139 7398 8813
1557 3136 4475 6192 7415 8984
1719 3217 4716 6453 7456 9091
1838 3333 4746 6643 7500 9137

### ROSA DEER GOLD FRIDAY
DrawDate on:30/12/22

DAY - ROSA SERIES Dr No:167
1st Prize Rs.100000/- 716769
2nd Prize Rs.7000/- 88533
3rd Prize Rs.3500/-
02931 13460 23088 25782 35246
44295 52631 66418 72504 78618
4th Prize Rs.200/-
0556 1729 3434 3542 3848 5775 6277
8415 8466 9298
5th Prize Rs.100/-
0019 0131 0553 0637 1574 4562 6196
6520 8673 9224
6th Prize Rs.50/-
0012 1530 2462 3694 5596 7519 9082
0015 1543 2532 3754 5713 7623 9270
0149 1567 2712 3854 5830 7714 9299
0362 1588 2778 3858 5986 7971 9320
0414 1679 2863 4099 6119 7975 9565
0551 1711 2875 4235 6325 8018 9681
0600 1774 3082 4281 6612 8041 9814
0803 1779 3172 4324 6642 8122 9837
0887 1925 3200 4343 6648 8125 9844
0900 1935 3207 4355 6746 8175 9867
0942 1963 3230 4704 6849 8692
1156 1986 3449 5102 7167 8704
1388 2018 3481 5498 7181 8715
1429 2056 3592 5523 7393 8766
1483 2369 3687 5574 7485 8949

DAY - DEER SERIES Dr No:167
1st Prize Rs.100000/- 538246
2nd Prize Rs.7000/- 86026
3rd Prize Rs.3500/-
01077 10220 14977 30220 32386
37594 43401 47727 59882 67223
4th Prize Rs.200/-
1018 1152 1237 2262 2620 2881 3393
6310 6701 7530
5th Prize Rs.100/-
0978 1348 2468 4500 4796 5191 6917
6978 8594 9646
6th Prize Rs.50/-
0222 1150 2667 4447 6343 7705 9073
0259 1500 2841 4582 6454 7718 9209
0278 1731 2901 4734 6748 7795 9320
0287 1776 3136 4769 6900 7832 9371
0551 1852 3296 4924 6951 7928 9404
0552 1893 3330 4928 7049 7971 9565
0589 2146 3355 4965 7113 8090 9597
0703 2224 3365 5204 7125 8178 9614
0711 2243 3765 5351 7181 8370 9632
0810 2247 3782 5386 7249 8577 9873
0820 2369 3789 5576 7291 8581
0830 2407 3939 5600 7428 8718
0924 2552 4037 5820 7513 8899
1057 2573 4132 6302 7547 8945
1129 2581 4302 6304 7685 8968

### THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:30/12/22

DAY - THANGAM SERIES Dr No:167
1st Prize Rs.100000/- 143174
2nd Prize Rs.7000/- 90392
3rd Prize Rs.3500/-
07395 31561 32947 33027 34325
36529 60195 64785 77295 90081
4th Prize Rs.200/-
0967 2296 2460 3047 5972 6849 7882
8304 8819 9384
5th Prize Rs.100/-
0336 0628 0991 1497 3714 4226 4819
4974 6352 7211
6th Prize Rs.50/-
0101 1219 2585 3998 6235 7737 9648
0287 1306 2746 4064 6482 7788 9655
0378 1364 2790 4192 6491 7793 9703
0379 1403 2899 4203 6579 7940 9820
0380 1454 2902 4364 6650 8030 9893
0414 1643 2978 4618 6796 8054 9896
0546 1722 3015 4736 6825 8444 9983
0563 1826 3094 5016 6903 8501 9987
0685 1892 3389 5351 6916 8547 9988
0902 1936 3418 5386 6933 8713 9992
0992 2110 3476 5442 6988 8739
1063 2180 3615 5462 7087 8924
1156 2378 3658 5643 7109 9470
1169 2467 3802 5886 7273 9484
1195 2584 3854 6005 7702 9638

DAY - VAIRAM SERIES Dr No:26
1st Prize Rs.50000/- 356587
2nd Prize Rs.7000/- 23020
3rd Prize Rs.3500/-
21825 28719 30213 38270 41528
43900 45909 52693 67134 79684
4th Prize Rs.200/-
0736 1141 1252 3338 3549 3693 4059
6921 8004 9123
5th Prize Rs.100/-
0163 2162 2538 2573 3299 3928 4619
4998 6375 9107
6th Prize Rs.50/-
0017 0805 2235 3869 5516 7118 8960
0036 1068 2414 4109 5524 7140 9037
0066 1200 2493 4173 5555 7203 9089
0098 1301 2794 4206 5752 7284 9186
0139 1331 2856 4309 5774 7292 9394
0343 1381 2976 4348 6114 7593 9427
0450 1420 3006 4498 6129 7596 9547
0485 1576 3208 4640 6145 7747 9548
0522 1644 3293 4886 6244 7879 9813
0523 1719 3359 4946 6459 8056 9874
0564 1725 3362 5131 6507 8369
0683 1755 3472 5279 6560 8371
0722 1838 3684 5315 6685 8451
0765 1999 3801 5390 6793 8527
0792 2073 3828 5499 6887 8923

### NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:30/12/22

DAY - NALLANERAM SERIES Dr No:167
1st Prize Rs.50000/- 739629
2nd Prize Rs.7000/- 54891
3rd Prize Rs.3500/-
03139 06784 36962 45955 56012
65599 79883 81891 86579 95066
4th Prize Rs.200/-
0257 1041 1749 2396 2992 3113 4718
5392 6369 8711
5th Prize Rs.100/-
0900 1709 3171 3220 4467 5076 5367
5449 5671 7827
6th Prize Rs.50/-
0002 1020 2752 4223 5770 7593 8754
0046 1101 2907 4319 5786 7677 8775
0052 1301 2972 4461 5788 7687 8902
0144 1362 3051 4557 5826 7740 9133
0452 1402 3077 4575 5996 7746 9136
0473 1642 3107 4606 6243 7755 9244
0509 1663 3212 4783 6376 7867 9429
0570 1801 3388 4836 6492 7923 9846
0616 1842 3419 4951 6618 8129 9905
0637 1855 3422 5038 6623 8228 9978
0694 1992 3514 5053 6650 8250
0752 2345 3635 5065 7272 8280
0812 2402 3718 5418 7323 8462
0846 2424 3743 5488 7413 8466
0983 2519 3959 5751 7513 8585

DAY - MANI SERIES Dr No:26
1st Prize Rs.50000/- 216212
2nd Prize Rs.7000/- 09842
3rd Prize Rs.3500/-
18485 36973 43364 51305 56325
72125 75117 83522 86509 99278
4th Prize Rs.200/-
1733 3331 3913 3995 6495 6933 7384
7447 7838 9917
5th Prize Rs.100/-
0795 1293 2246 2439 6344 6989 7499
7955 8608 8628
6th Prize Rs.50/-
0063 1364 2442 4497 6632 7626 9262
0111 1455 2609 4876 6679 7661 9331
0193 1588 2641 4877 6695 7899 9420
0373 1783 3001 5387 6708 8042 9436
0507 1826 3027 5606 6727 8066 9444
0690 1854 3053 5645 6830 8076 9499
0803 1972 3303 5664 6922 8416 9708
0817 2004 3711 5863 7008 8459 9716
0874 2112 3940 5923 7018 8667 9732
0890 2143 3951 5993 7093 8712 9955
0977 2192 4109 6090 7168 8766
0993 2335 4132 6222 7234 8790
1189 2352 4208 6321 7274 9034
1319 2353 4219 6524 7367 9041
1336 2440 4299 6609 7549 9141

### KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:30/12/22

DAY - KUMARAN SERIES Dr No:167
1st Prize Rs.50000/- 725816
2nd Prize Rs.7000/- 35910
3rd Prize Rs.3500/-
15232 15282 33979 47935 57131
64776 68697 68803 87708 97195
4th Prize Rs.200/-
1632 1885 2528 5136 6518 7440 7765
7887 7895 9317
5th Prize Rs.100/-
1628 3122 3295 3718 3976 6458 7277
7650 9055 9251
6th Prize Rs.50/-
0076 1190 2585 4660 5819 7380 8891
0089 1329 2852 4693 5838 7656 9143
0143 1350 3038 4870 5845 7873 9260
0172 1467 3171 4914 5988 7893 9293
0262 1492 3266 4993 6038 8004 9571
0349 1498 3313 4999 6143 8115 9593
0409 1716 3373 5036 6157 8164 9700
0449 1897 3792 5291 6242 8170 9844
0578 1969 3836 5379 6454 8222 9863
0611 2022 3862 5417 6527 8496 9938
0622 2033 4257 5624 6802 8511
0682 2197 4349 5690 6975 8574
0852 2344 4394 5709 7095 8641
1030 2567 4433 5710 7203 8750
1073 2584 4508 5714 7319 8829

DAY - VISHNU SERIES Dr No:167
1st Prize Rs.50000/- 137413
2nd Prize Rs.7000/- 57350
3rd Prize Rs.3500/-
11127 14116 16387 25589 30747
53171 56769 65688 78305 88433
4th Prize Rs.200/-
0496 2746 2844 4245 4912 5044 5991
7297 7593 8031
5th Prize Rs.100/-
1819 2095 2804 4383 4675 4726 7100
7648 8543 9269
6th Prize Rs.50/-
0054 1594 2685 4144 5893 7675 9444
0071 1626 2846 4183 5929 7740 9469
0180 1660 2859 4424 6055 7878 9482
0428 1686 2906 4570 6094 7948 9549
0519 1833 2933 4635 6149 7956 9650
0623 1834 2999 4647 6158 8062 9681
0663 1947 3146 4755 6328 8064 9701
0769 1956 3203 4861 6398 8306 9755
0786 2012 3215 4911 6497 8509 9757
0787 2049 3315 5018 6552 8706 9806
0819 2329 3534 5371 6961 8939
0951 2454 3638 5413 7182 9063
1068 2565 3875 5417 7354 9224
1319 2595 3923 5627 7492 9232
1321 2656 3998 5872 7568 9275

### SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:30/12/22

SWARNALAXMI SERIES Dr No:167
1st Prize Rs.50000/- 859943
2nd Prize Rs.7000/- 15528
3rd Prize Rs.3500/-
26337 37222 48516 48663 59417
61539 72339 83108 83810 94407
4th Prize Rs.200/-
0479 1236 2165 2518 2837 5077 7052
7320 7786 9244
5th Prize Rs.100/-
0913 2190 3284 3608 5464 6115 6469
6709 7939 9632
6th Prize Rs.50/-
0032 1347 3114 4823 6431 7797 8655
0173 1536 3123 4833 6488 7816 8743
0223 1561 3137 4990 6550 7861 8759
0246 1927 3178 5063 6812 7868 8982
0278 1998 3236 5110 6883 7878 9337
0343 2005 3330 5495 6942 8034 9389
0439 2160 3397 5597 7054 8039 9644
0672 2200 3414 5651 7153 8042 9697
0859 2418 3446 5704 7291 8103 9728
0886 2448 3530 5755 7352 8135 9986
0973 2462 3875 5776 7560 8289
0978 2779 4290 5868 7654 8390
1013 2865 4307 5939 7707 8412
1128 2927 4455 6343 7773 8483
1137 3082 4505 6381 7794 8581

DAY - LION SERIES Dr No:26
1st Prize Rs.50000/- 558138
2nd Prize Rs.7000/- 71940
3rd Prize Rs.3500/-
14711 25121 36261 47389 58214
69632 71575 82855 93219 93715
4th Prize Rs.200/-
0108 0467 0634 0649 1824 5053 8053
8414 9199 9447
5th Prize Rs.100/-
1425 1689 3399 4235 4706 6640 6830
6876 7458 9310
6th Prize Rs.50/-
0041 1722 3166 4472 6709 8145 9332
0235 1756 3261 4514 6778 8153 9387
0430 1800 3610 4632 6926 8392 9494
0489 1837 3645 4718 6994 8424 9541
0520 1876 3657 4833 7070 8455 9544
0529 2084 3833 4863 7151 8528 9662
0574 2138 3857 5064 7163 8533 9678
0654 2203 3904 5485 7408 8606 9797
0914 2595 3911 5512 7419 8648 9888
0993 2938 3955 5846 7641 8705 9911
1139 2942 3983 6011 7733 8710
1483 2991 4007 6437 7788 8862
1528 3041 4031 6507 7930 8942
1663 3124 4090 6538 8085 9058
1694 3158 4390 6547 8099 9316

# భర్తీకి నోటిఫికేషన్

వ్యాప్తంగా 5204 స్టాఫ్‌నర్స్ పోస్టుల భర్తీ కోసం తెలంగాణ మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు శుక్రవారం నోటిఫికేషన్ నంబర్ 03/2022ను జారీ చేసింది. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను జనవరి 25 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. దరఖాస్తులను ఫిబ్రవరి 15 వరకు స్వీకరిస్తారు. వివిధ శాఖల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో స్టాఫ్‌నర్సుగా పనిచేస్తున్న వారు తమ శాఖల నుంచి అనుభవం సర్టిఫికెట్‌ను దరఖాస్తుతో పాటు జత చేయాల్సి ఉంటుందని రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. డీఎంఈ, డీహెచ్ పరిధిలో 3823, వైద్య విధాన పరిషత్‌లో 757 స్టాఫ్‌నర్స్ పోస్టులను భర్తీ చేయనున్నారు. అలాగే ఎంఎన్‌జే సంస్థల్లో 81, తెలంగాణ మైనారిటీ గురుకులాల్లో 127, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖలో 08, మహాత్మాజ్యోతి బాపూలే బీసీ గురుకులాల్లో 197, గిరిజన గురుకులాల్లో 74, సోషల్ వెల్ఫేర్ గురుకులాల్లో 124, తెలంగాణ రెసిడెన్షియల్ సొసైటీలో 13 స్టాఫ్ నర్స్ పోస్టులను భర్తీ చేయడానికి మెడికల్ సర్వీసెస్ బోర్డు నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఇప్పటికే వైద్య, ఆరోగ్య శాఖలో 954 వైద్యుల పోస్టుల కోసం నోటిఫికేషన్ జారీ చేసి.. మెరిట్ లిస్టు ప్రకటించిన వైద్య,ఆరోగ్య శాఖ నేడు (శనివారం) వారికి అపాయింట్‌మెంట్ ఆర్డర్స్‌ను కూడా ఇవ్వనున్న నేపథ్యంలో మరో 5204 స్టాఫ్‌నర్స్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌ను తెలంగాణ మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం అవుతోంది.

# యాదాద్రీశుని సేవలో రాష్ట్రపతి

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్‌కుమార్, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, కలెక్టర్ పమేలా సత్పతి, ఇఒ గీత, చైర్మన్ నరసింహమూర్తి, రాచకొండ పోలీసు కమీషనర్ మహేష్ భగవత్, డిసిపి నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ ఎం.వీ.భూపాల్‌రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు.

అనంతరం రాష్ట్రపతి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి దర్శనం కోసం కొండపైకి ప్రత్యేకంగా వేసిన సిసి రోడ్డు మార్గం గుండా వెళ్లారు. ఆలయంలో వారికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. రాష్ట్రపతి ముందుగా ప్రధాన ఆలయంలో ధ్వసస్థంబానికి మొక్కి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముఖమండపంలో రాష్ట్రపతి, రాష్ట్రపతి కుమార్తె ఇతిశ్రీముర్ము గవర్నర్‌కు వేదపండితులు ఆలయ ముఖ మండలంలో ప్రధాన అర్చకులు నల్లంతిగల లక్ష్మీనరసింహాచార్యులు ఇతర అర్చక బృందం వేదాశీర్వచనం చేశారు. శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి జ్ఞాపికను అందజేశారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీని తిలకించి స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అద్దాల మండపం తిలకించారు. ఉత్తర రాజగోపురం ముందు రాష్ట్రపతితో మంత్రులు, అధికారులు దేవాలయ సిబ్బంది ఫోటోలు దిగారు. రాష్ట్రపతి రాక సందర్భంగా సుమారు 1400 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహించారు. పోలీసు గౌరవ వందనాన్ని రాష్ట్రపతి స్వీకరించారు. తిరిగి హెలికాప్టర్ 10.30కు హైద్రాబాద్‌కు బయలుదేరారు.

యాదాద్రికి స్వామివారిని ఐదవ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దర్శించుకోగా ఆలయ పునఃనిర్మాణం తరువాత మొట్టమొదటిగా దర్శించుకున్న రాష్ట్రపతిగా నిలిచిపోయారు. భద్రత కారణాల దృష్ట్యా మధ్యాహ్నం వరకు భక్తులకు దర్శనాలు నిలిపివేశారు. లోటుపాట్లు లేకుండా పోలసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు.

## వారం - వర్జ్యం

**31-12-2022 శనివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
పుష్య మాసం, శుక్ల పక్షం, కార్తి పూర్వాషాఢ
నవమి రా.10-42; రేవతి సా.04-27
వర్జ్యం లేదు
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## ఫిబ్రవరి 15నుంచి సిబిఎస్‌ఇ 10,12 తరగతుల పరీక్షలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 30:** కేంద్ర మాధ్యమిక విద్యాశాఖ బోర్డు శుక్రవారం పదోతరగతి, 12వ తరగతి పరీక్షల షెడ్యూలును విడుదలచేసింది. 2023కు సంబంధించి పది, పన్నెండు తరగతుల పరీక్షల తేదీలుప్రకటించింది. ఈ రెండు తరగతుల పరీక్షలను ఫిబ్రరి 15, ఏప్రిల్ ఐదు తేదీలమధ్య నిర్వహించనున్నట్లు సిబిఎస్‌ఇ వెల్లడించింది. మొత్తం పరీక్షలు మార్చి 21వ తేదీతోముగుస్తాయి. ఇందుకు సంబంధించి సిబిఎస్‌ఇ ఇప్పటికే అభ్యాసపరీక్షలకు షెడ్యూలును విడుదలచేసింది ప్రాక్టీకల్స్ జనవరి రెండవ తేదీనుంచి ప్రారంభం అవుతాయి. రెండు సబ్జెక్టులకు మధ్య విరామం కూడా తగినంతగా ఉందని, పోటీప్రవేశపరీక్షలను కూడా పరిగణనలోనికి తీసుకుని పరీక్షల తేదీలు నిర్ణయించినట్లు వెల్లడించింది. పరీక్షలు ఉదయం పదిన్నర గంటలకు ఖచ్చితంగాప్రారంభం అవుతాయని వివరించింది. విద్యార్థులు తమ పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లు ఇతరత్రా వివరాలను సిబిఎస్‌ఇ వెబ్‌సైట్‌నుంచి తెలుసుకోవచ్చని, డౌన్‌లోడ్‌చేసుకోవచ్చని వివరించిన సంస్థ సిబిఎస్‌ఇడాట్ జిఒవిడాట్‌ఇన్ అనే వెబ్‌సైట్ లేదా సిబిఎస్‌ఇ డాట్ ఎన్‌ఐసిడాట్ ఇన్ వెబ్‌సైట్లనుంచి పొందవచ్చని తేల్చింది. ఈసారి మొత్తం 34 లక్షలమంది విద్యార్థులు సిబిఎస్‌పి పది, పన్నెండు తరగతులకు హాజరవుతున్నట్లు వెల్లడించింది.

# 1365 గ్రూప్-3 పోస్టులు

శాఖ-18, పంచాయత్‌రాజ్ శాఖ- 29, ప్లానింగ్ డిపార్ట్‌మెంట్- 03, రెవిన్యూ శాఖ- 73, ఎస్సీ డెవలప్‌మెంట్ శాఖ -36, పాఠశాల విద్య శాఖ- 56, రవాణా అండ్ రోడ్లు భవనాల శాఖ-12, గిరిజన సంక్షేమ శాఖ-27, మహిళా శిశు సంక్షేమ శాఖ-03, టూరిజం, కల్చరల్ శాఖ- 05, ట్రైకార్-01లో మొత్తం 26 శాఖల్లో 1365 పోస్టుల భర్తీ కోసం గ్రూప్-3 నోటిపికేషన్‌ను టీఎస్‌పీఎస్‌సీ శుక్రవారం నోటిఫికేషన్‌ను జారీ చేసింది.

**మే 21 నుంచి డిసెంబర్ 30 వరకు 22 నోటిఫికేషన్లు జారీ**

తెలంగాణలో ఈ ఏడాది మే 21 నుంచి డిసెంబర్ 30వరకు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్‌సీ) నుంచి 22 నోటిఫికేషన్లు వెలువడ్డాయి. మొత్తం 22 నోటిఫికేషన్ల ద్వారా 17,457 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్లను టీఎస్‌పీఎస్‌సీ జారీ చేసింది. ఏప్రిల్ 26న నోటిఫికేషన్ నంబర్ 04/2022ను 503 పోస్టుల భర్తీ కోసం గ్రూప్-1 నోటిఫికేషన్‌ను జారీ చేయడం మొదలు డిసెంబర్ 30న 1365 పోస్టుల భర్తీ కోసం జారీ చేసిన గ్రూప్-3 నోటిఫికేషన్ వరకు మొత్తం 22 నోటిఫికేషన్ల ద్వారా మొత్తం 17,457 పోస్టుల భర్తీ కోసం వివిధ నోటిఫికేషన్లను జారీ చేసినట్టు టీఎస్‌పీఎస్‌సీ ప్రకటించింది.

# వారంలో ఇవ్వాలి

రోజుల్లో తమ నిధులు తమకు ఇవ్వకపోతే ఛలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టి,ప్రగతి భవన్‌ను ముట్టడిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పిఆర్ యాక్ట్ తీసుకొచ్చారని రాష్ట్రంలో 12 వందలకు పైగా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన కోసం కేంద్రం నిధులు విడుదల చేస్తే... రాష్ట్ర ప్రభుత్వం తన అవసరాలకు వాడుకుందని వాపోయారు. ఈ నిధులను నిబంధనలకు విరుద్ధంగా వాడుకుందని మండిపడ్డారు. స్టాంప్ డ్యూటీ, మైనింగ్ ఫీజులను ప్రభుత్వం తీసుకుంటుందని... కేంద్రం ఇచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులను సైతం దుర్వినియోగం చేస్తూ ఉపయోగించుకుంటుందని మండిపడ్డారు. ఫిర్యాదులు రావడంతో గ్రామ పంచాయతీ పేరుతో బ్యాంక్ అక్కౌంట్లు ఓపెన్ చేయించిందని పేర్కొన్నారు. కేంద్రం నుంచి నిధులు రాగానే దారి మళ్లించారని అధికారులను ప్రభుత్వం ఆదేశించిందన్నారు. గ్రామ పంచాయతీ నిధులను ప్రభుత్వం దొంగతనం చేసిందని ఆరోపించారు. గ్రామాల్లో మొక్కలు చనిపోతే కలెక్టర్లు సర్పంచ్‌లను సస్పెండ్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.వారం లోగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఆర్థికం సంఘం నిధులను వెనక్కి ఇవ్వాలని కోరారు.లేని పక్షంలో చలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టి ప్రగతి భవన్ తలుపులు బద్దలు కొడతామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వానికి 6 నెలల కాలపరిమితి ఉంటే సర్పంచ్‌లకు ఏడాది ఉందని, రానున్న ఎన్నికల్లో తమ సర్పంచ్‌ల సత్తా రాష్ట్ర ప్రభుత్వానికి చూపిస్తామని సత్యనారాయణరెడ్డి ధ్వజమెత్తారు. కేంద్రం నుంచి నిధులు రాగానే... దారి మళ్లించాలని అధికారులను రాష్ట్ర ప్రభుత్వమే ఆదేశించిదన్నారు. పీఆర్ చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారని ప్రధాన కార్యదర్శి సిద్దార్థ ఆరోపించారు. గ్రామాలలో అప్పులు చేసి పనులు చేయిస్తున్నామని తెలిపారు. కట్ చేసిన డబ్బులు తిరిగి ఇవ్వాలని, మిగతా నిధులు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## వార్తాఫలం

**మేషం:** తీర్థ యాత్రలు చేస్తారు. అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయిగా ఉంటుంది.

**వృషభం:** వ్యాపారులకు బాగుంటుంది. ధర్మ రక్షణకై పాటుపడతారు.

**మిథునం:** స్త్రీలకు శుభ యోగం. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కర్కాటకం:** మీ శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. చర్చలు ఫలిస్తాయి.

**సింహం:** ప్రముఖుల ఆహ్వానం అందుకుంటారు. ధార్మిక చింతన అలవడుతుంది.

**కన్య:** భూ వివాదాలు తీరుతాయి. కుటుంబంలో ఐక్యత లోపిస్తుంది.

**తుల:** వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది. హోల్ సేల్ వ్యాపారులకు బాగుంటుంది.

**వృశ్చికం:** దేవాలయాలు సందర్శిస్తారు. విద్యార్థులకు శుభ యోగం. గృహ ప్రాప్తి.

**ధనుస్సు:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. ఆదాయానికి తగిన ఖర్చులు.

**మకరం:** ఉత్సాహంగా గడుస్తుంది. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. చర్చలు వాయిదా.

**కుంభం:** కోర్టు తీర్పులు అనుకూలం. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మీనం:** సన్నిహితుల సహకారంతో ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 66.94 కోట్లు
మరణాలు-66.42 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 243
మరణాలు - 1

**తెలంగాణలో**

తాజా కేసులు- 9
మృతులు -0

## ప్రధాని మాతృమూర్తి మరణంపై సిఎం కెసిఆర్, మంత్రుల సంతాపం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 30:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాతృమూర్తి హీరాబెన్ మరణం పట్ల బిఆర్ఎస్ అధినేత,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సంతాపం తెలిపారు. ప్రధానికి,వారి కుటుంబ సభ్యులకు కెసిఆర్ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ మాతృమూర్తి హీరాబెన్ మోడీ శుక్రవారం తెల్లవారు జామున 3.39 గంటలకు కన్ను మూశారు. ఇటీవలే 100వ పుట్టిన రోజు పూర్తి చేసుకున్న ఆమె కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. అహ్మదాబాద్‌లోని యూఎన్ మెహతా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే ఆమె ఆరోగ్యం విషమించడంతో తెల్లవారు జామున తుదిశ్వాస విడిచారు. హీరాబెన్ మృతి పట్ల అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు కల్వకుంట్ల తారక రామారావు, హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఇంద్రకరణ్‌రెడ్డి, కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, ఎమ్మెల్యేలు,ఎంపీలు,ప్రజాప్రతినిధులు సంతాపం తెలిపారు.

## హైదరాబాద్‌లో ముగిసిన రాష్ట్రపతి శీతాకాల విడిది

### ఢిల్లీకి బయల్దేరిన ద్రౌపదిముర్ముకు ఎయిర్‌పోర్టులో వీడ్కోలు పలికిన గవర్నర్ తిమిళిసై, స్పీకర్ పోచారం తదితర ప్రముఖులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 30, ప్రభాతవార్త:** రాష్ట్రపతి ద్రౌపదిముర్ము శీతాకాల విడిది ముగించుకుని హాకీంపేట్ ఎయిర్‌పోర్టు నుంచి శుక్రవారం సాయంత్రం భారత వాయుసేన ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరారు. మేడ్చల్ జిల్లా హాకీంపేట్ ఎయిర్‌పోర్టుకు నగరం లోని బొల్లారంలో ఉన్న రాష్ట్రపతి నిలయం నుంచి ఆమె శుక్రవారం సాయంత్రం 3.40 గంటలకు చేరుకున్నారు. 3.55 గంటలకు హాకీంపేట్ ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక విమానంలో రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఢిల్లీకి బయలుదేరారు. ఈ నెల 26వ తేదీ నుంచి 30వ వరకు శీతాకాల విడిదిచేసి ముగించు కుని దేశ రాజధాని ఢిల్లీకి పయనమ య్యారు. రాష్ట్రపతి శీతాకాల విడిది విజయ వంతంగా నిర్వ హిం చుకున్నారు. రాష్ట్రపతి పర్యటన ముగియటం తో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ విమానాశ్రయం చేరుకుని ఆమెకు వీడ్కోలు పలికారు. అదేవిధంగా గవర్నర్‌తోపాటు శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మహిళా, శిశు, సంక్షేమ మంత్రి సత్యవతిరాథోడ్, మేయర్ గద్వాల విజయ లక్ష్మి, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సోమేశ్‌కుమార్, డిజిపి మహేం దర్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్, త్రివిధదళాల ఉన్నతా ధికారులు పలువురు పాల్గొని రాష్ట్రపతికి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో వారితోపాటు సైబరాబాద్ పోలీస్ కమిష నర్ స్టీఫెన్ రవీంద్ర, నోడల్ ఆఫీసర్ రవి, డిసిపి సందీప్, ఆర్అండ్‌బి ఇఇ శ్రీనివాస్‌మూర్తి, పేట్ బషీరాబాద్ ఎసిపి రామలింగరాజు, ఎయిర్‌పోర్టు అధికారులు, జిల్లా సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



హాకీంపేట్ ఎయిర్‌పోర్టులో రాష్ట్రపతి ద్రౌపదిముర్ముకు వీడ్కోలు పలుకుతున్న గవర్నర్ తమిళిసైసౌందరరాజన్ తదితరులు

# అయ్యప్పపై విమర్శలతో ఆందోళనలు, ఉద్రిక్తత

**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త న్యూస్‌నెట్‌వర్క్ :** అయ్యప్పస్వామి జననంపైనా, హిందూ మత విశ్వాసాలపైనా అనుచిత వ్యాఖ్యలు చేసిన నాస్తిక సంఘం ప్రతినిధి బైరి రమేష్ వైఖరిపై తెలంగాణ వ్యాప్తంగా హిందూవాదులు ఆందోళనలు చేపట్టారు. పలు ప్రాంతాల్లో ఉద్రిక్తత ఏర్పడింది. నారాయణపేట జిల్లా కోస్గిలో ఒక యూట్యూబర్‌ను అయ్యప్పస్వాములు దేహశుద్ధి చేశారు. పోలీసులు అడ్డుకుని యూట్యూబర్‌ను అదుపులో తీసుకున్నారు. తెలంగాణలోని పలు పోలీసు స్టేషన్లలో నరేష్‌పై కేసులు నమోదు చేశారు. ఐపిసి 153ఏ, 295ఏ, 298, 505 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో రెండు రోజుల క్రితం నరేష్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు సోషల్‌మీడియాలో వైరల్ కావడంతో ఒక్కసారిగా ఉద్రిక్తతలు చెలరేగాయి. ఇది అయ్యప్పస్వాములు దీక్షలు చేసే సమయం కావడంతో పెద్దసంఖ్యలో స్వాములు పోలీసు స్టేషన్ల ముందు బైఠాయించి తాము ఆరాధించే దేవుడిని చులకనగా మాట్లాడిన నరేష్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడు బండి సంజయ్ ఈ ఘటనపై ట్వీట్ చేస్తూ హిందువుల సెంటిమెంట్‌ను బద్నాం చేస్తున్న వారిని ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఆరోపించారు, హిందూదేవళ్లను హాస్యం పేరుతో అపహాస్యం చేసే మునావర్ వంటి వారికి పోలీసు బందోబస్తు ఏర్పాటుచేసి కార్యక్రమాలు కొనసాగించే అవకాశం కల్పిస్తున్నారని అన్నారు. బైరినరేష్‌పై ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని ఆయన విచారం వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటిరెడ్డి ఈ ఘటనపై స్పందించారు. బైరి నరేష్‌పై ఐపిసి నాలుగు సెక్షన్ల కింద కేసులు పెట్టామని చెప్పారు. నాలుగు టీమ్‌లు ఏర్పాటుచేసి గాలిస్తున్నట్లు వివరించారు. నరేష్‌ను అరెస్ట్ చేసి కోర్టు ముందు హాజరుపరుస్తామని అన్నారు. కోస్గిలో దాడి జరిగినసమయంలో నరేష్ అక్కడ లేడని, వేరే వ్యక్తిపై దాడి జరిగిందని ఆయన అన్నారు. హైదరాబాద్‌లో బషీర్‌బాగ్ లోసి పాత పోలీసుకమీషనరేట్‌లో ఉన్న సైబర్‌క్రైం విభాగం ముందు అయ్యప్పస్వాములు, హిందూవులు నిరసన ప్రదర్శన నిర్వహించి పోలీసులకు వినతి పత్రం సమర్పించారు. తెలంగాణలోని దాదాపు అన్ని జిల్లాలోని పోలీసు స్టేషన్లలో కేసులు నమోదు అయ్యాయి. ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి ప్రతినిధి, న్యాయవాది మోహన్ మాట్లాడుతూ హిందూ దేవుళ్లపై, హిందూ సాంప్రదాయాలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. కొందరు వ్యక్తులు వ్యక్తిగతంగా ఇలాంటి వ్యాఖ్యలు చేసి ఎస్సీలపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కాగా నరేష్ గతంలో కూడా హిందూ దేవుళ్లను లక్ష్యంగా చేసి కించపరిచే విధంగాను, హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగా వాఖ్యలు చేసినట్లు పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ కార్యకర్తలు ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుని అతనిపై పిడి చట్టాన్ని ప్రయోగించి జైలుకు పంపించాలని డిమాండ్ చేస్తున్నారు. హిందూదేవుళ్లపై నోటికి వచ్చినట్లు విమర్శలు చేస్తూ చూస్తూ ఊరుకునేది లేదని, తగిన బుద్ధి చెబుతామని వారు హెచ్చరిస్తున్నారు. రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో ఉద్రిక్తతలు నెలకొన్న సందర్భంగా పోలీసులు సాధ్యమైనంత త్వరగా బైరి నరేష్‌ను అరెస్ట్ చేసి కోర్టు ముందు హాజరుపరచడానికి ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు.

### బైరి నరేష్‌పై కేసులు నమోదు

### పిడి చట్టం అమలు చేయాలని హిందూ సంఘాల డిమాండ్

## అయ్యప్పస్వామిపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు..


### మతవిద్వేషాలు సహించం: ఎస్పీ కోటిరెడ్డి

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** మత విద్వేషాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. అయ్యప్పస్వామిపై అనుచితవ్యాఖ్యలు సబబు కాదని, ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడినా ఇతరుల మనోభావా లకు ఇబ్బంది కలిగేవిధంగా మాట్లాడినా లేదా ప్రవర్తించినా చట్టప్రకారం కఠినంగా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి పేర్కొన్నారు. బైరీ నరేష్‌పై కొడంగల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారని, చట్ట ప్రకారం శిక్షపడేటట్లు చూస్తామని, జిల్లాలో ఎక్కడైనా సమా వేశాలు నిర్వహిం చేటప్పుడు మీటింగ్ నిర్వాహకులు ఇలాంటి వారిని ప్రోత్సహించ కూడదని, ఇలాంటి వారిని ప్రోత్సహించి శాంతికి విఘాతం కలగచేసిన నిర్వాహకులపైన కూడా చర్యలు తీసుకోనున్నట్లు ఎస్పీ కోటిరెడ్డి పేర్కొన్నారు.

## 950 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్ల నియామకం నేటి నుండి

**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** వైద్య, ఆరోగ్య శాఖలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులకు ఎంపికైన వైద్యులకు నేడు(శనివారం) అపాయింట‌్మెంట్ ఆర్డర్స్‌ను అందించను న్నారు. వైద్య, ఆరోగ్య శాఖలోని డైరక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్, తెలంగాణ వైద్య విధాన పరిషత్‌తోపాటు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటీవ్ మెడిసిన్(ఐపీఎం)లో ఎంపికైన 950 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్లకు నేడు వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అపాయింట్‌మెంట్ ఆర్డర్లను అందించనున్నారు. వైద్య, ఆరోగ్య శాఖలో చేరుతున్నందుకు వైద్యులకు అభినందనలు చెబుతూనే.. వారు రాష్ట్రంలోని పేద ప్రజలకు, రోగులకు ఎటువంటి సేవలు చేయాలనే అంశాలను మంత్రి వివరించనున్నారు. సివిల్ అసిస్టెంట్ సర్జన్లుగా ఎంపికైన వైద్యులకు అపాయింట్‌మెంట్ ఆర్డర్ల అందజేత కార్యక్రమాన్ని శిల్పకళా వేదికలో పండుగలాగా నిర్వహించాలని వైద్య, ఆరోగ్య శాఖ నిర్ణయించి అందుకు తగినట్టుగా ఏర్పాట్లు చేసింది. తెలంగాణ మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులకు ఈ ఏడాది జూన్‌లో నోటిఫికేషన్‌ను జారీ చేసింది. కేవలం 6 నెలల వ్యవధిలోనే దరఖాస్తులను స్వీకరించి.. మెరిట్ లిస్టును ప్రకటించి.. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను పూర్తి చేసి మెరిట్‌లిస్టును ప్రకటించి.. అపాయింట్‌మెంట్ ఆర్డర్లను కూడా పూర్తి చేసింది. 969 పోస్టులకు గానూ.. 950 మందిని సివిల్ అసిస్టెంట్ సర్జన్లుగా ఎంపిక చేసింది. వారికి నేడు అపాయింట్‌మెంట్ ఆర్డర్లను ఇవ్వనున్నారు. ఎంపికైన వారిలో పబ్లిక్‌హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్‌లో 734 మంది, వైద్య విధాన పరిషత్‌లో 209 మంది .. అలాగే ఐపీఎంలో 7 మంది పోస్టులు పొందనున్నారు.

## 'రైతు బంధు' కింద రూ.687.89 కోట్ల పంపిణీ : మంత్రి నిరంజన్‌రెడ్డి



**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** రైతు బంధు కింద మూడో రోజు 687.89 కోట్ల రూపాయలను పంపిణీ చేసినట్లు వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనలో రాష్ట్రంలోని 5,49,891 మంది రైతులకు సంబంధించి 13,75,786 ఎకరాలకు ఈ మొత్తాన్ని విడుదల చేశామన్నారు. ప్రభుత్వ సాయంతో రైతులు ధైర్యంగా వ్యవసాయం చేస్తున్నారని చెప్పారు. దేశంలోనే రైతులకు చేయూతనిచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు.

## నేడు ఇన్‌ఛార్జి డిజిపిగా అంజనీకుమార్ బాధ్యతల స్వీకరణ

**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** రాష్ట్ర ఇన్‌ఛార్జి డిజిపిగా నియమితులైన అంజనీ కుమార్ శనివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో బాధ్యతలను స్వీ కరించనున్నారు. ప్రస్తుత డిజిపి మహేందర్ రెడ్డి నుంచి ఆయన పదవీ బాధ్యతలను స్వీకరిస్తారు. అంతకు ముందు ఉదయం ఎనిమిదిన్నర గంటలకు హిమాయత్ సాగర్ లో గల రాష్ట్ర పోలీసు అకాడమిలో మహేందర్ రెడ్డికి పోలీసు శాఖ తరపున గౌరవ వీడ్కోలు వందనం సమర్పించనున్నారు. పదవీ విరమణ చేసే డిజిపికి ఇప్పటి వరకు నగరంలోని అంబర్‌పేట్‌లో గల సిపిఎల్ గ్రౌండ్‌లో గౌరవ వీడ్కోలు వందనం ఇచ్చేవారు. ఉమ్మడి ఎపి హయాంలో అందరు డిజిపిలకు ఇక్కడే గౌరవ వీడ్కోలు వందన ం కార్యక్రమం ఇచ్చే ఆనవాయితీ వుండేది. తెలంగాణ తొలి డిజిపి అనురాగ్ శర్మకు కూడా ఇక్కడే వీడ్కోలు వందనం ఇచ్చారు. అయితే మహేందర్ రెడ్డికి తెలంగాణ పో లీసు అకాడమిలో ఇవ్వనున్నారు. పోలీసు అకాడమిలో జరిగే గౌరవ వీడ్కోలు వందన కార్యక్రమంలో నూతన ఇంచార్జి డిజిపిగా నియమితులైన అంజనీ కుమార్‌తో పాటు సీనియర్ పోలీసు అధికారులు హాజరు కానున్నారు. ఈ కార్యక్రమం పదిన్నర గంటల వరకు పూర్తయ్యే వీలుంది. ఆ తరువాత అక్కడి నుంచి మహేందర్ రెడ్డి, అం జనీ కుమార్ సహా సీనియర్ పోలీసు అధికారులందరు నేరుగా డిజిపి కార్యాలయానికి చేరుకుంటారు. అనంతరం 12 గంటల సమయంలో ఇంఛార్జి డిజిపిగా అంజనీ కుమార్ బాధ్యతలు స్వీకరిస్తారు.

### ఒకటవ తేదీ నుంచి 31వ వరకు

## రాష్ట్రవ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్ 9 అమలు

**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా జనవరి ఒకటవ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఆపరేషన్ స్మైల్ 9 కార్యక్రమం జరగనుండగా దీనిని రాష్ట్రంలో కూడా అమలు చేసేందుకు మహిళా భద్రతా విభాగం (డబ్ల్యుఎస్‌డబ్ల్యు) ఏర్పాట్లు చేసింది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లపై ఆ విభాగం డిఐజి సుమతి శుక్రవారం నాడు వర్చువల్‌గా ఆయా విభా గాల అధికారులతో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ఆపరేషన్ స్మైల్ 9ను కచ్చిత ంగా విజయవంతం చేయాలని కోరారు. వీధి బాలలు, తప్పిపోయిన పిల్లలు, బాల కార్మికులుగా వున్న వారిని గుర్తించి వారిని తల్లిదండ్రులకు అప్పగించడం లేదా హోం లకు తరలించడం చేయాలని ఈ సందర్భంగా సుమతి ఆదేశించా రు. రాష్ట్ర పోలీసు శాఖ ప్రతీ ఏడాది జనవరి నెలలో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నం దున వచ్చే ఏడాది జనవరి నెలలోనూ దీనిని అమలు చేయాలని ఆమె కోరారు. ఈ సందర్భాంగా ఆపరేషన్ స్మైల్ 9కు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆమె విడుదల చే శారు.

ఈ కార్యక్రమంలో మహిళా, శిశు సంక్షేమ విభాగం ప్రత్యేక కార్యదర్శి దివ్య దేవరాజన్, కార్మిక శాఖ అదనపు కమిషనర్ గంగాధర్, ప్రజా రోగ్య, కుటుంబ సంక్షే మ విభాగం అధికారి పీటర్, సీనియర్ సివిల్ జడ్జి రాధికా జైస్వాల్ డబ్ల్యుఎస్‌డబ్ల్యు ఎస్‌పి రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.

## నిప్పంటించుకొని ఇంజినీరింగ్ విద్యార్థిని ఆత్మహత్య

**హైదరాబాద్ (జీడిమెట్ల), డిసెంబరు 30, ప్రభాతవార్త:** ఓ ఇంజనీరింగ్ విద్యార్థిని పెట్రోల్ పోసుకొని నిప్పంటిచుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. గుంటూరు జిల్లా గురజాలకు చెందిన శిరీష(22) గుంటూరులో బి.టెక్ పూర్తి చేసి ఇటీవలే కూకట్‌పల్లి జెఎన్‌టీయూలో జావా లాంగ్వేజ్ కోర్సు నేర్చుకుంటూ అల్విన్ కాలనీలోని తన బంధువుల ఇంట్లో ఉంటుంది. ఈ క్రమంలో శిరీష గురువారం ఉద యం 10 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లిన శిరీష తను వెంట తెచ్చుకున్న పెట్రోల్ బాటిల్‌తో నేరుగా భవనంపైకి వెళ్ళి పెట్రోల్ పోసుకొని నిప్పం టించుకుంది. మంటల వేడికి తట్టుకోలేక కేకలు వేయడంతో శిరీష బంధువులు, స్థానికులు వెంటనే భవనంపైకి చేరుకొని మంటలను ఆర్పివేశారు. మంట ల ధాటికి శరీరం పూర్తిగా కాలిపోవడంతో వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించే ప్రయత్నంలో మార్గమధ్యంలోనే మృతి చెందింది.

### అనుమానాస్పద మృతిగా కేసు నమోదు

శిరీష తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి బాగానే ఉందని,కుటుంబ సభ్యులు,బంధు వులతో ఎంతో ప్రేమ పూర్వకంగా ఉంటుందని తెలిసింది. శిరీష మృతికి కారణాలు తెలియరాలేదు. దీంతో జగద్గిరిగుట్ట పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## రామచంద్రభారతికి బెయిల్.. చంచల్‌గూడ జైలు నుంచి విడుదల

**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** ఫాంహౌస్ కుట్ర కేసులో నిందితుడుగా వున్న రామచంద్ర భారతికి నకిలీ పాస్‌పోర్టు, నకిలీ ఆధార్ కార్డు కేసులోనూ బెయి లు లభించడంతో శుక్రవారం ఉదయం చంచల్‌గూడ జైలు నుంచి విడుదలయ్యాడు. ఫాం హౌస్ కుట్ర కేసులో నెలన్నరకు పైగా జైల్లో వుండి బెయిలుపై విడుదలైన వెం టనే నకిలీ పాస్‌పోర్టు, నకిలీ ఆధార్ కార్డు కేసులో బంజారాహిల్స్ పోలీసులు అరెస్టు చేయడం తెలిసిందే. ఈ కేసులో 15 రోజులకు పైగా ఇతను చంచల్‌గూడ జైల్లో వు న్నాడు. నకిలీ పాస్‌పోర్టు, నకిలీ ఆధార్ కార్డు కేసులో రామచంద్ర భారతికి నాంపల్లి కోర్టు గురువారం నాడు బెయిలు మంజూరు చేయగా, దీనికి సంబంధించిన ప్రక్రియ ను అతని తరపు న్యాయవాదులు కొంత ఆలస్యంగా పూర్తి చేయడంతో జైలు నుంచి శుక్రవారం ఉదయం నాడు విడుదలయ్యాడు. అయితే రామచంద్ర భారతికి కోర్టు షరతులతో కూడిన బెయిలు మంజూరు చేయడంతో అతను కేసుల విచారణలో భాగంగా పోలీసులకు అందుబాటులో వుండాల్సి వుంటుంది.

## తెలంగాణలోని మిడ్‌వైఫరీ వ్యవస్థకు యూనిసెఫ్ ట్వీట్‌లో ప్రశంస

**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** మాతా, శిశు మరణాలు తగ్గించాలనే లక్ష్యంతో దేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మిడ్ వైఫరీ వ్యవస్థపై ఐక్యరాజ్య సమితి అనుబంధ ఆరోగ్య సంస్థ అయిన యునిసెఫ్ ప్రశంసలు కురిపించింది.

ప్రసవ సేవలు అందించడంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నదని, దిక్సూచిగా మారిందని అభినందించింది. తెలంగాణలో అందిస్తున్న ప్రసూతి సేవలు అద్భుతంగా ఉన్నాయని, సుఖ ప్రసవాలు జరిగేందుకు ఇవి దోహదం చేస్తున్నాయని పేర్కొంది. ఫర్ ఎవ్రీ చైల్డ్ ఏ హెల్తీ స్టార్ట్ హాష్ ట్యాగ్‌తో హైదరాబాద్‌లోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో జన్మించిన నవజాత శిశువు ఫోటోను జత చేసి, యునిసెఫ్ ట్వీట్ చేసింది.

### సంతోషం వ్యక్తంచేసిన మంత్రి హరీశ్‌రావు

తెలంగాణ మిడ్ వైఫరీ వ్యవస్థపై ఐక్యరాజ్యసమితి అనుబంధ యునిసెఫ్ ప్రశంసలపై వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు సంతోషం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఆరోగ్య తెలంగాణ సాకారం అవుతున్నదనడానికి ఇది మరొక నిదర్శనం అని మంత్రి హరీష్ రావు ట్వీట్ చేశారు.

## భారీగా పెరిగిన విద్యుత్ వినియోగం

### 14017 మెగావాట్ల డిమాండ్

**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** ప్రస్తుత యాసంగి సీజను నేపథ్యం లో రాష్ట్రంలో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతోంది. ఈ నేప్యథ్యంలో శుక్రవారం ఉదయం 14017 మెగా వాట్ల మేర విద్యుత్ డిమాండ్ నమోదైంది. గత ఏడాది ఇదే సమయంతో పోలిస్తే ఈ సారి 3082 మెగా వాట్ల విద్యుత్ వినియోగం పెరిగింది. గత ఏడాది ఇదే కాలానికి 10935 మెగా వాట్ల అత్యధిక వినియోగం జరిగింది. ఈ ఏడాది వేసి కాలం ప్రారంభమైన మార్చి నెలలో 14160 మెగా వాట్లకు విద్యుత్ వినియోగం జరిగి రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక వినియోగం నమోదైంది. కానీ ఈసారి డిసెంబర్ నెల శీతాకాలంలోనే ఇంత భారీ వినియోగం జరగడం విశేషం. కాగా ఈ యాసంగి సీజనులో విద్యుత్ వినియోగం మరింత పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నట్లు ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి ప్రభాకర్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామని, 15500 మెగా వాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడినా నిరంతం సరఫరా చేస్తామని స్పష్టం చేశారు. కరెంటును పొదుపుగా వాడుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

## మరిన్ని వేవ్‌లు రావొచ్చు

### ఒమిక్రాన్‌లో 500 వేరియంట్లున్నాయి: డబ్ల్యూహెచ్‌ఒ

**వాషింగ్టన్, డిసెంబరు 30:** చైనాతోపాటు పలు దేశాల్లో కరోనా వైరస్ మరోసారి విస్తరిస్తుండటంతో అప్రమత్తంగా ఉండాలని ప్రపంచ ఆరోగ్యసంస్థ(డబ్ల్యూహెచ్‌ఒ) సూచిస్తోంది. రానున్న రోజుల్లో మరిన్ని వేవ్‌లు తప్పవని హెచ్చరించింది. ఇప్పటికే ఒమిక్రాన్‌కు చెందిన 500 ఉప వేరియంట్లు వ్యాప్తిలో ఉన్నాయని పేర్కొంది. ప్రస్తుతం చైనాలో తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్న కొవిడ్..ఆందోళన కలిగించే విషయమని స్పష్టం చేసింది. చైనాలో కొవిడ్ విజృంభణకు కారణాలను డబ్ల్యూహెచ్‌ఒ ప్రతినిధి మరియా వాన్ కెర్ఖోవ్ వివరించారు. ప్రపంచవ్యాప్తంగా కొవిడ్ ఆంక్షల్ని సడలించారు. అదే సమయంలో ఒమిక్రాన్ కొత్త వేరియంట్ల ప్రాబల్యం కనిపిస్తోంది. ప్రపంచం మొత్తమ్మీద ఒమిక్రాన్‌కు చెందిన 500 ఉపరకాలు వ్యాప్తిలో ఉన్నాయి. రానున్న రోజుల్లో మరిన్ని వేవ్‌లకు దారితీయొచ్చు అని మరియా పేర్కొన్నారు. ఒమిక్రాన్‌లోని కొన్ని వేరియంట్లకు రోగనిరోధకతను (ఇమ్యూనిటీని) తప్పించుకునే గుణం ఉండటం ఆందోళనకరమని ఆమె అన్నారు.

### నూతన సంవత్సర వేడుకల సందర్భంగా

# ట్రై కమిషనరేట్లలో అనేక మార్గాల్లో ఆంక్షలు

- శనివారం రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు ట్యాంక్‌బండ్, ఓఆర్ఆర్, పివిఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే సహా పలుమార్గాల మూసివేత
- బార్ అండ్ రెస్టారెంట్లు, పబ్‌లపైనా ఆంక్షలు

**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** నూతన సంవత్సర వేడుకలకు హైదరాబాద్ ముస్తాబవడంతో ఇందుకు అనుగుణంగా పోలీసు శాఖ భద్రతా చర్యలు చేబట్టింది. 2022కు స్వాగతం పలికేందుకు ప్రజలు రోడ్లపై ఇష్టానుసారం రాకుండా వుండేందుకు అనేకచోట్ల ఆంక్షలు విధించింది. ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్ లను శనివారం రాత్రి పది గంటల నుంచి తెల్లవారు జామున రెండు గంటల వరకు మూసివేయనున్నారు. ఇదే సమయంలో సైబరాబాద్, రాచకొండ పరిధుల్లోనూ ట్రా ఫిక్ ఆంక్షలు అమల్లో వుంటాయి. హైదరాబాద్ వరకు వస్తే ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్, ఎన్టీఆర్ మార్గ్ మార్గాలు మూసివేయనుండడంతో ఈ మార్గాలలో రాకపోకలు సాగించే వాహనదారులు ఆంక్షల సమయంలో సమీపంలోని ఇతర మార్గాల గుండా ప్రయాణాలు సాగించాల్సి వుంటుంది. ఈ మార్గాలలో పోలీసులు సూచనల మేరకు వాహనదారులు ప్రయాణాలు సాగించాల్సి వుంటుంది. నగరంలోని బేగంపేట్, లంగర్‌హౌస్ పై ఓవర్ బ్రిడ్జి మినహా అన్ని పై ఓవర్‌లను ఆంక్షల సమయంలో మూసి వేస్తారు. ఇక సైబరాబాద్, రాచకొండ పరిధుల వరకు వస్తే అవుటర్ రింగు రోడ్డును రాత్రి పది గంటల నుంచి తెల్లవారు జామున ఐదు గంటల వరకు మూసి వేస్తారు. ఈ సమయంలో కేవలం విమానాశ్రయ ప్రయాణీకులు, తగిన అనుమతులు వుండి దూర ప్రయాణం చేసే భారీ వాహనాలకు మాత్రమే అనుమతిస్తారు. దీంతో పాటు దుర్గం చెరువు, కేబుల్ బ్రిడ్జి, జెఎన్‌టియు పై ఓవర్, గచ్చిబౌలి శిల్పా లే అవుట్, గచ్చిబౌలి పై ఓవర్, మైండ్ స్పేస్ పై ఓవర్, బయో డైవర్సిటీ పార్క్ పై ఓవర్ లెవల్ 1, 2, రోడ్ నంబర్ 45 పై ఓవర్, షేక్ పేట్ పై ఓవర్, సైబర్ టవర్ పై ఓవర్, ఫోరం మాల్ పై ఓవర్, బాలాన గర్ బాబు జగజీవన్ రాం పై ఓవర్, కెలాపూర్ పై ఓవర్‌లపై వాహనాలను శనివారం రాత్రి 10 గంటల నుంచి తెల్లవారుజామున రెండు గంటల వరకు అనుమతిం చరు. ఆంక్షల సమయంలో వాహనదారులు ఇతర ప్రాంతాల మీదుగా వెళ్లాల్సి వుంటుంది. కాగా సైబరాబాద్ పరిధిలో నూతన సంవత్సర వేడుకల సమయంలో క్యాబ్‌ల డ్రైవర్లు బుకింగ్‌లను నిరాకరించ రాదని, ఇలా చేస్తే కఠినంగా వ్యవహరిస్తామని ట్రాఫిక్ డిసిపి శ్రీనివాసరావు తెలిపారు. క్యాబ్ డ్రైవర్ల వల్ల ఎవరికైనా సమస్యలు వస్తే 9490617346కు ఫిర్యాదు చేయాలని ఆయన తెలిపారు. ఇక నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని మందు బాబుల భరతం పట్టేందుకు ట్రై కమిషనరేట్ల పోలీసులు శనివారం రాత్రి నుంచి తెల్లవారుజాము న ఆరు గంటల వరకు డ్రంకన్ డ్రైవ్‌లు నిర్వహించనున్నారు. ఇదే సమయంలో రహదారులు, బహిరంగ ప్రాంతాలలో ఎవరైనా మద్యం సేవించినా, నూతన సంవత్సర వేడుకలు నిర్వహించినా కఠినంగా వ్యవహరిస్తారు. నూతన సంవత్సర వేడుకల సమయంలో వాహనదారులు ఎక్కడా అతివేగంతో వెళ్లరాదని, ఇష్టానుసారంగా వ్యవహ రించవద్దని పోలీసులు కోరారు.

### నూతన సంవత్సర వేడుకల నిర్వహణ సంస్థలకు పోలీసుల సూచనలు

ఇదిలావుండగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించే సంస్థలతో పాటు బార్ అండ్ రెస్టారెంట్లు, పబ్‌ల నిర్వాహకులు పరిమితికి మించి పాసులు ఇవ్వడం లేదా టికెట్లు విక్రయించడం చేయకూడదని, వేడుకలకు సంబంధించిన వివరాలను ముందుగానే తెలియ పరచాలని పోలీసులు సూచించారు. వేడుకలు సాఫీగా సాగేందుకు నిర్వా హకులు ఎక్కువ మంది ఉద్యోగులను నియమించుకోవాలని, రాకపోకలకోసం వేరు వేరుగా మార్గాలు వుండాలని వారు తెలిపారు. వేడుకలు జరిగేచోట తప్పించి బయట ఎలాంటి డిజెలు పెట్టరాదని పోలీసు అధికారులు పేర్కొన్నారు. వేడుకలు జరిగే ప్రాంతం తప్పించి బయట ఎలాంటి ధ్వని కాలుష్యం రాకూడదని, ఇరుకుపొరుగు వారికి ఎలాంటి ఇబ్బంది కలిగించినా చర్యలు తప్పవని పోలీసు అధికారులు హెచ్చరించారు. ఇక వేడుకల్లో సంగీతం, పాటలు 45 డెసిబిల్స్‌కు లోబడే వుండాలని అధికారులు సూచించారు. వేడుకల్లో పాటలు పాడేవారు ముందుగా నిర్ణయించిన వేదికలోనే వుండాలని, జనం మధ్యకు రాకూడదని, ఈ సందర్భంగా అశ్లీలంగా వ్యవహరించకూడదని అధికారులు తెలిపారు. వేడుకల్లో ఎలాంటి మాదకద్రవ్యాలకు ఆస్కారం వుండకూడదని, ఈ విషయంలో తేడావస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించా రు. వేడుకలు జరిగేచోట సిసి కెమెరాలు వుండాలని, రాకపోకలు జరిగే ప్రాంతాలలో ఇవి 50 గజాల వరకు కనిపించేలా చూడాలని అధికారులు కోరారు. వేడుకలు జ రిగేచోట ఎలాంటి గొడవలు జరగకుండా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. ఈ క్రమంలో పోలీసుల సూచనలను పాటించాలని అధికారులు తెలిపారు. వేడుకల కోసం సర్కారు అనుమతి ఇచ్చిన అర్థరాత్రి ఒంటి గంట తరువాత మద్యం సరఫరా చేయరాదని, ఎక్కడా బాణాసంచా కాల్చరాదని, వేడుకల్లో మద్యం తాగిన వారు గలాటా చేయకుండా చూడాల్సి న బాధ్యత నిర్వాహకులదేనని పోలీసు అధికారులు పేర్కొన్నారు. వేడుకలు జరిగేచోట్ల పార్కింగ్‌కు ముందుగానే ఏర్పాట్లు చేసుకోవాలని పోలీసులు సూచించారు. ఇందుకోసం తగిన సిబ్బందిని నియమించాలని, మద్యం తాగిన వారు వాహనాలు నడపకుండా చూసే బాధ్యతను నిర్వాహకులు తీసుకోవాల ని, వారు ఇళ్లకు చేరే బాధ్యతను కూడా తీసుకోవాలని, ఇందుకోసం డ్రైవర్లను, క్యాబ్‌లను ఏర్పాటు చేయాలని, పబ్‌లు, బార్ అండ్ రెస్టారెంట్లలో మద్యం తాగి వాహ నాలు నడపడం నేరంగా సూచించే బోర్డులు ఏర్పాటు చేయాలని, అతిగా మద్యం తాగే వారి విషయంలో జాగ్రత్తగా వుండాలని, మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరించారు. నూతన సంవత్స వేడుకలు ముగిసిన తరువాత అతివేగంతో వెళ్లేవారిపైనా చర్యలు తీసు కుంటామని వారు హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడపకుండా చూడాలని నిర్వాహకులను అధికారులు ఆదేశించారు. ఇక వేడుకల రోజున షి బృందాలను రంగంలో దించనున్నారు. ఎక్కడైనా ఎవరైనా మహిళలను ఇబ్బందులకు గురిచేస్తే వారిపైన కఠిన చర్యలు తీసుకుంటారు.

తెలంగాణ ప్రభుత్వం
మిషన్ భగీరథ శాఖ, సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయము, మహబూబ్‌నగర్ సర్కిల్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
నిట్ నెం.T2/టెండర్లు/17/2022-23 (2వ పిలుపు): నిట్ నెం.T3/టెండర్లు/18/2022-23 (2వ పిలుపు): నిట్ నెం.T1/టెండర్లు/19/2022-23 (1వ పిలుపు): తేది: 29.12.2022, పనుల సంఖ్య: 3) (i) నాగర్‌కర్నూలు జిల్లా కల్వకుర్తి పట్టణంలోని ఇందిరానగర్ యందలి (240 ఇళ్లకు) 2BHK కాలనీకి త్రాగునీటి సౌకర్యాన్ని కలుగజేయుట, అంచనా విలువ: రూ.30.00 లక్షలు-2వ పిలుపు (ii) మహబూబ్‌నగర్ జిల్లా, రాజాపూర్ మండలం, చొక్కంపేట (దొండ్లపల్లి) గ్రామములో (ST కమ్యూనిటీకి రిజర్వ్ చేయబడిన) 2BHK ఇండ్లకు అంచనా విలువ: 16.95 లక్షలతో త్రాగునీటి సౌకర్యం కలుగజేయుట-2వ పిలుపు: (iii) మహబూబ్‌నగర్ జిల్లా, భూత్పూర్ మండలం, సిద్దాయిపల్లి గ్రామములో 2BHK ఇండ్లకి అంచనా వ్యయం రూ.20.00 లక్షలతో స్వచ్ఛమైన నీటిని సరఫరా చేయుట-1వ పిలుపు. బిడ్ అప్‌లోడింగ్ ప్రారంభ తేది: 03.01.2023 నుండి ముగింపు తేది: 17.01.2023. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.tender.telangana.gov.in నుండి పొందవచ్చును.
DIPR.No.2910-DP/CL/Advt/1/2022-23, తేది: 30.12.2022 సం/- సూపరింటెండింగ్ ఇంజనీరు, మిషన్ భగీరథ:: మహబూబ్‌నగర్

వార్త

మూర్ఖులపట్ల కృతజ్ఞతగా ఉండాలి తప్ప, వాళ్లతో పోటీ పడకూడదు.


-ఎసెన్‌బర్గ్

- మార్క్‌ట్వైన్

# కుంభకోణాల సుడిలో బ్యాంకులు!

ఒకసారి మోసపోతే దగా చేసినవాడి తప్పు. రెండోసారి కూడా మోసపోతే నీదే తప్పు అంటారు పెద్దలు. ఒకసారి కాదు, రెండుసార్లు కాదు. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుండి వందలవేల సార్లు పాలకులు మోసపోతూనే ఉన్నారు. అధికారంలో ఎవరు ఉన్నా,కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా ఈదోపిడీ యధేచ్ఛగా జరుగుతున్నది. ఎన్ని లక్షల కోట్లరూపాయలు అక్రమార్కులపాలయ్యాయో లెక్కలకు అందకపోవచ్చు. బ్యాంకుల్లో కొందరు ఇంటి దొంగలు, మరికొందరు బడా పారిశ్రా మికవేత్తలు చేస్తున్న మోసాలకు బ్యాంకులు ఆర్థికంగా కృంగిపోతున్నాయి. ఇప్పుడు తాజాగా ఐసిఐసిఐ బ్యాంకు నుంచి ఒక ప్రైవేట్ కంపెనీ మూడువేల రెండువందల కోట్లు రుణాలు ఇవ్వ డంతో పెద్దఎత్తున అక్రమాలు చోటుచేసుకున్నట్లు వచ్చిన ఆరోపణలపై ఆ బ్యాంకు మాజీ సిఇఓ చందాకొచ్చర్, ఆమె భర్త దీపక్ కొచ్చర్ ఆప్రైవేట్ సంస్థ చైర్మన్‌ను కేంద్ర దర్యాప్తు సంస్థ ఈ నెల 23న అరెస్టు చేసిన విషయం విదితమే.ఈ నేపథ్యంలో పలుమార్లు రిమాండ్ విధించిన సిబిఐ కోర్టు తాజాగా విచారణ నిమిత్తం గురువారం కస్టడీకి అనుమతించింది. ఇక ఈ విచారణ ఎన్ని యేళ్లు జరుగుతుందో, అక్రమంగా బ్యాంకు గడపదాటిపోయిన నిధులు తిరిగి ఎప్పటికి వస్తాయోచెప్పలేం. అంతకు ముందు వజ్రాల వ్యాపారి నీరవ్‌మోడీ విదేశీ వాణిజ్యం పేరుతో పంజాబ్ నేషనల్ బ్యాంకును పదకొండువేల కోట్లకుపైగా మోసగించాడు. ఇంతపెద్దఎత్తున దగా చేసిన ఆయన, ఆయనతోపాటు ఆయన సన్నిహితులు దేశ సరి హద్దులు దాటిపోయిన తర్వాత పాలకవర్గం కళ్లు తెరి చింది. అంతకుపూర్వం కింగ్‌ఫిషర్ విమానాల యజమాని విజయ్‌మాల్యా తాను బాకిపడిన ఏడువేల కోట్ల రూపా యలు చెల్లించని తప్పనిపరిస్థితులు వచ్చేసరికి దేశసరి హద్దులు దాటి పలాయనమంత్రం పాటించారు.ఆయనను స్వదేశానికి రప్పించి చట్టప్రకారం చర్యలు తీసుకునేందుకు గత ఐదారేళ్లుగా చేస్తున్న ప్రయత్నాలు ఇప్పటికీ ఫలించ డం లేదు. విజయ్‌మాల్యా బ్యాంకులకు ఎగనామం పెట్టి దశాబ్దం దాటిపోయినా ఆయనకు ఇచ్చిన అప్పు ఇప్పటికీ రాబట్టలేని పరిస్థితి.ప్రభుత్వరంగ బ్యాంకుల్లో నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎ) 2014 మార్చి నాటికి రెండులక్షల పదహారువేల కోట్లు ఉంటే మొన్న 2019 నాటికి ఆ మొత్తం ఎనిమిది లక్షల కోట్లకుపైగా పెరిగింది. ప్రస్తుతం స్పష్టమైన లెక్కలు లేకపోయినా పన్నెండువేల కోట్లకు మించి ఉండవచ్చునని అంచనా.2014-19 మధ్య కాలంలో దాదాపుఆరులక్షల అరవైవేల కోట్లమేర రుణా లను బ్యాంకులు రద్దుచేశాయి.ఇక బ్యాంకుల్లో జరుగు తున్న మోసాలు రోజురోజుకూ పెరుగుతుండడంఆందోళన కలిగిస్తున్నది.2012-13లోబ్యాంకుల్లో నాలుగువేలమూడు వందల మోసాలు చోటుచేసుకుంటే 2018-19 నాటికి ఆరువేల ఎనిమిది వందలకు పెరిగింది. అదే కాలంలో ఈ మోసాలవల్ల బ్యాంకులకు వాటి నష్టాల విలువ పది వేలకోట్ల నుంచి డెబ్భైవేల కోట్లకు పెరిగింది. 2015లో రఘురామ్‌రాజన్ ఆర్‌బిఐ గవర్నర్‌గా ఉన్న సమయంలో పెద్దఎత్తున రుణాలు తీసుకొని ఎగవేసే అవకాశాలున్న అనుమానాస్పద పారిశ్రామికవేత్తల వివరాలను సీల్డ్ కవర్ లో ప్రధానమంత్రి కార్యాలయానికి అందచేశారు. కానీ అప్పటి ప్రభుత్వం వివరాలు వెల్లడించడానికి ఇష్టపడక పోయినా 2018ఆగస్టులో వివరాలన్నీ బయటకు వచ్చా యి. దాని ఆధారంగా సమాచార హక్కు చట్టం కింద కేసు దాఖలైంది. దీంతో ఆర్‌బిఐ నుంచి లేఖ రావడం వాస్తవమేనని అంగీకరిస్తూ సుప్రీంకోర్టు తీర్పుకు తలొగ్గి యాభైవేల కోట్లరూపాయల బకాయిలను ఎగ్గొట్టిన ముప్పై మంది పారిశ్రామికసంస్థల వివరాలను కేంద్రం వెల్లడించిం ది.అయినా ఇప్పటికీ బ్యాంకుల్లో అవకతవకలు,అక్రమాలు చోటుచేసుకుంటూనే ఉన్నాయి. 2019-20 ప్రభుత్వరంగ బ్యాంకుల్లో జరిగిన నాలుగువేల నాలుగువందలమోసాల్లో లక్షా నలభైఎనిమిదివేల కోట్ల రూపాయలు అక్రమార్కుల పాలయ్యాయి. ప్రైవేట్ బ్యాంకుల్లో కూడా ముప్పైనాలుగు వేలకోట్లకు మూడువేలకుపైగా మోసాలుజరిగాయి.అయితే బ్యాంకుల్లో జరుగుతున్న మోసాలు వెంటనే వెలుగుచూడ కపోవడం దాదాపు రెండేళ్లతర్వాత బయట పడడంతో దగాచేసి సొమ్మును ఖాజేసిన వారుపదిలంగా భద్రపర్చు కునేందుకు సమయం దొరుకుతున్నది. బడా మోసగాళ్లు సరిహద్దులు దాటించి విదేశాల్లో దాచుకోవడంతోపాటు కేసులను బలహీనపరిచేందుకు కూడా ఉపయోగించుకుం టున్నారు.2018 ప్రాంతంలో కేవలంరెండేళ్ల వ్యవధిలో ప్రభుత్వరంగ బ్యాంకులకు చెందిన ఐదువేల మందిపైగా ఉద్యోగులు రకరకాల మోసాలకు పాల్పడినట్లు ఆర్‌బిఐ అధికారికంగానే ధృవీకరించింది.సాధారణంగా వ్యాపారులు మూడునెలలు వాయిదాలు కట్టకపోతేఎన్‌పిఎ ప్రకటించి సెక్యూరిటైజేషన్ నోటీసుఇచ్చి ఆస్తులు స్వాధీనం చేసుకొని పత్రికాప్రకటనలు ఇచ్చికోర్టులో కేసులువేసి రకరకాలఇబ్బం దులకు గురిచేసే బ్యాంకు ఉన్నతాధికారులు ఇలా వేలాది కోట్లు ఎగవేస్తున్న బడామోసగాళ్ల విషయంలో ఎందుకు మీనమేషాలు లెక్కపెడుతుంటారో ప్రత్యేకంగాచెప్పక్కర్లేదు. వెలుగుచూస్తున్న అక్రమాలు చెప్పకనేచెప్తాయి.దేశం ప్రస్తు తం ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభానికి కారణం రైతు రుణాలుకాదు.లక్షలాది చిన్నచిన్న పారిశ్రామికవేత్తలు తీసు కున్న అప్పులుకావు. కేవలం గుప్పెడుమంది బడా పారి శ్రామికవేత్తల వల్లనే ఈపరిస్థితి దాపురిస్తున్నది. ఆ కొద్ది మందిబ్యాంకులను పీల్చిపిప్పిచేసి వదిలిపెట్టడం వల్ల కలు గుతున్న అనర్థమిది.ఇప్పటికైనాపాలకులు ఈవిషయంలో ప్రత్యేకశ్రద్ధ తీసుకొని ఇన్నిఅనర్థాలకు కారకులైనవారిపై పటిష్టమైన చర్యలుతీసుకొని భవిష్యత్తులో మళ్లీమళ్లీ పున రావృతం కాకుండాచూడాల్సిన బాధ్యతపాలకులపై ఉంది.

మనిషి తన మాటల్ని దాచగలడే కాని, ముఖాన్ని అదుపులో ఉంచుకోలేడు. కనుక అతని మనోభావాలు పూర్తిగా తెలుసుకోవడానికి అతని ముఖంలోకి సూటిగా చూస్తూ మాట్లాడు.



చెస్టర్ ఫీల్డ్

తెలివి తక్కువ వారు తమకు అనుకూలంగా సమాజాన్ని మార్చాలని చూస్తారే కాని, దానికి అనుగుణంగా మారడానికి ప్రయత్నించరు.



ఏంగెల్స్

## ప్రజావాక్కు

### రిమోట్ ఓటింగ్‌తో కొత్త శకం

ప్రపంచంలోనే బలమైన ప్రజాస్వామిక వ్యవస్థ కలిగిన దేశం మనది. ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలం ఓటు హక్కు. ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ఎన్నికల సంఘం రిమోట్ కంట్రోల్ ఓటింగ్ మిషన్ రూపొందించడం శుభపరిణామం.ఇవిఅందుబాటులోకివస్తే ప్రజాస్వామ్యవ్యవస్థ మరింత బలోపేతమవుతున్నది. విశాలమైన మనదేశంలో ఎంతోమంది వివిధ కారణాలతో కుటుంబాలతో వలస వెళ్లి జీవిస్తున్నారు. వారు ఎన్నికల సమయంలో ప్రయాణ ఖర్చులు భరించి సొంతూరికి వెళ్లి ఓటుహక్కు వినియోగించుకోవడానికి ఆసక్తి చూపడం లేదు. 2019లోక్‌సభ ఎన్నికల్లో దాదాపు 30 కోట్ల మంది ఓటు హక్కు వినియోగించుకోలేదు. వలసదారులంతా ఉన్న చోటు నుంచే తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చేయాలన్నఉద్దేశంతో రిమోట్‌కంట్రోల్ ఓటింగ్ మిషన్ రూపొందించడాన్ని దేశ ప్రజలు స్వాగతిస్తున్నారు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### నాడు-నేడులో ట్యాబ్‌ల పంపిణీ

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ ట్యాబ్‌అందించే కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు. వారంలో ఐదులక్షల ట్యాబ్‌లను అందించనున్నట్లు తెలిపారు.స్టడీమెటీరియల్ లోడ్ చేసిఉన్న ఈ ట్యాబ్ పంపిణీ విద్యార్థులకు ఎంతోఉపయోగకరం. ఇది గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఒక ఉదంతాన్ని గుర్తుకు తెచ్చింది.లక్షల్లో ట్యాబ్‌లు విద్యార్థులకు అందించడం గొప్ప కార్యక్రమం. పైగా పని చేయకపోతే వెంటనే మార్చే అవకాశం కూడా ఇవ్వడం బాగుంది. డిజిటల్ విద్యా విధానం వైపు ప్రపంచం పరుగు పెడుతున్నప్పుడు మన విద్యార్థులు వెనుకబడకుండా ఇలాంటి చర్యలు తీసుకోవడం అభినందనీయం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### చైనాని వదలని కరోనా భూతం

కరోనా మహమ్మారి తాను మూడేళ్ల క్రితం తొలుత ఉనికి లోకి వచ్చిన దేశం చైనానిఇంకా వీడిపోవడం లేదు. ప్రపంచదేశాల్ని రెండేళ్లు పట్టిపీడించిన మహమ్మారి ప్రస్తుతానికి అన్ని చోట్లా అదుపులోనే ఉన్నా చైనాలో మాత్రం వేలకొద్దీ కేసులు ఇప్పటికీ నమోదవుతున్నాయి. నెలల తరబడి లక్షలాది మంది ఇళ్లు దాటలేని స్థితిలోనే ఉండడం, ఆర్థికంగానే కాకుండా ఆరోగ్యపరంగా కూడా చిక్కుల్ని తెస్తుంది. మిగతాదేశాలు భిన్నమైనవిధానం పాటించడంవల్ల ప్రజల్లో వైరస్ చెలామణి అయి తన ప్రభావాన్ని కోల్పోయింది.

-ఎన్.అంజనేయులు, నల్గొండ

### అంకుర వ్యవస్థను అభివృద్ధిపరచాలి

దేశంలోఅంకురవ్యవస్థను అభివృద్ధిపరిచేందుకు 2016 జనవరిలో స్టార్టప్ ఇండియా అనే పథకానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.అయితే ఈఅంకురాలు అనుకున్నస్థాయిలో విజయవంతం కావడం లేదని ఇటీవలి కేంద్ర వాణిజ్యశాఖ వార్షిక నివేదిక స్పష్టం చేస్తోంది.ఔత్సాహికులు మంచి ఆవిష్కరణలను తీసుకు వస్తున్నా క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వ, వ్యాపారవేత్తలు కృషి చేయకపోవడం, మంచి ఆవిష్కరణలను విదేశీయ కంపెనీలు ఆకర్షణీయమైన ధరలు అందించి ఎగరేసుకుపోవడం,సాంకేతికతకు సంబంధించి పరిజ్ఞానాలను అభివృద్ధి చేయకపోవడం ఇత్యాదికారణాలు అంకుర పరిశ్రమల విజయవంతం అవకపోవడానికి ముఖ్య కారణాలు. అంకుర వ్యాపార నిర్వాహకులకు విస్తృతమైన వ్యాపార అవకాశాలు లభించడం లేదు. కేవలం ఆన్‌లైన్ పరిమిత మార్కెట్‌కు పరిమితమవుతున్నారు.అంకురసంస్థను తీర్చిదిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఔత్సాహికులకు తమవంతు సహకారం అందించడం ఎంతో అవసరం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### సభలకు సరైన ఏర్పాట్లు చేయాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరుజిల్లాలోని కందుకూరులో జరిగిన టి.డి.పిపార్టీ బహిరంగ సభలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఉండగా కిక్కిరిసిన జనాల తోపులాటలో ఎనిమిదిమంది చనిపోవడం బాధాకరం.సరైన ఏర్పాట్లు లేకపోవడం వల్ల ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. వారి కుటుంబ సభ్యులను టి.డి.పి పార్టీ అన్ని విధాల ఆదుకోవాలి. ఆ సభకు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వెల్డింగ్ షాప్‌పైకి ఎక్కేందుకు ప్రయత్నించి రేకుల షెడ్డూ కూలి తొక్కిసలాటలో మరణించడం విషాదకరం.భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఆయా రాజకీయ పార్టీలు చర్యలు తీసుకోవాలి.మరణాలకు ఆస్కారం లేకుండా ఏర్పాట్లు చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్నిప్రాథమిక,ఉన్నత ప్రాథమికోన్నత పాఠశాలలో శాశ్వత ప్రాతిపదికన స్కావెంజర్ పోస్టులను భర్తీచేయాలి.ఆరునెలలనుండి రాష్ట్రవ్యాప్తంగా బడులు ప్రారంభమయ్యాయి.పాఠశాలలో స్కావెంజర్‌లు లేక అనేక పాఠశాలలో ఉపాధ్యాయులే చీపుర్లు పట్టి ఊడ్చే పరిస్థితి దాపురించింది. గ్రామపంచయాతీ సిబ్బందిని పాఠశాలలు ఊడ్చడానికి వాడుకోవచ్చునని ఆదేశాలు ఉన్నా అరకొర సిబ్బంది పాఠశాలలు శుభ్రం చేయడానికి రావడం లేదు.

-జి.నాగేంద్ర, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అంతర్ధానమవుతున్న వన్యప్రాణులు!

*స్వాతంత్య్రం వచ్చేసరికి నలభైవేలకుపైగా పులుల సంఖ్య ఉండగా 1972 నాటికి అవి మూడువేలకు తగ్గిపోయింది. పరిస్థితి ఇలాగే కొనసాగితే పులుల జాతి ఆనవాళ్లు లేకుండా అంతరించిపోతుందని ఆందోళన చెందిన ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని ప్రవేశపెట్టారు. వేటాడడం నిషేధించడంతోపాటు పులుల పెంపుదలకు కొన్ని ప్రత్యేకపథకాలు చేపట్టారు. అందులో భాగంగా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో టైగర్ ప్రాజెక్టులు ప్రారంభించారు. ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా శ్రీశైలంవద్ద ఒక ప్రాజెక్టు ప్రారంభమైంది. ప్రభుత్వ నిధులతోపాటు వివిధ స్వచ్ఛంద సంస్థలు ఇస్తున్న విరాళాలు, దేశవ్యాప్తంగా ఈ ప్రాజెక్టులపై కోట్లాది రూపాయలు ఖర్చుపెడుతున్నారు. ఇంతపెద్దఎత్తున వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు లభించడం లేదు.*

దామెర్ల సాయిబాబ

దేశంలో వన్యప్రాణుల సంరక్షణకు యేటా వేలాది కోట్ల రూపాయలు ప్రజాధనం వెచ్చిస్తున్నా కొందరు అధికారుల అవినీతి, నిర్లక్ష్యం, అన్నింటికంటే మించి రాజకీయ జోక్యంతో నిరుపయోగం అవుతున్నాయి. అరణ్యాలను, వన్యప్రాణులను స్మగ్లర్లకు, వేటగాళ్లకు వదిలి కొందరు అధికారులు జనారణ్యంలో ఉండడం కూడా కారణమవుతున్నది. దీంతో అధికారులోదిక్కు, అడవులోదిక్కు కావడంతో, కాకులు దూరని కీకారణ్యాలు సైతం మైదానాలుగా మారిపోతున్నాయి.యేడాదికేడాదికి అడవుల విస్తీర్ణం తగ్గిపోతుండడం, వన్యప్రాణులకే కాదు పర్యావరణానికి కూడా తీవ్ర ముప్పువాటిల్లుతుందని పర్యావరణప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అడవులనే స్థావరాలుగా చేసుకొని వాటి ఆధారంగా బతుకుతున్న పెద్దపులులు, చిరుత పులులు, దుప్పులు, జింకలు, కణిజులు, అడవిపందులు ఇలా ఒక్కటేమిటి సమస్త వన్యప్రాణులు వేటగాళ్లబారి నుండి తప్పించుకోలేక కాలగర్భంలో కలిసిపోతున్నాయి.అడవులు మైదానాలుగా మారడంతో ఆహారందొరకక పులులు, ఎలుగుబంట్లు లాంటి వన్యప్రాణులు జనవాసాలపైపడి దాడి చేస్తున్నాయి. ఇటీవలకాలంలో ఇలా వన్యప్రాణుల దాడులు పెరిగిపోయాయి. మొన్న తిరుపతిలోని ఒక యూనివర్సిటీలోకి ఒక చిరుతపులి ప్రవేశించింది. ఒక పెంపుడు కుక్కను చంపినట్లు వార్తలు అందాయి. దీంతో ఆ విద్యాలయంలో చదివే విద్యార్థులు భయాందోళనకు గురై తమకు రక్షణ కల్పించాలని ధర్నాలకు దిగారు. ఎట్టకేలకు అటవీశాఖ అధికారుల బోనులో ఆచిరుత చిక్కుకోవడంతో అంతా ఊపిరిపీల్చుకొన్నారు. ఇక అంతకుముందు రోజు హైదరాబాద్‌లో ఒక లేబరేటరీలోకి చిరుతపులి ప్రవేశించి గందరగోళం చేసింది. అటవీశాఖ అధికారులకు సమాచారం అందించడంతో దానిని మత్తు తూటాలతో బంధించారు. అక్కడే కాదు ఆదిలాబాద్ జిల్లాలోనూ, ఇటు శ్రీశైలం అడవుల్లోనూ పులులు జనవాసాల్లోకి ప్రవేశిస్తున్నాయి. మరొకపక్క వేటగాళ్ల ఉధృతికూడా పెరిగిపోయింది. అధికారుల రాకపోకలపై ముందుగానే నిఘాపెట్టిన స్మగ్లర్లు ఒకవ్యూహం ప్రకారం వేటకు దిగుతున్నారు. పట్టుబడినా రాజకీయఅండ, చట్టాల్లో ఉన్న లొసుగులతో తప్పించుకోగలమనే ధీమాతోనే వారు అడవుల్లోకి ప్రవేశిస్తున్నారు. ఇటీవలకాలంలో ఉచ్చులద్వారానో, విద్యుత్ షాక్‌తోనో లేక మేకలో, గొర్రెల్లాంటి జంతువులను ఎరగావేసి వాటికి ప్లాస్టిక్ సంచుల్లో నింపిన క్రిమిసంహారక మందులను కట్టి మట్టుబెడుతున్నారు. అంతర్జాతీయంగా పులుల శరీరభాగాలకు గిరాకీ పెరగడంతో దేశంలోని ఇతర రాష్ట్రాల కంటే పులులు ఎక్కువగా ఉండే దక్షిణాదిరాష్ట్రాల్లో వీటి వధ ఎక్కువగా పెరిగిపోతున్నది. చర్మం, గోళ్లు, రక్తం, కనుగుడ్లు, ఎముకలు, తదితర 15 శరీర భాగాలకు విదేశాల్లో మంచి డిమాండ్ ఉంది. పులిచర్మం, గోళ్లు ఎక్కువగా నేపాల్,బర్మా మీదుగా చైనాకు తరలిస్తున్నట్లు చెప్తున్నారు.అంతర్జాతీయ మార్కెట్లో పెద్దపులిచర్మానికి యాభై లక్షలకు పైగా ధర పలుకుతున్నట్లు సమాచారం. చిరుతపులి చర్మానికి పది, పదిహేను లక్షల వరకు ఉన్నట్లు తెలుస్తున్నది. పులి ఎముకలను కూడా కిలోల చొప్పున విక్రయిస్తున్నారు. చైనాలో ఔషధాల తయారీలో వీటిని ఉపయోగిస్తున్నట్లు సమాచారం. అలాగే ఎలుగుబంటి గోర్లకుకూడా విదేశాల్లో మార్కెట్ ఉండడంతో వీటిని కొందరు స్మగ్లర్లులక్ష్యంగా చేస్తున్నారు.ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే ముఠాలతోపాటు అటవీ ప్రాంతంలో ఉండేవారితో కలిసి ఈ జంతువులను వేటాడుతున్నారు. దేశవ్యాప్తంగా 2012-19 మధ్య ఎనిమిదేళ్లలో 750 పులులు మృతిచెందినట్లు జాతీయ సంరక్షణా సంస్థ ఎన్‌టిసిఎ గతంలో వెల్లడించింది.ప్రకృతి విపత్తులకారణంగా 369, అక్రమ వేటకు 168, అసహజ కారణాలతో 42 బలైనట్లు ఆ సంస్థ పేర్కొంది. అదేకాలంలో మధ్యప్రదేశ్‌లోనే అత్యధికంగా 173పులులు మృతి చెందగా మహారాష్ట్రలో 127,కర్ణాటకలో 111, ఆంధ్రప్రదేశ్‌లో ఏడు,తెలంగాణలో ఐదు వ్యాఘ్రాలుచనిపోయినట్లు ఎన్‌టిసిఎ తెలిపింది. తెలుగురాష్ట్రాల్లోనే కాకుండా మహారాష్ట్రలోని అభయారణ్యంలో కూడా పులుల వధ జరుగుతున్నట్లు సమాచారం. మరొకపక్క పులులు తమ సహజపరిధులు దాటి జనవాసాల్లోకి ప్రవేశించి దాడులుచేస్తుండడం కూడా వధకు కారణమవుతున్నాయి. అడవులు తగ్గిపోవడం,అందులో నివసిస్తున్న జింకలు, కుందేళ్లు తదితర పులులకు ఆహారానికి అవసరమయ్యే జంతువుల సంఖ్య కూడా క్షీణించడంతో ఆహారంకోసం పులులు జనారణ్యంలోకి ప్రవేశిస్తున్నాయనేది అటవీశాఖ అధికారుల అభిప్రాయం. అడవులవిస్తీర్ణం తగ్గేకొద్దీ వన్యప్రాణులు మైదానాలవైపు అడుగులు వేయాల్సిన తప్పని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఫలితంగా వన్యప్రాణుల సంఖ్యమరింత తగ్గిపోతున్నది.ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా అదేపరిస్థితి. కవ్వాల్ అభయారణ్యంలో గతంలో పాతిక, ముప్పై వరకు పెద్దపులులు ఉండేవి. ఇప్పుడు నాలుగోవంతు కూడా లేవని చెబుతున్నారు. గతంలో ఆసిఫాబాద్ జిల్లా కెరిమిలి ప్రాంతంలో ఒక పెద్దపులిని చంపి హైదరాబాద్‌కు తీసుకువచ్చి ముగ్గురు వ్యక్తులు పట్టుబడ్డారు. మహారాష్ట్రలోని తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో ఈ పులిని చంపినట్లు వారు దర్యాప్తులో వెల్లడించారు.అలాగే నాలుగేళ్ల క్రితం వేటగాళ్లు పెట్టిన విద్యుత్ తీగలకు నీటికోసం వచ్చిన పెద్దపులిషాక్‌కు గురై ప్రాణాలు విడిచింది. ఇలా ఎన్నో చిరుతపులులు, పెద్దపులులు వేటగాళ్ల బారినపడుతున్నాయి.అందులో కొన్ని మాత్రమే అధికారుల దృష్టికి వస్తున్నాయి. ఎన్ని చట్టాలు చేసినా, ఎంత మంది అధికారులను నియమించినా వేటను నిరోధించలేకపోతున్నారు. వేటకు ఒక సుదీర్ఘ చరిత్రఉంది. ఒకనాడు ఆహారం కోసం, ఆ తర్వాత సరదాగా ప్రారంభమైన వన్యప్రాణుల వేట ఇప్పుడు వ్యాపారంగా మారిపోయింది. ఆదిమానవుడు జీవనం వేటతోనే ఆరంభమైనట్లు చరిత్ర చెబుతుంది. కేవలం ఆకలి తీర్చుకోవడానికి ఆనాటి ఆదిమానవులు వేటాడేవారని చరిత్రఆధారాలు వెల్లడిస్తున్నాయి.రాజుల కాలంలో వేటను సరదాగానో,తమ ప్రతిష్టకోసం కొనసాగించారు. పులులను వేటాడి చంపితే ఎంతో గౌరవ ప్రతిష్టలు లభించినట్లు భావించేవారు. విల్లంబులు, నాటుపద్ధతుల్లో పులిని వేటాడటం అంత సులభమైన విషయం కూడా కాదు. అందులో ఎంతో రిస్క్ ఉంది.అడవుల్లో మంచినీటి స్థావరాల వద్ద రోజుల తరబడిమాటు వేసి ఒక వ్యూహం ప్రకారం మట్టుపెట్టేవారు. ఇందులో ఏమాత్రం పొరపాటు జరిగినా ప్రాణాలు పోతాయి. ఇలా వేటలో ప్రాణాలు పోగొట్టుకున్నవారు ఎందరో ఉన్నారు.1526 నుండి 1857 వరకు భారతదేశంలో వేట యధేచ్ఛగా జరిగినట్లు ఆధారాలు ఉన్నాయి. ఆ తర్వాత మనదేశానికి వచ్చిన బ్రిటిష్‌వారి కాలంలో తుపాకులు రావడంతో వేట మరింత సులభతరం అయింది. విచ్చలవిడిగా పెరిగిపోయింది.స్వాతంత్య్రం వచ్చిన తర్వాత వేటకు అడ్డూఅదుపు లేకుండాపోయింది. కొందరు సంస్థానాధీశులు, దేశ్‌ముఖ్‌లు, జాగీర్దారులు, పెద్దపెద్ద భూస్వాములు తాము ఎన్ని పులులను వేటాడింది గర్వంగా ప్రకటించుకునేవారు. వాటి తలలను వాకిళ్ల ముందు పెట్టుకునేవారు. చర్మాలతో సోఫాసెట్లు చేయించుకునేవారు. ఇప్పటికీ కొందరి పెద్దల ఇళ్లల్లో ఇవి దర్శనం ఇస్తాయి. ఈ షోకు పెరిగిపోవడంతో వాటికి డిమాండ్ పెరిగి అమ్మకాలు కూడా ఆరంభమయ్యాయి. స్వాతంత్య్రం వచ్చేసరికి నలభైవేలకు పైగా పులుల సంఖ్య ఉండగా 1972 నాటికి అవి మూడువేలకు తగ్గిపోయింది. పరిస్థితి ఇలాగే కొనసాగితే పులుల జాతి ఆనవాళ్లు లేకుండా అంతరించిపోతుందని ఆందోళన చెందిన ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని ప్రవేశపెట్టారు. వేటాడడం నిషేధించడంతోపాటు పులుల పెంపుదలకు కొన్ని ప్రత్యేక పథకాలు చేపట్టారు. అందులో భాగంగా దేశవ్యాప్తంగా వివిధరాష్ట్రాల్లో టైగర్ ప్రాజెక్టులు ప్రారంభించారు. ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా శ్రీశైలం వద్ద ఒక ప్రాజెక్టు ప్రారంభమైంది. ప్రభుత్వ నిధులతోపాటు వివిధ స్వచ్ఛంద సంస్థలు ఇస్తున్న విరా ళాలు, దేశవ్యాప్తంగా ఈ ప్రాజెక్టులపై కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్నారు. ఇంతపెద్దఎత్తున వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు లభించడం లేదు. ఇందుకు వేటతోపాటు అందుకు ఉపయోగపడుతున్న అడవులు నరికివేత కూడా పులులకు ప్రాణసంకటంగా మారుతున్నది. ఒక పులికి వారానికి కాళ్లకు గిట్టలు ఉన్న ఒక జంతువు కావాలి. అంటే యేడాదికి అరవై, డెబ్బై జంతువులు తినడానికి అవసరం అవుతాయి. కనీసం ఆ ప్రాంతంలో ఐదారువందల జంతువులు ఉండాలి. ఆ జంతువులు తిని తిరగడానికి అడవులు అవసరం. అడవులు అంతరించిపోతుండడం పులికి ఆహారానికి అవసరమయ్యే జంతువుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతున్నది. ఆ ప్రభావం పులులపై చూపడంతో జనవాసాలపై దాడి చేస్తున్నాయి.అడవులు,వాటి ఆధారంగా జీవనం సాగిస్తున్న వన్యప్రాణుల రక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. మాటల్లో కాకుండా చేతల్లో చూపాలి. ●

## ఒక్క మాట

# వాయుకాలుష్య నియంత్రణకు ఇ-వాహనాలు

ఐ.ప్రసాదరావు

మొత్తం ఈ భూగోళం మీద సమస్త దేశాలు, మానవులు, అనేక జంతుజాలం, పశుపక్ష్యాదులు వివిధ రకాల కాలుష్య కోరల్లో చిక్కుకుని, అనేక అనారోగ్యాలకు గురవుతున్నారు. కొన్ని సందర్భాల్లో అకాల మరణాలతో ప్రాణాలు వీడుస్తూ అయినవారికి, కానివారిగా మిగులుతూ దుఃఖం కలుగుచేస్తూ విషాదఛాయలు పలు కుటుంబాల్లో మిగులుస్తున్నారు. దీనికి అంతటికీ ప్రధాన కారణం వాయుకాలుష్యం అని తెలుస్తోంది. ఇక కొన్ని జాతులు ఈ కాలుష్యం వల్ల అంతరించే పరిస్థితి ఏర్పడింది. రోజురోజుకు జనాభా పెరుగుదల వలన, దానికి అనుగుణంగా ప్రయాణ సౌకర్యాలు సాధనాలు వాడకం పెరిగింది. ముఖ్యంగా శిలాజ ఇంధనాలు, పెట్రోల్, డీజిల్ గ్యాస్ వంటి వాటితో నడుస్తుండడంతో సర్వత్రా వాయుకాలుష్యం పెరిగింది. ఊపిరితిత్తుల కేన్సర్, ఆస్మా, చర్మ వ్యాధులు బారినపడుతూ జీవితాలు దుర్భరం అవుతున్నాయి. ఈ వాహన కాలుష్యం వలన మనదేశ రాజధాని న్యూఢిల్లీ ప్రజానీకం ఎంత ఇబ్బంది పడుతుందో తరచూ చూస్తూనే ఉన్నాం. గాలి నాణ్యత పెను ప్రమాదంలో ఉంటుంది. కొన్ని సందర్భాల్లో ఆఫీసులు, పాఠశాలలు, ఉపాధి కార్యక్రమాలపై సైతం మూసివేసే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా ప్రయాణి కులను చేరవేసే వాహనాల వలన అత్యంత కాలుష్యం వెదజల్లుతుంది. అపరిశుభ్రమైన వాతా వరణం, రోడ్లు ఎక్కువగా ఉంటున్నాయి. ఇటువంటి పరిస్థి తుల్లో పర్యావరణ పరిరక్షణ కోసం, పరిశుభ్రమైన వాతా వరణం, రోడ్లు, మంచి ఆరోగ్యం అందరికీ అందించాలి అంటే యావత్ ప్రపంచ ప్రజానీకం శిలాజ ఇంధనాలు పెట్రోలు డీజిల్, గ్యాస్ వంటి వాటితో నడిచే వాహనాలకు స్వస్తి పలకాలి. ఎలక్ట్రానిక్ వెహికిల్స్ వాడకంవైపు మొగ్గ చూపాలి. ప్రపంచ ఆరోగ్యసంస్థ (డబ్ల్యు.హెచ్.ఓ) నివేదిక ప్రకారం ప్రతీ సంవత్సరం ముప్పై లక్షల మంది వాయుకాలుష్యం వలన మరణి స్తున్నారు అని తెలిపారు. అంతేకాదు, అనేక మంది అనారోగ్యా లకు గురవుతున్నారు అని, ఎక్కువగా వైద్య ఖర్చుల నిమిత్తం అధికంగా ఖర్చులు చేస్తూ ఆర్థికంగా దివాలా తీస్తున్నారు అని



తెలిపారు. మానవులే కాదు, అనేక జంతువులు పక్షులు కూడా అకాల మరణం పొందుతున్నాయి. గ్లోబల్ వార్మింగ్, పెరుగుతున్న ఇంధన ధరలు, వాయు కాలుష్యం వంటి కారణాల వలన మనం అందరం ఎలక్ట్రానిక్ వెహికిల్స్ వాడటం మొదలు పెట్టాలి. ఇప్పటికే మనదేశంలో ఈ-బైక్, ఈ-రిక్షా, ఈ-కార్స్ వాడకం మొదలైంది. శుభపరిణామం. ఇంధన వాహనాలు వాడకం వల్ల ఉత్పన్నమయ్యే కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్ వంటి కలుషిత వాయువులను నియంత్రణ చేయవచ్చు. 'వాల్వో' సంస్థ ఇప్పటికే రెండువేల ముప్పై నాటికి అతివేగంగా ప్రయాణించే ఈ-వాహనాలు అందించడానికి ప్రయత్నాలు ముమ్మరం చేసింది. శిలాజ ఇంధనాలు పెట్రోలు, డీజిల్‌తో నడిచే వాహనాల ఉత్పత్తిని 2035 నాటికి పూర్తిగా నిలిపివేసే దిశగా 'జనరల్ మోటార్స్' సంస్థ నిర్ణయం తీసుకుంది. ప్రపంచ వ్యాప్తంగా ఈ-వాహనాలు వాడకం పెంపొందించుట ద్వారా కార్బన్ డై ఆక్సైడ్ తగ్గించవచ్చు. పరిశుభ్రమైన వాతావరణం, రోడ్లు ఏర్పాటు చేయవచ్చు. అనారోగ్యాలు తగ్గించి, ఆయుష్షు ప్రమాణం పెంచవచ్చు.ఈ వాహనాల ఉత్పత్తుల ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచవచ్చు. అంతేకాకుండా చమురు దేశాలు (ఒపెక్ దేశాలు)పై ఆధారపడే పరిస్థితి నుంచి బయటపడవచ్చు. విదేశీ మారక ద్రవ్యంనిల్వలు పెంచుకోవచ్చు. ప్రజలకు చమురు ధరల భారాన్ని తగ్గించి, వారి ఆర్థిక అభివృద్ధికి అవకాశాలు మెరుగుపరచవచ్చు. మెట్రోరైళ్లు, వివిధ రకాల ఎలక్ట్రానిక్ వాహనాలు వాడటం ద్వారా ఆదాయం ఆదా చేయవచ్చు. వాతావరణంలో వాయుకాలుష్య శాతాన్ని తగ్గించవచ్చు. అలాగే పరిసరాల పరిశుభ్రతకు అవకాశం ఉంటుంది. ప్రభుత్వాలు కూడా ఈ వాహనాల ఉత్పత్తి చేసే సంస్థలకు రాయితీలు ఇవ్వాలి. కొనుగోలు దారులకు సబ్సిడీలు, రుణాలు ఇవ్వాలి. అందరికి అందుబాటులో ఉండేవిధంగా ధరలను నిర్ణయించాలి. తాజాగా ఢిల్లీ ప్రభుత్వ 'స్వచ్ఛ ఢిల్లీ' కార్యక్రమం ద్వారా ఈ- వాహనాలను ప్రొమోట్ చేస్తుంది. ఒక ఈ-వాహనం ఒక సంవత్సరం వాడటం ద్వారా 1.5మిలియన్ల గ్రాముల కార్బన్ డై ఆక్సైడ్ తగ్గించవచ్చు అని నివేదికలు చెబుతున్నా యి. రాబోయే అవసరతలకు అనుగుణంగా చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలి. భవిష్యత్తులో క్లైమేట్ ఛేంజ్, పర్యావరణం మార్పులు, భూతాపం తగ్గించా లన్నా మానవులతోపాటు జంతువులు, పక్షులు కూడా ఈ భూగోళంపై పదికాలాలపాటు ఆనందంగా, ఆరోగ్యంగా జీవించా లంటే వాయుకాలుష్యం నివారించ డానికి ఎలక్ట్రానిక్ వెహికిల్స్ వాడటం అందరి కర్తవ్యం. అడవులను, జీవవైవిధ్యాన్ని కాపాడటం అందరి బాధ్యత. ●

# చైనా నోట శాంతి వచనాలు!

టి. సాంబశివరావు

మనదేశంతో సరిహద్దు సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు చైనా ప్రకటించడం హర్షించదగ్గ పరిణామం. బహుశా యుద్ధం వల్ల సమస్యలు తీరవని భారీగా నష్టపోతున్న రష్యా, ఉక్రెయిన్ ఉదంతాలు కూడా కారణం కావచ్చు. ప్రపంచమే ఒక కుగ్రామంగా మారి అన్ని జాతుల వారు అన్ని దేశాల్లో కలిసిమెలిసి జీవనం సాగిస్తున్న ఈ ఆధునిక యుగంలో సమస్యల పరిష్కారానికి దేశాల మధ్య యుద్ధాలకు తావులేదు. కత్తి యుద్ధాలకు కాలం చెల్లిన ఈ అణుయుగంలో విజేతలు, పరాజితులు ఉండరు. కేసు ఓడినోడు కోర్టులో ఏడిస్తే గెలిచిన వాడు ఇంటికి వచ్చి ఏడుస్తాడు అన్న సామెతలా, యుద్ధాల వల్ల సామాన్య ప్రజానీకం నష్టపోతుంటే ఆయుధ వ్యాపార సంస్థలు మాత్రం ప్రయోజనం పొందుతున్నాయి. నేటి ఉక్రెయిన్, రష్యా యుద్ధం గమనిస్తే సైనిక పరంగా ఉక్రెయిన్ కంటే ఎన్నో రెట్లు ఆధిక్యంలో ఉన్న రష్యా విజయం సాధించలేకపోవడానికి కారణం ఉక్రెయిన్ సైన్యపు దృఢసంకల్పం, ప్రజలతోడ్పాటు. ఏ దేశపు సైనికులైనా, ప్రజలైనా వారి దేశంపై దురాక్రమణలకు దిగితే వారికి జీవన్మరణ సమస్య గనుక తెగించి పోరాడుతారు. రెండవ ప్రపంచ యుద్ధంలో జర్మనీ, రష్యాలో అటు పిమ్మట అమెరికా, వియత్నాంలో, రష్యా, అఫ్ఘానిస్థాన్‌లో ఓటమికి, ఇప్పుడు ఉక్రెయిన్‌లో విజయం సాధించలేక యుద్ధం సుదీర్ఘంగా కొనసాగడానికి కారణం అదే. ఇక మన ఇరు దేశాల విషయానికొస్తే బ్రిటిష్‌కాలం నుండి వివాదాస్పదంగా ఉన్న మెక్ మహన్ సరిహద్దు రేఖ వంటి విషయాల్లో పరస్పర అపోహలు, ఘర్షణలతో సియాచిన్ వంటి హిమప్రాంతాల్లో ఎముకలు కొరికే చలిలో రేయింబవళ్లు విధులు నిర్వహిస్తున్న కారణంగా యుద్ధంలో కంటే హిమపాతం, ప్రకృతి విపత్తులతోనే అధికంగా మన వీర జవాన్లకు మరణాలు, అంగవైకల్యాలు సంభవిస్తున్నా యట. ఎవరి వాదన వారికి సక్రమంగానే కనిపిస్తుంది. ఒడ్డున కూర్చొని చెప్పేవారి దేశభక్తి నినాదాలతో



సమస్య తీరదు. అమెరికా కూటమితో కలిసి తమకు వ్యతిరేకంగా జత కడుతున్నా మని కూడా చైనా అనుమానం కావచ్చు. నేడు భారత్ కూడా సైనికంగా బలమైన దేశమని చైనా గుర్తించింది. కనుక యుద్ధ ప్రస్థావనలు మానుకొని పరస్పర చర్చల ద్వారా అపోహలను తొలగించుకొని, పట్టు విడుపుల వైఖరితో ఎవరికి అనువైన కీలక స్థానాలకు వారి సైన్యాన్ని ఉపసంహరించుకుంటే ఇరు దేశాలకు భారీ నష్టాలు, సరిహద్దు ఉద్రిక్తతలు తగ్గుతాయి. పాకిస్థాన్ కూడా తీవ్రవాదాన్ని ప్రోత్సహించిన దుష్ఫలితాలను అనుభవిస్తున్నది. అందుకే తరచూ సంధి ప్రస్థావన తెస్తుంది. ఇరు దేశాల మధ్య ఉన్న కాశ్మీర్ విషయానికొస్తే ఆనాటి కేంద్ర ప్రభుత్వ ఐక్యరాజ్యసమితికి ఫిర్యాదు చేసి అంతర్జాతీయంగా చేసింది గాని ఐరాస కోరినట్లు అప్పుడే ప్రజాభిప్రాయం తీసుకుంటే అత్యధిక శాతం ప్రజాస్వామ్య భారత్‌వైపు మొగ్గుచూపేవారు. ఇప్పటికైనా వివాదం లేని జమ్మూ మినహాయించి ఆక్రమిత కాశ్మీర్, కాశ్మీరీలోయ వరకు మన ప్రభుత్వం కూడా ప్రజాభిప్రాయ సేకరణకి అంగీకరిస్తే మతోన్మాదుల దుష్ప్రభావంతో లోయలో కొంత వ్యతిరేకత ఉన్నా మొత్తానికి ప్రజాస్వామ్య భారత్‌వైపుగాని స్వతంత్ర కాశ్మీర్‌వైపు గాని మొగ్గుతారు. పతనమైన పాకిస్థాన్‌వైపు మొగ్గరు. ఫలితం ఎలావున్నా మనకు మంచిదే. ఎందుకంటే తీవ్రవాదంపై పోరుకు స్థానిక ప్రజల మద్దతుకావాలి. మనది అనిపించుకోవడానికి బూడిదలో పోసిన పన్నీరులా ప్రభుత్వాలు అక్కడ లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని గుమ్మరిస్తున్నాయి. ఎన్నో రాయితీలిచ్చాయి. తీవ్రవాదం, ఉద్రిక్తతలు తగ్గితేనే ఇరుదేశాల భారీ సైనిక వ్యయాలు తగ్గుతాయి. ప్రజాస్వామ్య దేశంలో ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలి. వారు ఒకనాటి మన భారతీయులే. కనుక పెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఇచ్చిపుచ్చుకునే ధోరణితో మొదట పాకిస్థాన్‌తో వివాదం పరిష్కరించుకుంటే మనకు శత్రువు తగ్గటమే కాక చైనా కూడా అదేబాటలో నడవక తప్పదు. ఇటువంటి దేశ భద్రతకు సంబంధించిన ముఖ్య సమస్యపై పార్లమెంటులో కూడా అన్ని రాజకీయ పక్షాలతో రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా సమగ్ర చర్చలు జరపాలి. ●



### తల్లి కన్నుమూసిన బాధను దిగమింగుతూ

# వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించిన ప్రధాని మోడీ

**గాంధీనగర్, డిసెంబరు 30:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తల్లి హీరాబెన్ శుక్రవారం తెల్లవారు జామున కన్నుమూశారు. ఆమె వయస్సు 100 సంవత్సరాలు. శ్వాస సంబంధిత ఇబ్బందులతో ఆమె ఇటీవలే అహ్మదాబాద్‌లోని యుఎన్ మెహతా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్డియాలజీ అండ్ రీసెర్చ్ సెంటర్‌లో అడ్మిట్ అయ్యారు. చికిత్స తీసుకుంటోన్న సమయంలో ఆరోగ్యం నిలకడగా ఉన్నప్పటికీ, ఆ తర్వాత విషమించింది. డాక్టర్లు అత్యాధునిక వైద్య చికిత్సను అందించినప్పటికీ, ఫలితం లేకపోయింది. తల్లి మరణవార్త తెలిసిన వెంటనే మోడీ గాంధీనగర్‌కు చేరుకున్నారు. ఆసుపత్రి నుంచి పార్థివ దేహాన్ని గాంధీనగర్‌లోని రైసాన్ నివాసానికి తరలించారు. నివాళి అర్పించిన అనంతరం అంత్యక్రియలను చేపట్టారు. స్వయంగా తల్లి పాడేను మోశారు మోడీ. గాంధీనగర్‌లోని శ్మశానవాటికలో చితికి నిప్పటించారు. మోడీ సోదరుడు, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపాణీ, కేబినెట్ మంత్రులు, అతి కొద్ది మంది సన్నిహితులు హీరాబెన్ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అనంతరం అహ్మదాబాద్‌కు బయలుదేరి వెళ్లారు మోడీ. శుక్రవారం నిర్వహించాల్సిన అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పశ్చిమ బెంగాల్‌లో వందేభారత్ రైలును ప్రారంభించారు. వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, గవర్నర్ సివి ఆనంద, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. బెంగాల్‌లోని హౌరా నుంచి న్యూజల్‌పాయ్ గుడి మధ్య వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సేవలు అందుబాటులోకి రానున్నాయి. మొత్తం 564 కిలోమీటర్ల దూరాన్ని ఇకపై 7 గంటల 45 నిమిషాల్లోనే చేరుకోవచ్చు. వందేభారత్ రైలు రాకతో ప్రయాణికులకు మూడు గంటల సమయం ఆదా కానుంది. ఈ మార్గంలో బర్సోయ్, మాల్దా, బోల్పూర్ స్టేషన్లలో రైలు ఆగుతుంది. వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు దేశంలోనే అత్యంత వేగంగా ప్రయాణిస్తాయి. వీటిలో ప్రయాణికులకు అత్యాధునిక సదుపాయాలు కల్పిస్తున్నారు. సాధారణ ప్రయాణికులతో పాటు పరిశ్రమలకు చెందినవ్యక్తులు, ఉత్తర బెంగాల్, సిక్కింలోని హిమాలయాలకు చేరుకునే పర్యాటకులు వందేభారత్ రైలులో ప్రయాణించనున్నారు. ఇందులో మొత్తం 16 బోగీలుంటాయి. ఇద్దరు డ్రైవర్లు ఉంటారు.

### మోడీ పర్యటనలో దీదీ అలక..

# వేదికపైకి వెళ్లని బెంగాల్ సిఎం



**కోల్‌కతా, డిసెంబరు 30:** పశ్చిమ బెంగాల్‌లో తొలి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ పట్టాలెక్కింది. హౌ్‌డా-న్యూజల్‌పయ్‌గురి మధ్య నడిచే ఈ రైలును ప్రధానమంత్రి నరేంద్రమోడీ శుక్రవారం వర్చువల్‌గా ప్రారంభించారు. అయితే ఈ కార్యక్రమానికి ముందు హౌ్‌డా రైల్వే స్టేషన్‌లో హైడ్రామా నెలకొంది. రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అసహనానికి గురై వేదికపైకి వెళ్లేందుకు నిరాకరించారు. వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభోత్సవం నిమిత్తం రైల్వే స్టేషన్‌కు వచ్చిన ప్రజల్లో కొంతమంది ఓ వర్గానికి మద్దతుగా గట్టిగా నినాదాలు చేశారు. దీంతో దీదీ అసహనానికి గురయ్యారు. రాష్ట్ర గవర్నర్ సివి ఆనంద బోస్, కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆమెకు సర్దిచెప్పేందుకు ప్రయత్నించినా అది ఫలించలేదు. వేదికపైకి వెళ్లబోనంటూ అలకబూనిన మమత కింద ప్రేక్షకుల మధ్యలో కూర్చుని కనిపించారు. ప్రధాని మాతృమూర్తి హీరాబెన్ మరణించడంతో ఆయన ఈ కార్యక్రమానికి వర్చువల్‌గా హాజరైన విషయం విదితమే. తల్లిని కోల్పోయిన బాధను దిగమింగుకుని మోడీ తిరిగి అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించిన తర్వాత ఆయన మాట్లాడుతూ బెంగాల్ రాలేకపోయినందుకు ప్రజలకు క్షమాపణలు తెలిపారు. ఈ సందర్భంగా హీరాబెన్ మృతి పట్ల మమతా బెనర్జీ విచారం వ్యక్తం చేశారు. ప్రధానికి ధైర్యం చెప్పారు.

# ఉక్రెయిన్‌పై విరుచుకుపడిన రష్యా 120 మిస్సైళ్లతో భారీ విధ్వంసం

**కీవ్, డిసెంబరు 30:** ఉక్రెయిన్‌పై మరోసారి విరుచుకుపడింది రష్యా. గంట సమయంలో 120 మిస్సైళ్లను ప్రయోగించింది. అంటే నిమిషానికి రెండు మిస్సైళ్ల చొప్పున ఉక్రెయిన్‌పై పుతిన్ సేనలు ప్రయోగించాయి. ఈ దాడుల్లో భారీ నష్టం జరిగింది. ఉక్రెయిన్‌లోని కీవ్, ఒడెసాతో పాటు లీవ్ తదితర నగరాలపై రష్యా సైన్యం భీకర దాడులు చేసింది. రష్యా దాడుల కారణంగా ఉక్రెయిన్ రాజదాని కీవ్‌లో చాలా చోట్ల కరెంట్ సరఫరా నిలిచిపోయింది. కీవ్‌లో సగం జనం కరెంట్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఖేర్సన్ నగరంపై కూడా 33 క్షిపణులను ప్రయోగించింది రష్యా. తాజా దాడులతో ఇరుదేశాల మధ్య చర్చలు జరుగుతాయన్న వార్తలకు ఫుల్‌స్టాప్ పడినట్టేనని విశ్లేషకులు భావిస్తున్నారు. తాజా దాడులకు రష్యా అధునాతన డ్రోన్లను వినియోగించినట్లు తెలుస్తోంది. రష్యా తాజా దాడుల్లో కీవ్‌లో ముగ్గురికి గాయాలయ్యాయి. 13 యేళ్ల బాలికకు కూడా క్షిపణిదాడిలో గాయాలయ్యాయి. రష్యా దాడుల్లో పరిశ్రమలతో పాటు చాలా మౌలిక వసతులకు డ్యామేజ్ జరిగినట్లు ఉక్రెయిన్ ప్రభుత్వం ప్రకటించింది. ఖర్కీవ్, ఒడెశా, ల్వీవ్, జైటోమిర్ నగరాలు క్షిపణి దాడులతో దద్దరిల్లిపోయాయి. అన్ని దిక్కుల నుంచి ఒకేసారి రష్యా క్షిపణి దాడులు చేసినట్లు ఉక్రెయిన్ ప్రకటించింది. గగనతలం నుంచి, సముద్రం నుంచి క్షిపణులను భారీ సంఖ్యలో ఆత్మాహుతి డ్రోన్లను ఈ దాడులకు వినియోగించారు. రష్యా తాజా దాడులతో ప్రజలు బంకర్లలో ఆశ్రయం తీసుకోవాలని ఉక్రెయిన్ ప్రభుత్వం ప్రకటించింది. ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను యాక్టివేట్ చేసింది ఉక్రెయిన్. మైకలోవ్‌లో ఐదు క్షిపణులను ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు కూల్చివేశారు. రష్యా మరిన్ని దాడులు చేసే అవకాశముందని ఉక్రెయిన్ రక్షణశాఖ హెచ్చరికలు జారీచేసింది.



### హిజాబ్ వ్యతిరేక ఆందోళనకారుల్లో

# 100 మందికి మరణశిక్ష

**నార్వే, డిసెంబర్ 30:** హిజాబ్ వ్యతిరేక నిరసనల్లో పాల్గొన్న 100మందికి మరణశిక్ష విధించినట్లు ఇరాన్ మానవ హక్కుల సంస్థ(ఐహెచ్ఆర్) తెలిపింది. వీరిలో ఐదుగురు మహిళలు కూడా ఉన్నారని పేర్కొంది. మరణశిక్ష భయాన్ని ఎదుర్కొంటున్నవారి సంఖ్య మరింత ఎక్కువగా ఉండే అవకాశముందంటూ ఆందోళన వ్యక్తం చేసింది. అలాంటి హెచ్చరికలు ఎదుర్కొంటున్నవారి కుటుంబసభ్యులు నోరెత్తకుండా అధికారులు కఠిన ఆంక్షలు అమలు చేస్తున్నారని పేర్కొంది. నార్వే కేంద్రంగా పని చేస్తున్న ఐహెచ్ఆర్ విడుదల చేసిన నివేదిక ప్రకారం మరణశిక్ష బాధితులు తమ సొంత న్యాయవాదిని నియమించుకునేందుకు, న్యాయ విచారణకు అవకాశం కూడా లేకుండా చేశారు. నేరం చేశామని బాధితుల చేత ఒప్పించేందుకు చిత్రహింసలకు గురి చేస్తున్నారు. ఇటీవల మొహ్‌సెన్ షేకరీ, మజిద్రెజా రహ్నావార్డ్ అనే ఇద్దరు పురుషులను ఉరితీశారు. వీరు దైవానికి వ్యతిరేకంగా శత్రుత్వంతో వ్యవహరించారని, జాతీయ భద్రతకు విఘాతం కలిగించారని ఆరోపిస్తూ మరణశిక్ష అమలు చేశారు.
వీరి ఉరిశిక్షను ఆందోళనకారులు తీవ్రంగా ఖండించారు. అలాంటి బాధితులను కలిసి మాట్లాడే అవకాశం కల్పించాలని మానవ హక్కుల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# ఆంగ్‌శాన్ సూకీకి మరో ఏడేళ్లు జైలుశిక్ష

### ఖరారు చేసిన సైనిక కోర్టు



**నేపీథా, డిసెంబర్ 30:** మయన్మార్ ప్రజాస్వామ్య ఉద్యమ నాయకురాలు ఆంగ్‌సాన్ సూకీకి ఆ దేశ సైనిక కోర్టు మరో ఏడేళ్ల జైలుశిక్ష విధించింది. ఆమెపై శుక్రవారం ముగిసిన అవినీతి కేసులో ఐదు నేరారోపణలు ఉన్నాయి. ఆమెపై నమోదైన చివరి క్రిమినల్ కేసు ఇదేనని తెలుస్తోంది. గతంలో ఆమెపై ఏడు అవినీతి కేసుల్లో ఇచ్చిన తీర్పుల ప్రకారం ఇప్పటికే 26 ఏళ్ల జైలుశిక్షను సైనిక కోర్టు ఖరారు చేసింది. తాజా తీర్పుతో ఆమె మొత్తం 33 ఏళ్లపాటు జైలుశిక్ష అనుభవించాలి. ఆమె నేతృత్వంలోని రాజకీయ పార్టీ గత ఎన్నికల్లో విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగా..2021 ఫిబ్రవరిలో సైన్యం ఆ ప్రభుత్వాన్ని కూల్చివేసి, సూకీని జైలుపాలు చేసింది. సైనిక ప్రభుత్వం అధికారం చేజిక్కించుకున్ననాటి నుంచి ఆమెపై పలు క్రిమినల్ కేసుల్లో విచారణలు జరిగాయి. తాజా విచారణలో ఆమెపై ఐదు నేరారోపణలు చేశారు. చట్టవిరుద్ధంగా వాకీటాకీలు దిగుమతి చేసుకున్నారని, కొవిడ్ ఆంక్షల్ని ఉల్లంఘించారని, అధికార రహస్యాల చట్టాన్ని ఉల్లంఘించారని, దేశద్రోహానికి పాల్పడ్డారని, హెలికాప్టర్ కొనుగోలు చేశారని సైనిక కోర్టు నిర్ధారించింది.

# కొత్తయేడాది జనవరి మొత్తం జి20 సదస్సుల నిర్వహణ పదినగరాల్లో అంతర్జాతీయ సదస్సులకు ఏర్పాట్లు

**న్యూఢిల్లీ, డిసెంబరు 30:** జి20 కూటమి సమావేశాలు ఏడాది పొడవునా నిర్వహించేందుకు భారత్ చేస్తున్న కృషిలోభాగంగానే జి20కి అధ్యక్షస్థానంలో కొత్త సంవత్సరం జనవరి మొత్తం వివిధ కార్యక్రమాలు నిర్వహించేందుకు కేంద్రం నిర్ణయించింది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఈకార్యక్రమాలు, కార్యగోష్ఠులు నిర్వహించేందుకు నిర్ణయించింది. మరికొన్ని వర్చువల్ సమావేశాలు కూడా ఉంటాయి. విభిన్న రంగాలకు సంబంధించి దేశంలోని విభిన్న ప్రాంతాల్లో ఈకార్యక్రమాలు జరుగుతాయి. కోల్‌కత్తానగరంలో మొట్టమొదటి అంతర్జాతీయ సమావేశం నిర్వహిస్తారు. ఆర్థిక సమిళిత భాగస్వామ్యంపై జనవరి 9, 11 తేదీల్లో కోల్‌కత్తాలో సదస్సు జరుగుతుంది. అలాగే ఆరోగ్యవిభాగానికి సంబంధించి తిరువనంతపురంలోను, చెన్నైలో విద్యారంగంపైనా సదస్సులు జరుగుతాయి. గువాహతిలో సుస్థిర ఆర్థికవ్యవస్థపై అభిప్రాయాలుకోరుతూ సదస్సు జరుగుతుంది. ఇక ఛండీఘర్‌లో అయితే ఆర్థిక పునర్నిర్మాణ కార్యక్రమాలపై సమావేశం నిర్వహిస్తారు. ఇందుకు సంబంధించి ప్రతినిధిబృందాలకు భద్రతాపూర్వకమైన ఏర్పాట్లు, వసతి వేదిక వంటివి చకచకా ఎంపిక చేస్తున్నారు. ఇండోనేసియా తరహాలో కాకుండా భారత్‌లో నిర్వహించే జి20 కార్యక్రమాలు కేంద్రీకృత వ్యవస్థలో నిర్వహిస్తారు. సమావేశాలు, సదస్సుల సందర్భంగా విదేశీ ప్రతినిధులు దేశంలోని విభిన్న ప్రాంతాలు కూడా పర్యటిస్తారు. ఈ పర్యటనలు కూడా భారత పర్యాటక రంగం వృద్ధికి దోహదం చేస్తాయని అంచనా. జనవరి నెలలో 17,18 తేదీల్లో డిజిటల్ ఆర్థిక వ్యవస్థపై వర్చువల్ సమావేశాలు నిర్వహిస్తారు. ఈ సదస్సులోనే అత్య ధికసంఖ్యలో ప్రతినిధులు పాల్గొం టారని అంచనా. ప్రత్యక్ష సదస్సులు దేశంలోని కోల్‌కత్తా, పూనె, తిరువ నంతపురం, భోపాల్, గాంధీనగర్, గువాహతి, హైదరాబాద్, పుదుచ్చేరి, చండీఘర్, చెన్నై నగరంల్లో జరుగుతాయి. ప్రత్యేకంగా నియమించిన చెఫ్‌లు వండే విభిన్న రుచులను కూడా విదేశీ అతిథులు ఆస్వాదించేవిధంగా వారికి అందుబాటులో ఉంచుతారని కేంద్రం ప్రకటన విడుదలచేసింది. ఈ వేదికలు, కేంద్రాలను భద్రతాపరమైన సమస్యల కారణంగా అత్యంత గోప్యంగా ఉంచుతున్నారు.




# గురువాయూర్ ఆలయ ఆస్తుల విలువలు అంచనా కష్టమే!

**తిరువనంతపురం, డిసెంబరు 30:** దేశంలో ఏ ఆలయానికి అత్యధిక ఆస్తులు ఉన్నాయన్న చర్చకు వస్తే వెంటనే గుర్తుకు వచ్చేది కేరళలోని అనంతపద్మనాభ స్వామి ఆలయం. అలాగే ఎన్నో ఆలయాలు అధిక ఆదాయాలను కలిగి ఉన్నాయి. తాజాగా కేరళలోని మరో ఆలయ ఆస్తుల విలువ అందరిని ఆకర్షిస్తోంది. వివిధ ఆలయాలకు భక్తులు ఇచ్చిన ఆస్తుల విలువ చాలా దేవాలయాలకు అధికంగా ఉంటుంది. సాధారణంగా ఎక్కువ ఆదాయం వచ్చే ఆలయం ఏమిటంటే చాలా మంది వెంటనే చెప్పేది తిరుమల వెంకన్న. ఇదే సమయంలో అధిక ఆస్తులు గల చిన్న ఆలయాలు ఎన్నో ఉన్నాయి. ప్రస్తుతం ఇదే జాబితాలో కేరళలోని త్రిసూర్ జిల్లాలోని ప్రముఖ గురువాయూర్ శ్రీకృష్ణ ఆలయానికి సైతం వందల కోట్ల ఆస్తులు ఉన్నట్లు వెల్లడయింది. ఆర్టీఐ ద్వారా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. గురువాయూర్ శ్రీకృష్ణ ఆలయానికి వివిధ బ్యాంకుల్లో రూ.1,737 కోట్ల నగదు డిపాజిట్లు, 271 ఎకరాల భూములు ఉన్నట్లు ఎం.కె.హరిదాస్ అనే భక్తుడు దాఖలు చేసిన సమాచార హక్కు చట్టం దరఖాస్తుకు అధికారులు సమాధానం ఇచ్చారు. భద్రతా కారణాల రీత్యా స్వామివారికి భక్తులు సమర్పించిన కానుకలు, బంగారం, వెండి, తదితర ఆభరణాల వివరాలు, భూముల విలువలను అధికారులు వెల్లడించ లేదు.



శతాబ్దాల చరిత్ర కలిగిన గురు వాయూర్‌లో శ్రీమహా విష్ణువు శ్రీకృష్ణుడిగా పూజలు అందు కుంటున్నాడ. దేశం నలుమూలల నుంచి భక్తులు ఈ ఆలయానికి భారీగా తరలివస్తుంటారు. ఆర్టిఐ ద్వారా వెల్లడించిన వివరాల ప్రకారం ఆలయానికి 271.0506 ఎకరాల భూమి ఉంది. ఈ భూమి విలువను మాత్రం వెల్లడించలేదు. వివిధ బ్యాంకుల్లో రూ.1,737,04, 90, 961 నగదు ఉంది. అయితే పినరయి విజయన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత 2016 నుంచి కేరళ ప్రభుత్వం నుంచి ఆలయానికి ఆర్థిక సాయం అందడం లేదని పేర్కొంది. ఈ విషయంలో హైకోర్టు ఆదేశించినప్పటికీ 2018,19 వరదల తరువాత ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించిన 10 కోట్ల రూపాయలను దేవస్థానం ఇంకా స్వీకరించలేదని స్పష్టం చేసింది. మరోవైపు ఆలయ అభివృద్ధి, భక్తుల సంక్షేమం విషయంలో దేవస్థానం నిరంతరం నిర్లక్ష్యం వహించడం వల్ల ఈ వివరాలను ఆర్టీఐ ద్వారా కోరాల్సి వచ్చిందని హరిదాస్ తెలిపారు. దేవాలయంలో భారీ బ్యాంకు డిపాజిట్లు, ఇతర ఆస్తులు ఉన్నాయని, ఇప్పటికీ గురువాయూర్ ఆలయ అభివృద్ధికి, భక్తులకు ప్రభుత్వం ఏమి చేయడం లేదని హరిదాస్ పేర్కొన్నారు. ఆలయం సమీపంలో యాజమాన్యం ఆసుపత్రి నడుపుతోందని, కానీ దాని పరిస్థితి, నిర్వహణ దయనీయంగా ఉందని ఆరోపించారు. ప్రసాదం పంపిణీ విషయంలో దేవస్థానం పై హరిదాస్ విమర్శలు చేశారు. రోజువారీ కైంకర్యాలు, నివేదనలకు అవసరమైన పూల కోసం తోటను పెంచడానికి కూడా విముఖత వ్యక్తం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

### డిఎంకె ఎంపి హత్య


# కుటుంబసభ్యుల పనే!

**చెన్నై,డిసెంబరు 30:** డిఎంకె ఎంపి మస్తాన్ మరణం హత్యవల్ల జరిగిందేనని తమిళనాడు పోలీసులు నిజాలు రాబట్టారు. పదిరోజుల తర్వాత డిఎంకె ఎంపి మృతికి సంబంధించిన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈనెల 22వ తేదీ మస్తాన్ త్రిచీకి వెళుతుండగా ఆయనకు ఛాతిలో నొప్పి వచ్చిందని, సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రికి హుటా హుటిన వెళ్లి చికిత్సకు చేరాడని పోలీసులు గుర్తించారు. కాంచీపురం ఆసుపత్రిలో చికిత్సకు చేరిన వెంటనే ఆతడు చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆయన మరణించిన వెనువెంటనే ఆతని కుమారుడు పలు అనుమానాలు వ్యక్తంచేస్తూ గుడువంచేరి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేసారు. అనుమానాస్పద మృతి కింద కేసును రిజిస్టరుచేసి పోస్టుమార్టం కూడా నిర్వహించినపోలీసులు ఈకేసుకు సంబంధించిన క్లూ రాబట్టారు. పోస్టుమార్టం నివేదికలో మృతదేహంపై గాయాలు ఉన్నట్లు గుర్తించారు. మస్తాన్‌కు ఆయన కుటుంబసభ్యులతో కొన్ని ఆర్థికపరమైన సమస్యలున్నాయి. దీనితో వారంతా కలిసి ఆతనితో ఘర్షణకు దిగి దాడిచేయడంవల్లనే చనిపోయినట్లు తేలింది. ఆతని కుటుంబసభ్యులు వరుసకు అల్లుడు అయ్యే వ్యక్తి మరికొందరు మస్తాన్‌ను సొమ్ములు డిమాండ్‌చేస్తూ హింసించారని కొన్నేళ్లక్రితం మస్తాన్‌కు ఇచ్చిన సొమ్ము ఇవ్వాల్సిందేనంటూ వారు ఘర్షణపడి దాడిచేసారు. దీనితో వారు కొట్టిన దెబ్బలకు మస్తాన్ స్పృహకోల్పోయినట్లు పోలీసులు తెలిపారు. వెనువెంటనే ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు సీనియర్ పోలీస్ అధికారి తెలిపారు. అంతేకాకుండా మస్తాన్‌ను పీకపిసికి చంపి ఉంటారని కూడా పోలీసులు అనుమానించారు. ఈకేసులో స్థానిక పోలీసులు ఇమ్రాన్, సుల్తాన్, నసీర్, తౌఫీక్, డ్రైవర్ లోకేష్‌లను అరెస్టు చేసారు. దర్యాప్తులో మస్తాన్‌డ్రైవర్ కొంత నాటకం ఆడినట్లు తెలుస్తోంది. మస్తాన్‌కు ఛాతిలోనిఛప్పి వచ్చిందని డ్రైవర్‌లోకేష్ బుకాయించినట్లు తేలింది. తనకుమారుడి పెళ్లి ఆహ్వానాలు పంపిణీచేసిన తర్వాత చెన్నైనుంచి మస్తాన్ తిరుగు ప్రయాణం అయ్యాడు. పార్టీలో క్షేత్రస్థాయినుంచి అంచలంచెలుగా ఎదిగి ఎంపిస్థాయికి వచ్చిన వ్యక్తి మస్తాన్ అని ముఖ్యమంత్రి స్టాలిన్ సంతాపం ప్రకటించారు. డిఎంకె మైనార్టీ విభాగంలో మస్తాన్ మంచి పనితీరు చూపించారని ఇఫ్తార్ విందులు ఏర్పాటుచేసి అందరికీ మరింత చేరువయ్యారని అన్నారు.



# ఇజ్రాయెల్ ప్రధానిగా మళ్లీ నెతన్యాహు

**జెరూసలేం, డిసెంబరు 30:** ఇజ్రాయిల్ ప్రధానిగా మరోసారి బెంజమిన్ నెతన్యాహు ప్రమాణ స్వీకారం చేశారు. గురువారం దేశ పార్లమెంటులో నిర్వహించిన ఓటింగ్‌లో ఆయన పార్టీకే మెజారిటీ రావడంతో మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు జరిగిన ఓటింగ్‌లో 20 సభ్యులలో 63 మంది మద్దతు ఆయనకు లభించింది. దీంతో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నెతన్యాహు కొద్దిసేపటికే ప్రమాణ స్వీకారం చేశారు. పలు మిత్ర పక్ష పార్టీలతో కూటమిగా ఏర్పడి ఆయన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం విశేషం. ఇప్పటికే నెతన్యాహు అత్యధిక కాలం ప్రధానిగా బాధ్యతలు నిర్వహించిన వ్యక్తిగా ఉన్నారు. 'దేశం అంతం, ప్రజాస్వామ్యం గురించి ప్రతిపక్షాల నిరంతర కేకలు నేను వింటున్నాను' అని ప్రమాణ స్వీకానికి ముందు పార్లమెంటులో పోడియం వద్ద ఆయన అన్నారు. ఆయన ప్రసంగానికి విపక్షాలు పదేపదే అంతరాయం కలిగించాయి.



# రికవరీలు మెరుగవుతున్నా తప్పని కొత్తకేసులు

### 66.42కోట్లకుపెరిగిన వైరస్ బాధితులు

### 66.94 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, డిసెంబరు 30:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్నదేశాల్లో వ్యాక్సిన్ సక్రమంగా అందకపోవడంతో మరింతగా ప్రజలు సమస్యలెదుర్కొంటున్నారు. ప్రపంచ వ్యాప్తంగా శుక్రవారం నాటికి 66.42 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.94 లక్షలమందిచనిపోయారు. మరో 40,252 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 63.61 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.13 కోట్లమంది ఇప్పటికీ వ్యాక్సిన్ అందక సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో 24.28 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.80 లక్షలమందిచనిపోయారు. మరో 7553 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.69 కోట్లమందికిపైగా నమోదుకాగా మరో 390 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.13 కోట్లమందికిపైగా కరోనాబాధితులుంటే వారిలో 15.78 లక్షలమందిచనిపోయారు. మరో 9668 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 11.61 కోట్లకుపైగా నమోదుకాగా మరో 36.17 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.68 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.12 లక్షలమంది చనిపోయారు.
మరో 11,671 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.34కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.19 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.68 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.41 లక్షలమందిచనిపోయారు. మరో 10,341 మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 6.43కోట్లవరకూ ఉన్నాయి. మరో 11.99 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తంకరోనా బాధితులు 1.27 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2.58 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,43,781 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.36 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 23,363 మందిచనిపోయారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 243, మృతి ఒక్కరు దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,78,158

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్ 30:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 243 కేసులు నమోదయ్యాయి. మృతి ఒక్కరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,78,158కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,43,850 మంది కోలుకోగా 3552మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,699కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,615కి చేరగా, 79,88,030మంది వరకు కోలుకున్నారు. 1,48,417మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,28,304కి చేరింది. అందులో 67,55,360మంది కోలుకున్నారు. 71,552మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,949కి చేరింది. అందులో 40,30,335మంది కోలుకున్నారు. 40,307మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,401కి చేరింది. అందులో 35,56.284 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# గుజరాత్‌లో నెలకు 45 మంది మహిళలపై లైంగిక దాడి

### లోక్‌సభలో హోంశాఖ నివేదిక

**అహ్మదాబాద్, డిసెంబరు 30:** మహిళల భద్రతకు గుజరాత్ స్వర్గధామం లాంటిదని భారతీయ జనతాపార్టీ నాయకులు పదేపదే చెప్పుకుంటున్న గొప్పలకు వాస్తవాలకు పొంతన లేకుండా ఉంది. ప్రతినెలలోను కనీసం 45 మంది మహిళలు అత్యాచారాలకు గురవుతున్నట్లు కేంద్ర హోంశాఖ లోక్‌సభలోనే వెల్లడించింది. అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా భద్రతకు గుజరాత్‌లో అత్యధికప్రాధాన్యం ఉందని కూడా ప్రచారం నిర్వహించారు. ప్రతినెలలోను ఆరుగురు మహిళలు యాసిడ్‌దాడులకు గురవుతున్నారని, ప్రతి ఏటా 260 మంది మహిళలు హత్యలకు గురవుతున్నారని, ప్రతినెలలోను 45 మంది మహిళలు అత్యాచారానికి గురవుతున్నట్లు హోంశాఖ వివరించింది. కేంద్ర హోంశాఖ లోక్‌సభలో చెప్పిన గణాంకాల ప్రకారం చూస్తే గుజరాత్‌లో 2018 నుంచి 2021 మధ్యకాలంలో మొత్తం 2156 మంది మహిళలు అత్యాచారాలకు గురయినట్లు తెలిపింది. సగటున 550 కేసులు మహిళలపై అత్యాచారాలకేసులు నమోదవుతున్నాయి. మహిళలపై దాడులు కూడా రాష్ట్రంలో పెరుగుతున్నట్లు హోంశాఖ వివరించింది. సుమారు 3762 మంది మహిళలపై గడచిన నాలుగేళ్లలో దాడులుపెరిగినట్లు తేలింది. ప్రతినెలలోను సగటున వంద మంది మహిళలు దాడులకు గురవుతున్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం మహిళలపై యాసిడ్ దాడులు అత్యంత తక్కువగానే ఉన్నాయని సమర్థించింది. అయితే హోంశాఖ నివేదికప్రకారంచూస్తే 2018నుంచి 2021 కాలంలో 22 కేసులు నమోదయ్యాయి. యాసిడ్ పోసిన కేసులు ప్రతి ఏటా గుజరాత్‌లో సగటున ఆరుకేసులు నమోదవుతున్నాయి.

# మంత్రులు, ఐఎఎస్‌లు గ్రామాల్లో బస క్షేత్రస్థాయి నివేదికలు కోరిన సిఎం పుష్కరసింగ్‌ధామి

**డెహ్రాడూన్, డిసెంబరు 30:** కొత్తసంవత్సరంలో ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి అత్యధికప్రాధాన్యత నిస్తూఎన్నికైన ప్రజాప్రతినిదులుసైతం గ్రామాల్లో బసచేసి వారి సమస్యలు తెలుసుకోవాలని ఉత్తరాఖండ్ సిఎం పుష్కరసింగ్ ధామి ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేసారు. మంత్రులు, ఐఎఎస్ అధికారులు ఇందుకు సంబంధించి క్షేత్రస్థాయి వాస్తవాలు తనకు కావాలని నివేదికలివ్వాలనికోరారు. మంత్రులు, ప్రధాన కార్యదర్శి, వివిధశాఖల కార్యర్శులు, ఇన్‌ఛార్జిలు అందరికీ లేఖలురాసారు. క్షేత్రస్థాయి వాస్తవాలు కావాలని పుష్కరసింగ్ వారికి సూచించారు. గ్రామాల్లో పర్యటించాలని, రాత్రివేళల్లో గ్రామీణ ప్రాంతాల పరిస్థితులు, ప్రజల సమస్యలు, ప్రజల నాడి తనకు అవసరమని వారు కోరారు. నాలుగు రోజులనుంచి అధికారులు తమపరిధిలోని గ్రామాల్లో పర్యటన చేస్తున్నారు. చంపావత్, పితోర్‌ఘర్‌లను సందర్శించిన వ్యవసాయశాఖ కార్యదర్శి పురుషోత్తమ్ ఎక్కువశాతం వన్యమృగాలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు.

### 73 లక్షల డాలర్ల అక్రమార్జన

# అమెరికాలో భారతీయ ఐటి నిపుణుడి పట్టివేత

**న్యూయార్క్, డిసెంబర్ 30:** భారతీయ ఐటి నిపుణుడైన బరమ శివన్నారాయణ(48) ఓ కంపెనీకి చెందిన విశ్వసనీయ సమాచారాన్ని లీక్ చేయడం ద్వారా 73 లక్షల డాలర్లు అక్రమంగా సంపాదించినట్లు నిర్ధారణ అయింది. దాంతో, ఆయనకు 25 సంవత్సరాల జైలుశిక్ష పడవచ్చునని న్యాయ నిపుణులు తెలిపారు. శివన్నారాయణ కాలిఫోర్నియా రాష్ట్రంలోని సిలికాన్ వ్యాలీలో పలు ఐటి కంపెనీల్లో పని చేశారు. ఆ తర్వాత పాలో ఆల్టో నెట్‌వర్క్స్ అనే కంపెనీకి కాంట్రాక్టర్‌గా వ్యవహరించారు. ఆ సమయంలో ఆ కంపెనీలో ఐటి విభాగంలో పనిచేసే ఓ ఉద్యోగితో శివ న్నారాయణకు స్నేహం ఏర్పడింది. అతడి ద్వారా కంపెనీ త్రైమాసిక ఆర్థిక ఫలితాలను అందరికన్నా ముందే సంపాదించేవాడు. ముందే స్టాక్ మార్కెట్‌లో షేర్లు కొనుగోలు చేసేవాడు. 2016 అక్టోబర్ నుంచి 2017 సెప్టెంబర్ వరకు శివన్నారాయణకు తమ కంపెనీ ఆర్థిక సమాచారాన్ని అందించేవాడినని అంగీకరించాడు. సమాచారాన్ని వినియోగించుకొని స్టాక్ మార్కెట్‌లో అక్రమార్జనకు పాల్పడ్డట్లు ఆధారాలు లభించాయి.

# దుబ్బాక అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తాం

- ధరలు పెంచడం మినహా బిజెపి చేసిన ఓ మంచి పని చెప్పండి.
- వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు



సమావేశంలో మాట్లాతున్న మంత్రి హరీశ్‌రావు

**దుబ్బాక, డిసెంబరు 30, ప్రభాతవార్త:** దుబ్బాకలో మన బిఆర్ఎస్ ఎమ్మెల్యే లేకున్నా ఆ నియోజవర్గంపై సిఎం కేసి ఆర్‌కు ఎనలేని ప్రేమని ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం దుబ్బాకలో మార్కెట్ కమిటీ పాలకవర్గం అభినందన సభకు హాజరై పాలకవర్గం లోని ఛైర్మన్ చింతల జ్యోతికృష్ణ, వైస్ ఛైర్మన్ చెక్కపల్లి పద్మయ్య, డైరెక్టర్లను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, సింగి రెడ్డి నిరంజన్‌రెడ్డి, పువ్వాడ అజయ్, ఆర్టీసి ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఎంపి కొత్త ప్రభాకర్, ఎమ్మెల్యే రఘునందన్ రావు, ఎమ్మెల్సీలు బండ ప్రకాష్, ఫారుఖ్ హుస్సేన్, యాదవరెడ్డి, గిడ్డంగుల ఛైర్మన్ సాయిచందు, జడ్పి ఛైర్పర్సన్ రోజశర్మ హాజరై మాట్లాడారు.

మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ సిఎం కేసిఆర్‌కు మన దుబ్బాక మీద ఉన్న ప్రేమకు నిదర్శనం వంద పడకల ఆస్పత్రి, బస్టాండ్, డబుల్ బెడ్‌రూం ఇండ్లు అలాగే చాలా అభివృద్ధి పనులను చేశాడని చెప్పక తప్పదన్నారు. దుబ్బాకలో ఎమ్మెల్యే బిజెపి కావచ్చు, కానీ ప్రజలు మన వారనేది సీఎం కేసీఆర్‌కి ముఖ్య మన్నారు. దుబ్బాకకు అందం పెరిగే విధంగా ఇవాళ బస్టాండ్ నూతన హంగులతో నిర్మించిన బస్టాండ్‌ని ప్రారంభించుకోవాడం జరిగిందన్నారు. దుబ్బాకలో రెండు పడకల ఇండ్లు కట్టడంలో దివంగత ఎమ్మెల్యే రామలింగారెడ్డి కృషి మరువలేనిదన్నారు. దుబ్బాకలో బస్టాండ్ నుండి తిరుపతి బస్సు కోసం కష్టపడింది ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి అయితే కొబ్బరి కాయలు కొట్టేందుకు వచ్చింది ఇంకోకరన్నారు. ఓట్ల కోసం బిజెపి గోవుని, గుడిని, మతాన్ని, సైనికులను వాడుకుంటూ, పార్టీల ఎమ్మెల్యేను కొనుగోలు చెయడం, పార్టీలను చీల్చడం వంటివి బిజెపి తోనే సాధ్యమన్నారు. బిజెపి చేసి ఒక మంచి పని చెప్పండి ధరలు పెంచడం తప్ప. జన్‌ధన్ యోజన ద్వారా డబ్బులు ఖాతలో జమచేస్తామని చెప్పి ఇంత వరకు ఒక్క రూపాయి కూడ పేదల ఖాతలో జమచేయాలేదన్నారు. కోట్ల కొలువులు ఎక్కడని అడి గారు. బిజెపి ప్రభుత్వం పాలనలో ఉన్న ఉద్యోగం ఊడగొట్టి ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడం తప్ప చేసింది ఏమి లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలోనైన బిజెపి అందిస్తుందా అని ప్రశ్నించారు. ఎప్పుడు ఎన్నికలు విచ్చనా దుబ్బాకలో ఎగిరే జెండా గులాబీ జెండా అన్నారు. దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లప్పుడు కృషి చేస్తామన్నారు.

**రెండు నియోజకవర్గాల భారం హరీశ్‌రావుదే: మంత్రి నిరంజన్ రెడ్డి**

దుబ్బాక, సిద్దిపేట రెండు నియోజకవర్గాల భారాన్ని మంత్రి హరీశ్‌రావు మోస్తున్నారని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. త్రాగునీరు కోసం అష్టకష్టాలు పడిన సిద్దిపేట, దుబ్బాక ప్రాంతం నేడు రివర్స్ అయిందన్నారు. దుబ్బాక చేజారిన ఎమ్మెల్యే పదవి వచ్చే ఎన్నికల్లో నాలుగు రెట్లు ఎక్కువగా ఉంటుందని నమ్ముతున్నానని ఆశాభావం వ్యక్త చేశారు. తెలంగాణలో బిజెపి ప్రయోగాలు ఇక సాగవు. దేశం బిత్తర పోయే విధంగా తెలంగాణలో వ్యవసాయం వృద్ధి చేందిందన్నారు. మూడు సంవత్సరాల్లో 45 లక్షల ఎకరాలను సాగు నీరు అందించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వంది అన్నారు. గతంలో కూడవెల్లి వాగులో దుమ్ము కనిపించేది ఇవాళ 24 గంటల పాటు కూడవెల్లి వాగు పారుతుందన్నారు. రాబోయే రోజుల్లో వ్యవసాయ పరిశ్రమలు తెచ్చి లక్షల మందికి ఉపాధి కల్పిస్తామన్నారు. కరోనా సమయంలో సైతం రైతులకు రైతు బంధు ఆపకుండా డబ్బులు ఖాతాలో జమచెయ్యడం జరిగిందన్నారు. మళ్లీ మరోసారి తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాడుతుందన్నారు.

**దుబ్బాకలో ఉప ఎన్నికలో ఓటమి దురదృష్టకరం: ఆర్టీసి ఛైర్మన్ బాజిరెడ్డి**

బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ హరీశ్‌రావు లాంటి మంచి వ్యక్తి ఉండగా దుబ్బాకలో ఉప ఎన్నికల్లో ఓడిపోవడం దురదృష్టకరం అన్నారు. బస్టాండ్ నిర్మాణానికి మంత్రి హరీశ్‌రావు, ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డిల కృషి ఉంటే, ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే రఘునంధన్ రావు ముందుండడం ఆశ్చర్యం అన్నారు. కేసిఆర్ దేశానికి పిఎం అయితే దేశం మొత్తం తెలంగాణ మాదిరిగా అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో ఛైర్మన్ గన్నె వనితభూంరెడ్డి, ఎంపి పిలు, జడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపిటిసిలు, పిఏసిఎస్ ఛైర్మన్లు, రాష్ట్ర నాయకులు భూం పల్లి మనోహర్ రావు, సోలిపేట సతీష్‌రెడ్డి, మజీద్ కమిటీ అధ్యక్షుడు ఎండి ఖాలీల్, బక్కి వెంకటయ్య, నాయకులు పాల్గొన్నారు.

## మద్యం అమ్మకాల్లో రికార్డ్

సర్కార్‌కు ఈ యేడాది రూ.34వేల కోట్ల ఆదాయం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 30:** తెలంగాణ సర్కార్‌కు మద్యంపై ఆదాయం భారీగా వచ్చింది. ఈ ఏడాది మద్యంపై రూ.34వేల కోట్ల ఆదాయం వచ్చింది. జనవరి 1 నుంచి డిసెంబర్ 30 వరకు రూ.34వేల కోట్ల అమ్మకాలు జరిగినట్లు తెలిపింది. ఇక మద్యం అమ్మకాల్లో రంగారెడ్డి జిల్లా టాప్‌లో ఉంది. రెండో ప్లేస్‌లో హైదరాబాద్ ఉండగా మూడో ప్లేస్‌లో నల్లగొండ జిల్లా ఉంది. రాష్ట్ర ఖజానాకు లిక్కర్ ద్వారా వస్తున్న డబ్బే ప్రధాన ఆదాయ వనరుగా మారింది. దీంతో మద్యం అమ్మకాలు ఏటేటా రికార్డులు బ్రేక్ చేస్తున్నాయి. తెలంగాణ వచ్చిన కొత్తలో 2014లో మద్యం అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం అంతంత మాత్రంగానే ఉండేది. తర్వాతి నుంచి లిక్కర్ ఆదాయం నాలుగు రెట్లు పెరిగింది. 2014-15లో రూ.10.88వేల కోట్లు రాగా, 2018-19లో ఇది రూ.20.85వేల కోట్లకు పెరిగింది. అంటే ఐదేండ్లలో డబుల్ అయింది. 2020-21లో లిక్కర్ ఆదాయం రూ.27.28 వేల కోట్లకు చేరుకుంది. ఈసారి ఏకంగా రూ.34వేల కోట్లకు వచ్చింది. 2021-22 సగటున నెలకు రూ.2,500 కోట్ల చొప్పున ఆదాయం వస్తే... ఈ ఏడాది సగటున రూ.3వేల కోట్లు సమకూరుతున్నది. కిందటేడాది ఏప్రిల్ 1వ తేదీ నుంచి డిసెంబర్ 24వ తేదీ వరకు రూ.21,763 కోట్ల విలువైన మద్యాన్ని సరఫరా చేశారు. ఇందులో రూ.2.65 కోట్ల ఇండియన్ మేడ్ లిక్కర్(ఐఎంఎల్) కేసులు, 2.36 కోట్ల బీరు కేసులు ఉన్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి డిసెంబర్ 24 వరకు రూ.25.147 కోట్ల మద్యం సరఫరా కాగా, ఇందులో 2.52 కోట్ల ఐఎంఎల్ కేసులు, 3.48 కోట్ల బీరు కేసులు ఉన్నాయి. గత ఏడాదితో పోలిస్తే ఈసారి కోటీ 12 లక్షల బీర్ కేసులు ఎక్కువగా అమ్ముడు పోయాయి.



మహాసహస్రావధాని గరికపాటి నరసింహారావును సత్కరిస్తున్న దృశ్యం

## పద్మశ్రీ గరికపాటి నరసింహారావుకు 'ధార్మిక వరేణ్య' ప్రదానం

వైభవంగా గురుసత్కారం

**హైదరాబాద్ (సైఫాబాద్), డిసెంబరు 30, ప్రభాతవార్త:** దర్శనమ్ అష్టాదశ వార్షికోత్సవం శుక్రవారం సాయంత్రం రవీంద్రభారతిలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మహాసహస్రావధాని, పద్మశ్రీ డా.గరికపాటి నరసింహారావుకు గురుసత్కారం వైభవంగా జరిగింది. అంతకుముందు ఆయనను రవీంద్రభారతి గేటు దగ్గర నుంచి పల్లకిలో హాల్‌వరకు ఊరేగించారు. పూలతో ముం చేత్తారు. అనంతరం రవీంద్రభారతిలో ముఖ్యఅతిథులు జీవనసాఫల్య పురస్కారాన్ని 'ధార్మిక వరేణ్య' బిరుదును ప్రదానం చేస్తూ స్వర్ణకంకణంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డా.ఇ.వి.వేణుగోపాల్, ప్రభుత్వ సలహాదారు డా.కె.వి. రమణాచారి, రిటైర్డ్ ఐఎఎస్ అధికారులు ఐవైఆర్ కృష్ణారావు, ఎల్‌వి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గరికపాటి నరసింహారావు సమాజం, సనాతన ధర్మపరి రక్షణ కోసం అహర్నిషలు కృషి చేస్తున్నారని చెప్పారు. ధర్మాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని, ధర్మాన్ని కాపాడితే ఆది మనల్ని కాపాడుతుందన్నారు. ధర్మ రక్షణ కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో భగవద్గీత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎల్.వి. గంగాధరశాస్త్రి, ప్రముఖ వ్యక్తిత్వవికాస నిపుణుడు ఆకెళ్ల రాఘవేంద్ర, బిజెపి మహిళా మోర్చా అధ్య క్షురాలు గీతామూర్తి, దర్శనమ్ పత్రిక సంపాదకుడు మురుమాముల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. సభ ప్రారంభానికి ముందు సాంస్కృతిక, సాహిత్య, నృత్య ఖరగ్‌పూర్ ఐఐటి విద్యార్థి సాహిత్ అష్టావధని డా.చింతలపాటి శాలపాణి బృందంచే శ్రీకృష్ణరాయబారం పౌరాణిక నాటక ప్రదర్శన జరిగింది. డా.రమాప్రభ ఎర్రమిల్లి బృందంచే గురుస్మరణం, పెండ్యాల నృత్యభారతి బృందంచే ప్రదర్శించిన స్వాగత నృత్యాలు ప్రేక్షకులను అకట్టుకున్నాయి. పలువురు ధార్మిక, సాహితీవేత్తలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పిఎఫ్ఐ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసిన ఎన్ఐఎ

**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పిఎఫ్ఐ) గత ఏడాది కేరళ సహా దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాలలో విధ్వంసాలకు, హత్యలకు, కుట్రలకు పాల్పడడం తెలిసిందే. ఇందులో తెలుగు రాష్ట్రాలలో కూడా ఈ సంస్థ కుట్రలకు పాల్పడడం విదితమే. తెలంగాణలోని నిజామాబాద్ కేంద్రంగా స్వీయ రక్షణ కోసం యువతకు మార్షల్ ఆర్ట్స్ సహా పలు విద్యలు నేర్పించే నెపంతో పిఎఫ్ఐ వారిని ఉగ్రవాదులుగా తీర్చిదిద్దుతున్న వైనం ఆరు నెలల క్రితం వెలుగు చూడగా దీనిపై మొదట స్థానిక పోలీసులు కేసు నమోదు చేయగా ఆ తరువాత కేసు తీవ్రత దృష్ట్యా దీనిని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) చేబ ట్టింది. నిజామాబాద్‌లో వెలుగు చూసిన పిఎఫ్ఐ కుట్ర కేసులో ఎన్ఐఎ అధికారులు శుక్రవారం నాడు నాంపల్లిలోని ఎన్ఐఎ కోర్టులో మొదటి విడత ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా పిఎఫ్ఐకి చెందిన 11 మంది ఉగ్రవాదులపై 120 (బి), 132ఎ, యుఎ (పి) 17,18, 18ఎ, 18బి, సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఇం దులో తెలంగాణ, ఎపికి చెం దిన పిఎఫ్ఐ నేతలు పలువురు వున్నారు. వీరిలో పిఎఫ్ఐ ప్రధాన నిర్వాహకుడు అబ్దుల్ ఖాదర్‌తో పాటు మరో పది మంది వున్నారు. ఒక వర్గం యువకులను రెచ్చగొట్టి ఇతర వర్గాలు నిర్వహించే పండగలు, వేడుకల సమయంలో బాంబులు వేయడం, గొడవలు చేయడం, మత ఘర్షణలు చెలరేగేలా చేయ డం వంటి కుట్రలకు పాల్పడినట్లు ఎన్ఐఎ దాఖలు చేసిన అభియోగ పత్రంలో వుంది. ఇతర వర్గాలపై, ఇతర మతాలకు చెందిన వారిని రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు చేయడం వల్ల దేశంలో మత ఘర్షణలు చెలరేగేలా చేయడం ఈ సంస్థ ఉద్దేశంగా ఎన్ఐఎ వెల్లడించింది. మొదట ఒక వర్గం యువకులను యోగా, మార్షల్ ఆర్ట్స్ కోసం భర్తీ చేసుకుని ఆనక వారిని ఉగ్రవాదులుగా తీర్చిదిద్దడమే పిఎఫ్ఐ లక్ష్యమని ఎన్ఐఎ తెలిపింది. దీంతో పాటు కత్తులు, కొడవళ్లు ఇతర మారణాయుధాలతో దాడులు చే యడం కూడా నేర్పించారని ఎన్ఐఎ తెలిపింది. ఇదే సమయంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సాహిత్యం గురించి వీరికి బాగా నూరిపోశా రని వెల్లడించింది. దక్షిణాది రా ష్ట్రాలు కేరళ, కర్నాటకలో ఈ సంస్థ పెద్ద ఎత్తున విధ్వంసాలు చేయడంతో పాటు తమను వ్యతిరేకించిన అనేక మంది హత్య చేసిందని, ఇలాంటిదే తెలుగు రాష్ట్రాలలో నూ చేయాలని భావించిందని ఎన్ఐఎ పేర్కొంది. పిఎఫ్ఐ నేరకలాపాలపై విచారణ కొనసాగుతోందని, ఈ సంస్థపై కేంద్రం నిషేధించిందని ఎన్ఐఎ కోర్టుకు తెలిపింది.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు -9

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 30:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 9 పాజిటివ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,339 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 5,439మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,82,63,213 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,162మంది కోలుకోగా (99.50శాతం) శుక్రవారం 12 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 65కు చేరింది. శుక్రవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 8మందికి కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## జనవరి 3 నుంచి డిఇఇసెట్ సెకండ్ ఫేజ్ కౌన్సెలింగ్

13న సీట్ల కేటాయింపు.. కన్వీనర్ శ్రీనివాసాచారి

**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డీఈఐఈడీ), డిప్లమా ఇన్ ఫ్రీ-స్కూల్ ఎడ్యుకేషన్(డీపీఎస్ఈ)లో అడ్మిషన్ల కోసం నిర్వహించిన డీఈఈసెట్-2022కి సంబంధించిన సెకండ్ ఫేజ్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను కన్వీనర్ శ్రీనివాసా చారి శుక్రవారం విడుదల చేశారు. ఫేజ్-1లో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరు కాని వారు జనవరి 3న సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను హాజరు కావాలి. జనవరి 5 నుంచి 7 వరకు వెబ్ ఆప్షన్లు ఇవ్వాలి. జనవరి 13న సీట్ల కేటాయింపు ఉంటుంది. జనవరి 17 నుంచి 19 వరకు సీట్లు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. సెకండ్ ఫేజ్‌లో రిపోర్ట్ చేసిన వారితో స్లైయిడింగ్ నిర్వహించిన అనంతరం మెరిట్ లిస్టును ప్రకటిస్తారు. కన్వర్షన్ అనంతరం జనవరి 21 నుంచి 24 వరకు కాలేజీల్లో చేరాల్సి ఉంటుందని తెలిపారు.

## రైతులకు బేడీలు వేసిన కెసిఆర్ రైతురాజ్యం గురించి మాట్లాడటమా?

- రుణమాఫీ ఎందుకు చేయలేదో చెప్పాలి: మాజీ మంత్రి పొన్నాల



**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** దేశంలో రైతు రాజ్యం తీసుకొస్తానని సిఎం కెసిఆర్ చెప్పడం హాస్యాస్పదంగా ఉందని, రైతులకు బేడీలు వేసిన కెసిన కెసిఆర్ రైతు రాజ్యం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో రుణమాఫి ఎందుకు చేయలేదో కెసిఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 16లక్షల మంది రైతులకు బ్యాంక్‌లు రుణాల రాక ప్రైవేటు రుణాలు అధిక వడ్డీలకు తెచ్చుకున్నారన్నారు. పంట నష్టపరిహారం లేదు, మద్దతు ధర లేదన్నారు. పండించిన పంటను అమ్ముకోలేని దుస్థితిలో రైతులు ఉన్నారన్నారు. రైతుబంధులలో అనర్హులు ఎంత మంది ఉన్నారో అందరికి తెలుసునన్నారు రాష్ట్రంలో దోచుకున్న సొమ్ముతో దేశంలో జాతీయ పార్టీ అంటూ బయలు దేరారని అన్నారు. కెసిఆర్ జాతీయ పార్టీ దేశంలో దోపిడి కోసమే అన్నారు. 12 శాతం రిజర్వేషన్‌లపై దేశంలో ఏం చెబుతారన్నారు. కెసిఆర్‌ది దొంగ పాసుపోర్టుల చరిత్ర అన్నారు. రాష్ట్రంలో ఎన్నికల హామీలు అమలు చేయలేదని దేశంలో చెబుతారా అంటూ ప్రశ్నించారు. కాళేశ్వరంతో ఎన్ని ఎకరాలకు సాగునీరు అందుతుందో చెప్పగలరా అంటూ ప్రశ్నించారు. విద్యుత్ కొనుగోళ్లపై సర్కార్ పెద్దలు చర్చకు వస్తారా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేదన్నారు. ధరణి పోర్టల్ ఫెల్యూర్ కెసిఆర్‌కు కనిపించడం లేదన్నారు. కెసిఆర్ హయాంలో చెబుతున్న ఐటి హబ్‌లు అన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే అన్నారు. తెలంగాణకు ఏమీ చేయలేని బిజెపి నాయకులు, ఇప్పుడు వచ్చి పెద్దపెద్ద మాటలు చెబుతున్నారన్నారు. విభజన హామీలు ఒక్కటైనా అమలు చేశారా అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వాలు కూల్చే బిజెపి నాయకులు ప్రజస్వామ్యం గురించి మాట్లాడటం సిగ్గు చేటు అన్నారు. రాష్ట్రంలో బిజెపి బలమెంతో ప్రజలకు తెలుసునన్నారు. బిజెపి 90సీటు అనే కంటే 119 సీట్లు అంటే బాగుంటుందన్నారు.



## నేడు వైన్ షాపుల బంద్ కోసం మహిళా కాంగ్రెస్ నిరసన

రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదు

పాలనను గాలికి వదిలేసిన సిఎం కెసిఆర్

కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతరావు

**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, కెసిఆర్ పాలన గాలికి వదిలేశారని కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతరావు అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి మద్యం రాబడి కోసం ప్రజలను తాగుబోతులుగా తయారు చేస్తున్నారన్నారు. అర్ధరాత్రి వరకు మద్యం షాపులు తెరిచి ఉంటాయని చెబుతున్నారన్నారు. ఇలాంటి దారుణం మరొకటి లేదన్నారు. రాష్ట్రంలో క్రైం రేటు పెరిగిపోయిందన్నారు. మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, తండ్రి బాటలనే కవిత నడుస్తుందని, అందుకే లిక్కర్ స్కాంలో ఉన్నారన్నారు. డిసెంబరు 31రాత్రి ఒంటిగంటల వరకుమద్యం షాపులు తెరిచి ప్రజలను లూటిచేయాలని చూస్తున్నారని అన్నారు. హైకోర్టు రాత్రి పది గంటల వరకు మద్యంషాపులు మూసివేయాలని చెప్పినా, చీఫ్ సెక్రటరీ కొత్త జిఓ విడుదల చేయాలని చూస్తున్నారన్నారు. రాష్ట్రానికి 45వేల కోట్ల ఆదాయం వస్తుందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చునన్నారు. మైనర్ రేప్‌లు రాష్ట్రంలో జరుగుతుంటే అర్థరాత్రి వరకు మద్యం షాపులు తెరిచేందుకు అనుమతి ఇస్తున్నారన్నారు. మద్యం షాపులు డిసెంబరు 31న పూర్తిగా మూసేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ప్రగతి భవన్ ముట్టడికి వెళ్లేందుకు ప్రయత్నించిన మహిళా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలను భారీకేడ్లు పెట్టి బయటకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు.

## 5న 100 గణిత టేబుల్స్‌తో హ్యాట్రిక్ ప్రపంచ రికార్డుకు శ్రీచైతన్య శ్రీకారం



**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** భారత విద్యా రంగంలో శ్రీచైతన్య అంటేనే ఒక సంచలనం. ఏది చేసినా విభిన్నంగా వినూత్నంగా చేయటం, అనుకున్న లక్ష్యాన్ని అద్భుతంగా సాధించి చరిత్ర సృష్టించడం శ్రీచైతన్యకు అవాటైన విద్య, ఇప్పటికే రెండు వరల్డ్ రికార్డులను సృష్టించి తనకు తానే సాటి అని నిరూపించుకున్న శ్రీచైతన్య స్కూల్ ఇప్పుడు జనవరి 5న మరో ప్రపంచ రికార్డుకి శ్రీకారం చుట్టింది. 10 రాష్ట్రాల్లోని 1000 మంది రెండున్నర సంవత్సరాల నుంచి 7 సంవత్సరాల లోపు శ్రీచైతన్య స్కూల్ చిన్నారులు 100 రోజుల శిక్షణతో.. 100 గణితం టేబుల్స్‌ను.. 100 నిమిషాల్లో అప్పజెప్పేలా ఈ రికార్డు ఉంటుంది. దీనిని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ వారు పర్యవేక్షిస్తూ.. పరీక్షించి, రికార్డును నమోదు చేస్తారు. అనంతరం సర్టిఫికెట్ ప్రధానం చేస్తారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య స్కూల్ అకడమిక్ డైరక్టర్ సీమ మాట్లాడుతూ శ్రీచైతన్య స్కూల్స్ అంటేనే గ్రేట్ ఫ్యూచర్‌కి స్ట్రాంగ్ ఫౌండేషన్ అనీ, ఫ్రీ- ప్రైమరీ, ప్రైమరీ స్థాయిల్లోనే చిన్నారుల్లో దాగిఉన్న నైపుణ్యాలను వెలికితీయడం, సక్రమమైన మార్గంలో వారి బ్రెయిన్స్‌ని ట్రయిన్ చేయడం ఎలాంటి ఒత్తిడి లేకుండా వారిపై వారికి నమ్మకం పెంచుతూ చిన్న వయస్సు నుండే విజేతలుగా మార్చటం శ్రీచైతన్య స్కూల్స్ లక్ష్యమని తెలియజేశారు. శ్రీచైతన్య సైంటిఫిక్ మెథడ్స్, రీసెర్చ్ బేస్ట్ కరిక్యులమ్, వెల్ ప్లాన్డ్ టీచింగ్ సిస్టమ్ మా విద్యార్థుల్ని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో టాపర్స్‌గా మారుస్తోందని. అందుకే తమకే ఇంతటి వరల్డ్ రికార్డులు సాధ్యమవుతున్నాయని వివరించారు. ప్రపంచంలోని ఎన్నో దేశాలు పాల్గొనే నాసా-ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్‌మెంట్ కాంటెస్ట్‌లోనూ వరుసగా 9వ సంవత్సరం శ్రీచైతన్య స్కూల్ ప్రపంచ ఛాంపియన్‌గా నిలవటం శ్రీచైతన్య స్కూల్స్ ఆధిపత్యానికి నిదర్శనమని తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తూ ఈ ఈవెంట్‌లో పాల్గొనబోతున్న చిన్నారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యా సంస్థల అధినేత డాక్టర్ బీఎస్ రావు వరల్డ్ రికార్డు సృష్టించబోతున్న చిన్నారులకు, వారి తల్లిదండ్రులకు నిరంతర కృషి చేస్తున్న అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి అభినందనలు తెలిపారు.

## జనవరి 16 నుంచి బండి సంజయ్ పాదయాత్ర

**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా బిజెపి బస్సు యాత్ర నిర్వహించనుంది. దీనికి సంబంధించి ప్రణాళిక చేస్తుంది. అందులో భాగంగానే జనవరి 16వ తేది నుంచి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ బస్సు యాత్ర చేపట్టనున్నారు. బండి సంజయ్ నియోజకవర్గాల పర్యటన తరువాత బస్సు యాత్రకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. బండి సంజయ్, సీనియర్ నేతలు వేరువేరుగా యాత్రలు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ బస్సు యాత్రంలో అన్ని నియోజకవర్గాకేంద్రాల్లో సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించింది. కెసిఆర్ ప్రభుత్వ వైఫల్యాలు ఎండగడుతూ జనంలోకి వెళ్లాలని ప్రణాళిక చేస్తున్నారు. ఒక పార్లమెంటు నియోజకవర్గంలో ఏడు అసెంబ్లీ స్థానాల్లో బస్సు యాత్రలు ఉండేలా కార్యచరణ చేస్తున్నారు.

## కెసిఆర్ అవినీతిపై చర్యలు తీసుకునే దమ్ము బిజెపికి లేదు

వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ అవినీతిపై చర్యలు తీసుకునే దమ్ము బిజెపికి లేదని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ మేరకు ఆమె ట్వీట్ చేశారు. కెసిఆర్‌పై బిజెపి నేతల మాటల ఢిల్లీ కోటలు దాటుతాయని, కానీ చేతలు మాత్రం గోల్కొండ కోటకే పరిమితం అయ్యాయన్నారు. అవినీతి పరుడని, కెసిఆర్‌కు తెలంగాణ ఏటిఎం, అవినీతిని బయటపెడతామని, జైలుకు పంపుతామంటూ మాట్లాడుతున్నారన్నారు. ఢిల్లీ నుంచి గల్లీ దాక కమలం నేతలు మాటలున్నాయన్నారు. కెసిఆర్ అవినీతి కళ్ల ముందు కనిపిస్తున్నా, మాటలు చెప్పే బిజెపి చర్యలు మాత్రం తీసుకోవడం లేదన్నారు. నువ్వు కొట్టినట్లు చేయ్,నేను ఏడ్చినట్లు చేస్తానని బిజెపి, బిఆర్ఎస్ యవ్వారం ఉందన్నారు. కాళేశ్వరంలో వేల కోట్ల అవినీతి కనిపిస్తున్నా, కేంద్ర సంస్థల నుంచి అప్పులు తెచ్చి కమిషన్లు దోచుకున్నా అవినీతిపై చర్యలు తీసుకునే దమ్ములేదన్నారు. ఎమ్మెల్యే కొనుగోలుపై సిబిఐ విచారణ అడిగిన బిజెపి, కెసిఆర్ అవినీతిపై సిబిఐ దర్యాప్తు ఎందుకు కోరదన్నారు. కెసిఆర్ అవినీతి వాటాలో మీ లీడర్ల హస్తంఉందనా అంటూ ప్రశ్నించారు.

## ఆ నలుగురితోపాటు 12 మంది ఎమ్మెల్యేలపై విచారణ చేపట్టాలి

- మాజీ ఎంపి మల్లు రవి



**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** నలుగురు ఎమ్మెల్యేల విచారణతో పాటు పార్టీ మారిన 12 మంది ఎమ్మెల్యేలపై కూడా విచారణ చేపట్టాలని మాజీ ఎంపి మల్లు రవి డిమాండ్ చేశారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియ సమావేశంలో మాట్లాడారు. హస్తం గుర్తు మీద గెలిచిన 12 మంది ఎమ్మెల్యేలు 2019లో వరుసబెట్టి అధికార టిఆర్ఎస్‌లో చేరారన్నారు. ఈ 12 మంది ఒకేసారి తమ పార్టీలో చేరుతున్నట్లు కెసిఆర్ ప్రకటించారన్నారు. పార్టీ ఇంకొక పార్టీతో విలీనమైన చరిత్ర ఉందని, కానీ ఎల్‌పి విలీనం అనేది చరిత్ర ఎక్కడా లేదన్నారు. నలుగురు టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను రూ.100కోట్లతో కొనుగోలు చేసేందుకు బిజెపి సిద్ధమైందని, ఈ మధ్యకాలంలో ఆ విషయం సంచలనంగా మారిందన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు సిట్‌తో కాకుండా సిబిఐతో విచారణ చేయాలని చెప్పిందన్నారు. ఆ నలుగురు ముగ్గురు హాబిచ్యువల్ అఫెండర్స్ అన్నారు. అదేవిధంగా ఆ 12 మంది మీద విచారణ చేయాలని కోరుతూ ఢిల్లీలో సిబిఐకి పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఫిర్యాదు చేయనున్నారని తెలిపారు. కొందరికి డబ్బులు, మరికొందరికి పదవులు ఆశచూపి గులాబీ కండువా కప్పార న్నారు. ఆధారాలు అన్ని సేకరించామని, వాటిని సిబిఐకి అందిస్తా మన్నా రు. నలుగురు ఎమ్మెల్యేల విచారణతోపాటు పార్టీ మారిన 12 మందిపై మీద విచారణ చేయాలన్నారు. ఈ మీడియా సమావేశంలో సీనియర్ నేతలు రాజయ్య, బెల్లయ్య నాయక్, రాములు నాయక్, కైలాష్ నేత, రవళిరెడ్డి, దర్పల్లి రాజశేఖర్, రవళిరెడ్డి, సంధ్యారెడ్డిలు పాల్గొన్నారు.


**అధికార ప్రతినిధుల పాత్ర కీలకమైంది**

అధికార ప్రతినిధుల పాత్ర కీలకమైందని, వచ్చే యేడాది క్రియాశీలంగా పని చేయాలని పిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి, ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్‌రెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో పిసిసి ఆధ్వర్యంలో అధికార ప్రతినిధుల సమావేశంలో జరిగింది. ఈ సమావేశంలో సీనియర్ నేతలు రాజయ్యతో పాటు పలువురు అధికార ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులను అంచనా వేస్తూ అధికార ప్రతినిధులు ఎప్పటికప్పుడు స్పందించాలన్నారు. అన్ని అంశాలలో లోతైన అవగాహనతో ఉండాలన్నారు. రాష్ట్రంలో బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు, ప్రభుత్వాలు చేస్తున్న అరాచక నియంత పాలనపై స్పందించి స్పందించి ప్రజలకు వాస్తవాలను తెలియజేసేందుకు అధికార ప్రతినిధులు నిరంతరం పనిచేయాలన్నారు. ఇప్పుడు 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టిఆర్ఎస్‌లో చేరిన అంశంలో మనంచట్టపరంగా ఉద్యమిస్తున్నామని, నలుగురు ఎమ్మెల్యేల కేసును హైకోర్టు సిబిఐకి అప్పగించిన నేపథ్యంలో 12 మంది ఎమ్మెల్యేల అంశాలను ప్రజల్లోకి తీసుకునివెళ్లాలన్నారు. రాబోయేది ఎన్నికల సంవత్సరం అవుతున్నం దున అధికార ప్రతినిధులు నిరంతరం అప్రమత్తంగా ఉండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుని వెళ్లాలన్నారు.

# నిరంతరాయంగా విద్యుత్.. ప్రగతి దిశగా ఎస్పీడిసిఎల్

## ● విద్యుత్ పంపిణీ సంస్థ సిఎండి రఘుమారెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రగతి వైపు అడుగులు వేస్తూ అంతరాయం లేకుండా విద్యుత్‌ను సరఫరా చేస్తున్నట్లు దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సిఎండి జి రఘురామారెడ్డి వెల్లడించారు. ఉమ్మడి రాష్ట్రంలో 6666 మెగావాట్ల డిమాండ్ ఉండగా, ఇప్పుడది 14160 మెగావాట్లకు చేరి, గత మార్చి నెల నమోదు అయిన దాని కంటే 119 శాతం పెరిగిందన్నారు. ఈ మేరకు దీనికి సంబంధించి శుక్రవారం ఒక ప్రకటనలో వ్యవసాయ రంగానికి సంబంధించి నిరంతరం విద్యుత్ సరఫరా చేసే పరిస్థితి చేరిందన్నారు. రాష్ట్రం ఏర్పడిన తదుపరి 55 లక్షలకు పైగా నూతన కనెక్షన్లు ఇచ్చామని వివరించారు. 220 కెవి సబ్ స్టేషన్లు 51 నుండి 99కి, 32 కెవి సబ్ స్టేషన్లు 175 నుండి 248కి చేరాయన్నారు. తెలంగాణ డిస్కంలలో 1,71,60,307 కనెక్షన్లు ఉండగా, అందులో ఎస్పీడీఎల్ పరిధిలో 38,34,118 కనెక్షన్లకు పెరిగాయని తెలిపారు. ఇదే సమయంలో వినియోగదారులకు నాణ్యమైన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సేవలను అందిస్తున్నట్లు చెప్పారు. ప్రధానంగా వినియోగదారులకు బిల్లుల చెల్లింపు, ఫిర్యాదులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసినట్లు వెల్లడించారు. వినియోగదారులకు ప్రతీ సమస్యతో పాటు, ప్రతీ సౌకర్యాన్ని ఆన్‌లైన్ ద్వారా చేసుకునే వెసులుబాటు కల్పించామన్నారు. అంతే కాకుండా డిజిటల్ పేమెంట్స్‌ను ప్రోత్స హిస్తున్నామని పేర్కొన్నారు. కొత్త విద్యుత్ బిల్లులు తీసే విధానలో అధునాతన కొత్త మెషీన్లు అందుబాటులోకి వచ్చాయన్నారు. తద్వారా బిల్లుల్లో మోసాలు తగ్గాయని వివరించారు. అలాగే కరెంట్ సరఫరాలో అంతరాయం



కలిగిన చోట గుర్తించే విధానం అందుబాటులోకి తెచ్చే విధంగా ఫాల్ట్ ఫైండింగ్ టెక్నాలజీని తీసుకొచ్చామన్నారు. వ్యవసాయ రంగానికి విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగిందని చెప్పారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు ఎవరూ విద్యుత్, నీటిని వృధా చేయవద్దని, అలాగే ఆటో మ ఏటిక్ స్టార్టర్లు వాడవద్దని సూచించారు. జిహెచ్‌ఎంసిలో గత ఏడాది 3450 మెగా వాట్ల డిమాండ్ ఉండగా, ఈ ఏడాది 4000 మెగావాట్లకు పెరిగే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సిఎండి రఘుమారెడ్డి వెల్లడించారు.



# డిజిపి మహేందర్‌రెడ్డిని సన్మానించిన హోంమంత్రి మహమూద్‌అలీ

**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** శనివారం పదవీవిరమణ చేయనున్న డిజిపి మహేందర్‌రెడ్డిని హోంమంత్రి మహమూద్ అలీ శుక్రవారం తన ఛాంబర్‌లో సన్మానించారు. లక్‌డికాపూల్‌లోని హోం మంత్రి ఛాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో హోం మంత్రి మహమూద్ అలీ, డిజిపి మహేందర్ రెడ్డికి శాలువ కప్పి, హైదరాబాద్‌కు మకుటాయమానంగా నిలిచిన చార్మినార్ బొమ్మతో వున్న జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా హోం మంత్రి మాట్లాడుతూ డిజిపి మహేందర్ రెడ్డి పోలీసు శాఖకు అందించిన సేవలను కొనియాడారు. అనేక హోదాల్లో పోలీసు శాఖకు మహేందర్ రెడ్డి సేవలందించారని ఆయన అన్నారు. పదవీ విరమణ తరు వాత డిజిపి జీవితం సాఫీగా సాగాలని హోం మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హోం శాఖ ముఖ్య కార్యదర్శి రవి గుప్తా, ఫైర్ సర్వీస్ డిజి సంజయ్ కుమార్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

# సునీల్ కనుగోలు పిటిషన్‌పై తీర్పు రిజర్వ్ చేసిన హైకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 30:** సునీల్ కనుగోలు పిటీషన్‌పై శుక్రవారంనాడు హైకోర్టులో విచారణ జరిగింది. ఇరువాదనలు విన్న హైకోర్టు... తీర్పును రిజర్వ్ చేసింది. సోమవారం తీర్పు ప్రకటిస్తామని వెల్లడించింది. పోలీసులు ఇచ్చిన నోటీస్‌పై స్టే ఇవ్వాలని సునీల్ కనుగోలు కోరారు. తన పేరు ఎఫ్ఐఆర్‌లో లేకపోయినా నోటీసులు ఇచ్చారని పిటీషన్‌లో పేర్కొన్నారు. పోలీసుల ఎదుట హాజరయ్యేందుకు గడువు కోరుతూ సైబర్ క్రైమ్ పోలీసులకు లేఖ రాశారు. ఈలోపు నోటీస్‌ను కొట్టివేయాలంటూ పిటీషన్ దాఖలు చేశారు.

# టిడిపితో బిజెపికి పొత్తు ఉండదు: బండి సంజయ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 30:** తెలంగాణ బిజెపి ముఖ్యనేతల సమావేశంలో పొత్తులపై హాట్ చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఖమ్మంలో టిడిపి ఇటీవల నిర్వహించిన భారీ బహిరంగ సభకు విశేష స్పందన లభించింది. ఈ సభ తెలంగాణ టిడిపి నేతల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ నేపథ్యంలోనే పొత్తులపై అనేక ఊహాగానాలు చక్కలు కొట్టాయి. తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి,బిజెపి కలిసి పోటీ చేస్తాయనే ప్రచారం ఊపందుకుంది. ఈ సందర్భంలోనే తెలంగాణ బిజెపి నేతల్లో పొత్తులపై చర్చ జరిగినట్లు సమాచారం. టిడిపితో పొత్తుపై కార్యకర్తలకు స్పష్టత ఇవ్వాలని బిజెపి నాయకురాలు,మాజీ ఎంపీ విజయశాంతి కోరారు. టిడిపితో పొత్తు వల్ల 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ నష్టపోయిందని ఆమె గుర్తు చేశారు. విజయశాంతి ప్రశ్నకు సమాధానంగా.... తెలంగాణలో టిడిపితో పొత్తు ఉండదని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ స్పష్టత ఇచ్చారు. కార్యకర్తలకు ఇదే విషయాన్ని చెప్పాలని పేర్కొన్నారు. ఇటీవల టిడిపి,బిజెపి పొత్తులపై ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ కూడా స్పష్టత ఇచ్చారు. టిడిపితో పొత్తు అంశం వార్తలకే పరిమితమని స్పష్టం చేశారు. తెలంగాణలో బిజెపి ఒంటరిగానే పోటీ చేస్తుందని తెలిపారు.బిజెపి,టిడిపి పొత్తుపై ఎలాంటి చర్చలు కూడా జరగడం లేదని లక్ష్మణ్ తేల్చేశారు.

# పత్తికి గిట్టుబాటు కోసం రైతుల ధర్నా

**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త :** రాష్ట్రంలో పత్తి ధరలు పడిపోతుండడంతో రైతులు రోడెక్కుతున్నారు. మార్కెటింగ్ సీజను తొలి నాళ్లలో మంచి రేటు పలికిన పత్తి ధరలు తదుపరి వ్యాపారులు రింగై తగ్గించి వేయడంతో రైతులు భారీగా నష్టాలు చవిచూడాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో పత్తికి మద్దతు ధర చెల్లించాలని డిమాండ్ చేస్తూ రైతులు రోడ్డెక్కారు. రాష్ట్రంలోని ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం మద్దతు ధరలకై పత్తి రైతులు కదం తొక్కారు. జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన పత్తి రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. అంబేద్కర్ చౌక్ వద్ద జాతీయ రహదారిపై రైతులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. క్వింటాలుకు 15 వేల రూపాయల మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుల ఆందోళనలతో జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. కాగా రాష్ట్రంలో వ్యాపారులు, దళారులు పత్తి రైతులను నిలువునా ముంచుతున్నారు. ఇష్టమొచ్చిన రేటుకు పత్తిని కొనుగోలు చేస్తున్నారు. వ్యాపారులు సిండికేట్‌గా మారి ధరలను తగ్గించివేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో పత్తి రైతులు నష్టపోతున్నారు. సీజన్ ప్రారంభంలో క్వింటాలుకు 10 వేల రూపాయలకు పైగా ధర పలికిన పత్తి ప్రస్తుతం క్వింటాలుకు 2,500 రూపాయలకు పైగా ధర తగ్గింది. దీంతో రైతులకు పెట్టిన పెట్టుబడి కూడా చేతికందడం లేదు. చేసిన అప్పులు సైతం తీరడం లేదు. ధర, తూకంలో మోసం చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.



డిజిపి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న సిఐ సత్యనారాయణ

# డిజిపి నుంచి అవార్డు స్వీకరించిన ఆదిలాబాద్ ఒకటో పట్టణ సిఐ

## ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక అభినందనలు

**ఉమ్మడి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త :** గురువారం హైదరాబాద్ నందు రాష్ట్రంలోని అయిదు విభాగాల్లో మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్న ఉత్తమ పోలీస్ స్టేషన్లకు రాష్ట్ర డీజీపీ ఎం. మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డుల ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా క్లస్టర్ త్రీ విభాగం నందు రాష్ట్రంలో 187 పోలీస్ స్టేషన్లలో ఉత్తమ ప్రథమ కనపరిచి 17 వర్టికల్స్ నందు మంచి పనితనంతో ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌కు రాష్ట్రంలోనే మొదటిస్థానం వచ్చింది. ఈ సందర్భంగా పట్టణ సీఐ కె.సత్యనారా యణకు రాష్ట్ర డీజీపీ చేతులమీదుగా అవార్డు ప్రధానం జరిగింది. ప్రజలతో సిబ్బంది మెసులుకునే విధానం, ముందస్తు సమాచారం సేకరించడం, స్టేషన్ శుభ్రంగా ఉంచడం, రికార్డుల క్రమబద్ధీకరణ, సిబ్బంది ఆన్‌లైన్ వివరాల సేకరణ తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని ఈ అవార్డులను ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి. ఉదయ్‌కుమార్‌రెడ్డి ఆదిలాబాద్ ఒకటో పట్టణ సీఐ కె. సత్యనారాయణను పోలీస్‌స్టేషన్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

# 115 మంది సిటీ పోలీసు అధికారులకు అవార్డులు



అవార్డులు అందుకున్న వారితో కొత్వాల్ ఆనంద్. సిసిఎస్ జాయింట్ సిపి గజారావు భూపాల్‌సహా ఇతర అధికారులు

**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** నగర పోలీసు విభాగంలో త్రైమాసిక ప్రతిభా అవార్డులకు ఈ ఏడాది నాలుగవ త్రైమాసికానికి 115 మంది పోలీసు అధికా రులు ఎంపికయ్యారు. ఇందులో ఒక అదనపు డిసిపి, ఇద్దరు ఎసిపిలు, 12 మంది ఇన్‌స్పెక్టర్లు, 23 మంది ఎస్ఐలు, ఒక ఏఎస్ఐ, 75 మంది జమేదా ర్లు, కానిస్టేబుళ్లు, ఒక హోంగార్డు వున్నారు. వీరందరికి సిటీ కొత్వాల్ ఆనంద్ బంజారాహిల్స్‌లోని కమాం డ్ కంట్రోల్ ఆడిటోరి యంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో అవార్డులు అందజేశారు. అవార్డుల కింద అదనపు డిసిపి స్థాయి అధికారికి ఐదు వేల రూపాయలు, ఎసిపిలకు 2500 రూపాయలు, ఇన్‌స్పెక్టర్లకు రెండు వేల రూపాయలు, ఎస్ఐ లకు 1500 రూపాయలు, ఏఎస్ఐ నుంచి హోంగార్డుల వకు వెయ్యి రూపాయల నగదు ఇచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అవార్డులు అందుకున్న వా రిని అభినందించడంతో పాటు భవిష్యత్తులో మరింత ఉన్నతంగా పనిచేయాలని కోరారు. అవార్డులు పోలీసుల బాధ్యతను మరింత పెంచుతాయని, ఈ విషయంలో అం దరు కచ్చితంగా ఉన్నత ప్రమాణాలతో పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ జాయింట్ సిపి గజారావు భూపాల్ సహా ఇతర అధికారులు పాల్గొ న్నారు.

# వచ్చే యేడాది బ్యాంకులకు 21 సెలవులు

## తెలుగు రాష్ట్రాల హైదరాబాద్ రీజియన్ ఆర్‌బిఐ

**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని బ్యాంకులకు వచ్చే ఏడాది సెలవులను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ప్రకటించింది. 2023 సంవత్సరంలో బ్యాంకులకు 21 సెలవులు ఉన్నట్లు తెలుగు రాష్ట్రాలకు సంబంధించి ఆర్‌బిఐ హైదరాబాద్ రీజియన్ శుక్రవారం వెల్లడించింది. 2023 సంవత్సరంలో బ్యాంకులకు ఏ ఏ రోజుల్లో సెలవులు ఉన్నాయో వివరించింది. బ్యాంకులకు మొత్తంగా 21 సెలవులు ఉన్నాయి. ఈ సెలవులు కాకుండా సాధారణ సెలవులు ఉంటాయి. ప్రతీ ఆదివారం, ప్రతీ నెలలో రెండో శనివారం, నాలుగో శనివారం బ్యాంకులకు ఎలాగూ సెలవులే. ఈ సెలవులు సాధారణంగా ప్రతీ నెలలో 6 లేక 7 వస్తాయి. ఇవి కాకుండా 21 సెలవులను తెలిపింది. జనవరి 26 రిపబ్లిక్ డే, ఫిబ్రవరి 18 మహాశివరాత్రి, మార్చి 7 హోలీ, ఇదే నెల 30న శ్రీరామనవమి, ఏప్రిల్ 1న బ్యాంకుల వార్షిక ఖాతాల ముగింపు రోజు, 5వ తేదీ బాబూ జగజ్జీవన్‌రామ్ జయంతి, 7వ తేదీన గుడ్ ఫ్రైడే, 14వ తేదీ అంబేద్కర్ జయంతి, 22 రంజాన్, మే నెల 1 కార్మిక దినోత్సవం మేడే, జూన్ 29 బక్రీద్, జూలై 29 మొహర్రం, అగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం, సెప్టెంబరు 7 శ్రీకృష్ణ జన్మాష్టమి, 18న వినాయక చవితి, 28న ఈద్ ఏ మిలాద్, అక్టోబరు 2న గాంధీ జయంతి, 24న దసరా, నవంబరు 27 కార్తీక పౌర్ణమి, గురునానక్ జయంతి, డిసెంబరు 25వ తేదీన క్రిస్మస్ సెలవులుగా వెల్లడించింది.

# భద్రాచలం నుంచి రేవంత్‌రెడ్డి యాత్ర

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 30:** హాత్ హాత్ సే జోడో యాత్రలో భాగంగా రాష్ట్ర వ్యాప్త పాదయాత్రకు టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి సిద్ధమయ్యారు. జనవరి 26 నుంచి ప్రారంభమయ్యే ఈ యాత్ర రాహుల్‌గాంధీ జోడో యాత్రకు మద్దతుగా సాగనుంది. దేశ వ్యాప్తంగా అన్ని బ్లాక్‌లలో కనీసం రెండు నెలల పాటు పాదయాత్ర చేయాలని రాష్ట్రాలోని పార్టీ నేతలకు ఎఐసిసి ఆదేశాలు జారీ చేసింది. రేవంత్‌రెడ్డి ఐదు నెలల పాటు పాదయాత్రకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఆయన పాదయాత్ర రూట్ మ్యాప్ రెండు రోజుల క్రితమే ఫైనల్ అయినట్లు సమాచారం. మొదట్లో జోగులాంబ గద్వాల, భద్రాచలం ఈ రెండింటిల్లో ఏదో ఒక చోట తన యాత్రను ప్రారభించాలని యోచన చేసినప్పటికీ భద్రాచలం నుంచే పాదయాత్ర ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. భద్రాచలంలో రాములవారి గుడి ఉంటంతో ఆ ఆలయం నుంచి పాదయాత్ర ప్రారంభిస్తే విజయం సిద్దిస్తుందనే యోచన చేశారని తెలుస్తోంది. అదీగాక భద్రాచలం,ఖమ్మం ఏరియా కాంగ్రెస్‌కు బలమైన కంచుకోట, గత రెండు ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు గెలిచిన ప్రాంతం, దీంతో యాత్ర ప్రారంభంలో పాజిటీవ్ వేవ్ వస్తే అది యాత్ర మొత్తం కంటిన్యూ అవుతుందనేది రేవంత్ ఆలోచగా తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి భద్రాచలం అభివృద్ధికి సహకారం రాలేదన్న అభిప్రాయాలు స్థానికంగా ఉన్నాయి, అభివృద్ధికి,రోడ్ల విస్తరణ అంశాలు సిఎం కెసిఆర్ హామీ ఇచ్చి మర్చిపోయాడనే విమర్శ ఉంది.అదీగాక ఇప్పటి వరకు భద్రాచలంలో టిఆర్ఎస్ గెలవలేదు. దీంతో భద్రాచలంను ఎంచుకోవడం సరైందని రేవంత్ భావించినట్లు సమాచారం. తెలంగాణలో రాహుల్ పాదయాత్ర రూట్‌లో కాకుండా మరోచోట నుంచి పాదయాత్రను ప్రారంభించాలనుకున్నప్పుడు భద్రాచలం నుంచే ప్రారంభించడం సరైందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.అదీగాక రాష్ట్రంలో భద్రాచలం ఈశాన్యంలో ఉండటం సెంటిమెంట్ అంశం అంటున్నారు.

# చార్జ్‌షీట్ వేస్తాం

>> స్థానాలే లక్ష్యంగా బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్ ఆధ్వర్యంలో రూట్‌మ్యాప్ రూపొందించామన్నారు. గతంలో గెలవని 160 పార్లమెంటు స్థానాలపై బిజెపి స్పెషల్ ఫోకస్ పెట్టిందన్నారు. తెలంగాణలో అత్యధిక లోకసభ స్థానాల్లో గెలుపు కోసం నాలుగంచెల వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు. రానున్న నెల రోజుల్లో గ్రామ స్థాయిలో పది వేల స్ట్రీట్ కార్నర్ మీటింగ్స్ ఏర్పాటు చేస్తున్నామని స్పష్టం చేశారు. మూడు నెలల కాలంలో వేల సంఖ్యలో మండల, జిల్లా స్థాయిలో మీటింగ్స్ ఉంటాయని, జనవరి 20 నుంచి ప్రజా గోస,బిజెపి భరోసా కార్యక్రమంతో ప్రజల్లోకి వెళాతామన్నారు.సిఎం కెసిఆర్ కుటుంబం తెలంగాణ సంపదను దోచుకుంటున్న విధానాన్ని ప్రజలకు వివరిస్తామన్నారు. కేంద్ర పంచాయతీలకు ఇస్తున్న నిధులను దోచుకుంటున్నారని బిఆంఎస్ సర్పంచ్ చెప్తున్నారన్నారు. హైదరాబాద్ పార్లమెంటు స్థానాన్నే గెలవటమే బిజెపి లక్ష్యంగా పెట్టుకుందన్నారు. తన మాతృమూర్తి హీరాబెన్ పెంపకంతోనే ప్రధాని మోడి కర్మయోగిగా మారారని, బాల్యంలో తన తల్లి కష్టాలు చూసి మహిళల కోసం అనేక పథకాలు తీసుకుని వచ్చిన గొప్ప నేత మోడి అన్నారు.

# పత్తి రైతుల ధర్నా

>> దారిపై భైటాయించి రాస్తారోకో నిర్వహించారు. దీనికి అన్ని కుల రైతు సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ... పత్తి ధర తగ్గుతుందని, దిగుబడి తగ్గిందని ఆవేదన వ్యక్తం చేశారు. క్వింటాలుకు 7500 మాత్రమే ఉందని, ప్రభుత్వాలు రైతులను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సిసిఐ మద్దతు ధర క్వింటాలుకు 12 నుండి 15 వేల వరకు పెంచాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్ళి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వినతి పత్రాన్ని అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వాల దృష్టికి తీసుకవెళతానని, చర్చలు జరిపి ధర పెంచడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం జిల్లా అద్యక్షుడు డా॥ రమేష్, రైతు సంఘం నాయకులు కర్ణాతం చంద్రయ్య, గడ్డల సురేష్, గాజుల జక్కయ్య, మిట్ట తిరుపతి, మనిగొండ వెంకటేశం, బట్టుపల్లి జయరాం, హెవీరే ప్రవీణ్, ఉప్పరి ప్రభాకర్, కేశవరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొక్కిరాల విశ్వప్రసాద్, మరసుకొల్ల సరస్వతి, జిల్లాలోని పలు మండలాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న దాసుసురేశ్, విజిఆర్ నారగోని, మల్ల జీవన్‌కుమార్

## మూడేళ్లలో దేశవ్యాప్తంగా గ్రామస్థాయిలో

# రెండు లక్షల ప్రాథమిక డెయిరీ కేంద్రాల ఏర్పాటు

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షా స్పష్టీకరణ

**మాండ్య, డిసెంబరు 30:** రాగల మూడేళ్లలో దేశవ్యాప్తంగా గ్రామస్థాయిలో రెండు లక్షల ప్రాథమిక పాల డెయిరీలను ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా శుక్రవారం తెలిపారు. తద్వారా డెయిరీలను నిర్వహించే వారు రైతులతో మమేకమై శ్వేత విప్లవం సాధిస్తారని, పాల ఉత్పత్తి రంగంలో దేశం పెద్ద పాల ఎగుమతిదారుగా అవతరిస్తుందని ఆయన అన్నారు. సహకార రంగానికి ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖను సృష్టించడం ద్వారా దేశంలోని రైతులోకానికి అభివృద్ధి దిశగా మార్గాలు తెరిచిన ప్రధాని నరేంద్రమోడీని ఆయన ఈ సందర్భంగా అభినందించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ నుంచి సహకార మంత్రిత్వ శాఖను వేరు చేయాలని దేశంలోని రైతులు కోరుతూ వస్తున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. అప్పుడే ఎవరైనా శ్రద్ధ ఆ దిశగా కార్యాచరణ చేసినట్టయితే రైతాంగం పరిస్థితి ప్రస్తుతం మరో విధంగా, అభివృద్ధి దిశగా ఉండేదని ఆయన అన్నారు. మాండ్యలోని గెజ్జల్లగెరే వద్ద ఓ మెగా డెయిరీ ప్రారంభించిన తర్వాత ఏర్పాటైన సమావేశంలో అమిత్‌షా ప్రసంగించారు. సహకార సంఘాలతో ముడిపడి ఉన్న ప్రతిఒక్కరికి ఓ విషయాన్ని ఈ సభాముఖంగా స్పష్టం చేయదలుచుకున్నానని, ఇక నుంచి వారికి ఎటువంటి అన్యాయం జరగబోదని, ఆ మేరకు కేంద్రప్రభుత్వం ఈ విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నదని అమిత్‌షా అన్నారు. ఈ నిర్ణయంలో భాగంగా కేంద్రంలోని ప్రతి పంచాయతీకి ఓ ప్రాథమిక పాల డెయిరీని వచ్చే మూడేళ్లలో ఏర్పాటు చేయాలని, ఆ మేరకు మూడేళ్ల కార్యాచరణ ప్రణాళికను కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ సిద్ధం చేసిందన్నారు. అందులో భాగంగా దేశ వ్యాప్తంగా గ్రామస్థాయిలో రెండు లక్షల ప్రాథమిక పాల డెయిరీలను నెలకొల్పనున్నట్లు, తద్వారా వారంతా రైతాంగంతో కలిసి శ్వేత విప్లవం సాధిస్తారని ఆయన అన్నారు. దాంతో మన దేశం భారీ స్థాయిలో పాలను ఎగుమతి చేస్తూ ఓ పెద్ద ఎగుమతిదారుగా అవతరిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై, మాజీ ప్రధాని హెచ్‌డి దేవెగౌడ, ఆదిచుంచనగిరి మఠ్ అధిపతి నిర్మలానందనాథస్వామిజీ, కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషి, రాష్ట్ర సహకార శాఖ మంత్రి ఎస్‌టి సోమశేఖర్ తదితరులు హాజరయ్యారు. మాండ్య జిల్లా మద్దూర్ తాలూకాలోని గెజ్జలగెరేలోని ది మాండ్య డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ మిల్క్ ప్రొడ్యూసర్స్ ఫెడరేషన్ లిమిటెడ్ వారు తన ఆవరణలోనే ఓ మెగా డెయిరీని నెలకొల్పింది. ఈ డెయిరీలో రోజుకు పది లక్షల లీటర్ల పాలు, పాల ఉత్పత్తులు, పాల పొడి ఉత్పత్తి చేస్తుంది. ఈ ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ. 260.90 కోట్లు. అయితే ముందుముందు ఈ మెగా డెయిరీ రోజుకు పది లక్షల లీటర్ల నుంచి 14 లక్షల లీటర్లకు పెంచుకునే అవకాశం ఉందని కేంద్రమంత్రి అమిత్‌షా పేర్కొన్నారు. తర్వాత ఆ పాల ఉత్పత్తికి కావలసిన పాడిపశువులను పెంచిపోషించే లక్షలాది రైతులు, వారి కుటుంబాల్లో సంతోషం వెల్లివిరుస్తుందన్నారు. సహకార రంగంలో పాల డెయిరీలను నిర్వహించే రాష్ట్రాల్లో కర్ణాటక రాష్ట్రం పనితీరు చాలా మెరుగ్గా ఉందని ఆయన అన్నారు. తన మంత్రిత్వ శాఖ నుంచి కర్ణాటక మిల్క్ ఫెడరేషన్‌కు కావలసిన అన్ని రకాల సాంకేతిక, ఇతర అంశాల్లో మద్దతు ఉంటుందని కేంద్రమంత్రి హామీ ఇచ్చారు. పాల ఉత్పత్తి రంగంలో ఉన్న రైతుల సంక్షేమం కోసం కర్ణాటక, గుజరాత్ కలిసి అద్భుతాలు చేస్తాయని అన్నారు. డెయిరీ రంగానికి, దానితో ముడిపడి ఉన్న రైతాంగానికి అన్ని విధాలా సహకరిస్తున్న బొమ్మై సర్కారును కూడా కేంద్ర మంత్రి అమిత్‌షా అభినందించారు.

# స్టార్ క్రికెటర్ రిషబ్

>> తేలింది. ప్రమాదసమయంలో కారులో పంత్ ఒక్కడే ఉన్నట్లు ఉత్తరాఖండ్ డిజిపి అశోక్‌కుమార్ తెలిపారు. వాహనంపై పట్టు తప్పడంతోనే ఈప్రమాదంజరిగిందన్నారు. పంత్ ఇంటికి వెళుతున్న సమయంలోనే ఈ ప్రమాదంజరిగింది. పంత్ వస్తున్న సమాచారం ఇంట్లో ఎవరికీ తెలియదు. సర్‌ప్రైజ్‌చేద్దామని తను వస్తున్నట్లు పంత్ ఎవరికీ చెప్పలేదని కథనాలు వచ్చాయి. ప్రమాదం వార్త తెలిసిన వెంటనే ఆతడి కుటుంబసభ్యులు ఆసుపత్రికి బయలుదేరారు.

**ప్రధానిమోడీ దిగ్భ్రాంతి**

పంత్ త్వరగా కోలుకోవాలని, ఆరోగ్యంగా ఉండాలని ఆభగవంతుడినిప్రార్థిస్తున్నట్లు మోడీ ట్వీట్‌చేసారు. కుటుంబసభ్యులు ధైర్యంగా ఉండాలని, పంత్ సత్వరమే కోలుకుంటారని ధైర్యం చెప్పారు. కాగా రిషబ్‌పంత్ త్వరగా కోలుకోవాలని కోరుతు సహచర క్రికెటర్లు విరాట్‌కోహ్లీ, హార్ధిక్ పాండ్యా, కెఎల్‌రాహుల్; రవీంద్ర జడేజా, మాజీలు వివిఎస్ లక్ష్మణ్, వసీమ్ అక్రమ్, వీరేంద్ర సెహ్వాగ్, గౌతమ్ గంభీర్, మునాఫ్ పటేల్; మహ్మద్ అజారుద్దీన్‌లు ట్విట్టర్ వేదికగా స్పందించారు.

**కాపాడిన బస్సుడ్రైవర్**

కాగా శుక్రవారం తెల్లవారుజామున రూర్కీ సమీపంలో ప్రమాదానికి లోనయిన పంత్‌ను ఒక బస్సు డ్రైవర్ గమనించి కారునుంచి బయటకు తీసుకొచ్చినట్లు తెలిపాడు. అదేసమయంలో అటుగా బస్సును తీసుకెళుతున్న డ్రైవర్ సుశీల్‌మాన్ మంటలు కారుకు చుట్టుకోవడం గమనించి వెంటనే బయటికి తీసుకువచ్చాడు. తీవ్రంగా గాయపడి నడిచేందుకుసైతం ఇబ్బంది పడినట్లు సుశీల్‌మాన్ తెలిపాడు. పంత్ వాహనం ఢిల్లీనుంచి వస్తోందని, పంత్‌కారు డివైడర్‌ను ఢీకొని దాదాపు 200 మీటర్లు దూసుకెళ్లిందని, వెంటనే నా బస్సును రోడ్డుపక్కన ఆపి ప్రనమాదం జరిగిన కారువద్దకు పరిగెత్తానన్నాడు. తొలుత కారు బోల్తాపడిందనుకున్నానని, పంత్ అప్పటికే కారు విండోనుంచి సగం బయటకు వచ్చాడని, తానొక క్రికెటర్‌నని చెప్పాడు. ఆతడి తల్లికి ఫోన్‌చేయమని కోరాడన్నాడు. క్రికెట్‌చూడటం తనకు అలవాటులేదని, అందుకే గుర్తుపట్టలేదని, కానీ నాబస్సులోని వారంతా గుర్తుపట్టారని, వెంటనే బయటకు లాగి కారులో ఇంకెవరైనా ఉన్నారేమోనని చూసానన్నాడు. ఆతడి నీలంరంగు బ్యాగ్, ఏడువేల నగదును గుర్తించామని, ఆతడిని అంబులెన్స్‌లో ఆతడికి అప్పగించామన్నాడు.

**పంత్ ఆరోగ్యంపై బిసిసిఐ ప్రకటన**

కాగా టీమిండియా వికెట్‌కీపర్ రిషబ్‌పంత్‌ప్రమాదంపై బిసిసిఐ ప్రకటన విడుదలచేసింది. పంత్‌నుదురుచిట్లిందని, వీపుపై కాలిన గాయాలు, కుడిమోకాలి లిగ్మెంట్ స్థానభ్రంశం అయిందని ఎక్స్‌రేల్లో తెలిసిందని వివరించింది. పంత్‌ఆరోగ్యం నిలకడగానే ఉందనితెలిపింది. ఇతర స్కాన్‌లకోసం చికిత్స కొనసాగిస్తున్నారని బిసిసిఐ కార్యదర్శి జైషా చెపుతూ పంత్ కుటుంబసభ్యులతోనూ మాట్లాడామన్నారు. పంత్‌కు ఎలాంటి సాయం అందించేందుకయినా బిసిసిఐ సిద్ధమేనని జైషా అన్నాడు.

**చికిత్సఖర్చంతా భరిస్తాం: ఉత్తరాఖండ్ సిఎం**

పంత్ వైద్యచికిత్సకు అయ్యే ఖర్చును మొత్తం రాష్ట్రప్రభుత్వమే భరిస్తుందని ఉత్తరాఖండ్ సిఎం పుష్కర్‌సింగ్ ధామి తెలిపారు. మెరుగైన చికిత్సను కోరితే ఎయిర్ అంబులెన్స్‌ను కూడా ఏర్పాటుచేస్తామని, పంత్ చికిత్సఖర్చుమొత్తం రాష్ట్రప్రభుత్వమే భరిస్తుందని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా పంత్‌కుటుంబసభ్యులతోమాట్లాడి వారిని ఓదార్చారు. పంత్ సత్వరమే కోలుకుంటాడని వారికి ధైర్యం చెప్పారు.

# కాన్షీరాం ఫార్ములా దేశవ్యాప్తంగా విజయవంతం కావాలి

## సుప్రీంకోర్టు న్యాయవాది, బహుజన ద్రవిడ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్ల జీవన్‌కుమార్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 30, ప్రభాతవార్త:** కాన్షీరాం ఫార్ములా ఉత్తర్‌ప్రదేశ్‌లో విజయవంతమైందని సుప్రీంకోర్టు న్యాయవాది, బహుజన ద్రవిడ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్ల జీవన్‌కుమార్ అన్నారు. అదే తరహాలో దేశవ్యాప్తంగా జరగాల్సిన అవసరం ఉందని అన్నారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో బీసీ రాజ్యాధికార సమితి కోర్ కమిటీ ఆధ్వర్యంలో కాన్సీరామీజం భావనలు-బహుజన రాజకీయ శక్తులను బలోపేతం చేయడం-మతతత్వ శక్తులను ఓడించడం' అంశంపై బహుజన నాయకుల సమావేశం రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు వీజీఆర్.నారగోని అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మల్లా జీవన్‌కుమార్ మాట్లాడుతూ సర్వజన సమాజ్ అనేది బహుజనులను పక్కదారులు పట్టిస్తుందని అన్నారు. వీజీఆర్.నారగోని మాట్లాడుతూ బహుజన వాదానికి పదును పెట్టడానికి భావజాల సంఘర్షణ జరగాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 2023లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో బహుజన రాజకీయ శక్తిద్వారా అన్ని స్థానాలలో పోటీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బహుజన రాజ్యాధికార సమితి అధ్యక్షుడఉ దాసుసురేశ్, ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్, బీసీ యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షుడు రామ కృష్ణయ్య, ప్రొఫెసర్ అన్వర్‌ఖాన్, ఇండియన్ ప్రజాకాంగ్రెస్ జాతీయ అధ్యక్షు డు కెబి.శ్రీధర్, వేల్పుల శ్రీనివాస్, నాగులు శ్రీనివాస్, పిట్ల నాగేశ్, కె.మ హేష్, మాలిక్, ఆలిమ్‌ఖాన్, ఉమాదేవి, ఆనందం, శంకర్ పాల్గొన్నారు.

# బాలకృష్ణగారి నుంచి కోరుకునే అన్ని ఎలిమెంట్స్ 'వీరసింహారెడ్డి'లో ఉన్నాయి

**గాడ్ ఆఫ్ మాసస్ 'నటసింహ' నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా, బ్లాక్‌బస్టర్ మేకర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'వీరసింహారెడ్డి'.. శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ భారీగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఆల్బమ్ చార్ట్‌బస్టర్ హిట్ అయ్యింది. టీజర్‌లో విన్పించిన డైలాగులు కూడ సంచలనం సృష్టించాయి.. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న వీరసింహారెడ్డి జనవరి 12, 2023న విడుదల కానుంది.. ఈసందర్భంగా ఈ చిత్రానికి మాటలు అందించిన స్టార్ డైలాగ్ రైటర్ సాయిమాధవ్ బుర్రాతో శుక్రవారం జరిపిన ఇంటర్వ్యూ విశేషాలు.**



**వీరసింహారెడ్డి.. డైలాగ్స్ కంప్లీట్ మాస్‌గా ఉండబోతున్నాయా?**

వీరసింహారెడ్డి మూవీలో పక్కా మాస్ డైలాగులు ఉంటాయి.. బాలకృష్ణగారికి అభిమానులు ఎలా చూడాలని కోరుకుంటారో. ఎలాంటి డైలాగులు వినాలని అనుకుంటారో అన్నీ ఇందులో ఉంటాయి.

**బాలకృష్ణ వంటి పెద్దస్టార్ హీరోకి డైలాగులు రాస్తున్నపుడు ఒత్తిడి ఫీలయ్యారా?**

బాలకృష్ణగారి నాలుగు చిత్రాలకు పనిచేశాను.. గౌతమీపుత్ర శాతకర్ణి, ఎన్టీఆర్ కథానాయకుడు, ఎన్టీఆర్ మహానాయకుడు, ఇపుడు వీరసింహారెడ్డి.. ఎపుడూ ఒత్తిడి తీసుకోలేదు.. ఒత్తిడికి లోనైతే అవుట్‌పుట్ సరిగ్గా రాదు.. కథను పాత్రను సన్నివేశాన్ని, హీరో ఇమేజ్‌ను దృష్టిలో పెట్టుకుని అన్నిటినీ బ్యాలెన్స్ చేస్తూ రాయాలి.. 'వీరసింహారెడ్డి' కథ చర్చల ప్రారంభం నుంచి ఈ ప్రాజెక్టులో ఉన్నాను.

**నాకు ప్రతి కథ ఒక సవాలే.. ఒక సినిమాకు రాస్తున్న పుడు సవాల్‌గా తీసుకునే రాస్తాను.. కథలో ఉన్న సోల్‌ని, ఎలివేట్ చేయటానికి ప్రతి రచయిత కష్టపడ తాడు.. పైగా వీరసింహా రెడ్డి కొత్త కథ.. ఇందులో అద్భుతమైన సోల్ ఉంది.. ఈపాయింట్ వింటే ఎవరైనా స్ఫూర్తి పొందుతారు.. ఒక పక్కా కమర్షియల్ సినిమాకు ఇలాంటి కథ చాలా అరుదుగా దొరుకుతుంది.. కథ వినగానే చాలా హ్యాపీగా ఫీలయ్యాను.. వీరసింహారెడ్డి కథలో అద్భుతమైన ఎమోషన్ ఉంది.. డైలాగులు రాయటానికి రెండు నెలలు పట్టింది.**

**'వీరసింహారెడ్డి' కథను దర్శకుడు చెప్పినపుడు అందులో కొత్తగా అన్పించిన పాయింట్ ఏంటి?**

వీరసింహారెడ్డి కథే కొత్తది.. ఈ కథలో ప్రేక్షకులు ఇంతకుమందు చూడని ఓ అద్భుతమైన కొత్త పాయింట్ ఉంటుంది.. మాస్ ఆడియెన్స్‌కి, క్లాస్ ఆడియెన్స్, ఫ్యామిలీ ఆడియెన్స్‌కి అందరికీ నచ్చే ఎలిమెంట్స్ ఇందులో ఉన్నాయి.. వీరసింహారెడ్డి ఫుల్ ప్యాకేజీ.. బాలకృష్ణ గారి సినిమాల నుంచి కోరుకునే అన్ని ఎలిమెంట్స్ ఇందులోఉన్నాయి.

**ఈ కథ విషయంలో దర్శకుడికి ఏమైనా ఇన్‌పుట్ ఇచ్చారా? బాలకృష్ణ ఏమైనా మార్పులు చెప్పారా?**

అవి సహజంగా జరిగిపోతుంటాయి.. నాకు అన్పించింది నేను చెబుతూ ఉంటాను. బాలయ్యగారిలో ఉన్న గొప్ప విషయం ఏంటంటే. ఒకసారి కథకి ఓకే చెప్పిన తర్వాత ఇక అందులో వేలుపెట్టరు

**దర్శకుడు మలినేని గోపీచంద్‌తో పనిచేయటం?**

గోపీచంద్ మలినేని గారితో నాకిది రెండో సినిమా.. మా మధ్య మంచి స్నేహం ఉంది.. కథ విషయంలో చాలా మంచి చర్చలు జరుగుతాయి.. గోపీచంద్‌గారు అద్భుతమైన డైరెక్టర్.. ఇపుడాయన అగ్ర దర్శకుడిగా ఉన్నారు.. భవిష్యత్‌లో ప్రపంచం మొత్తం మాట్లాడుకునే స్థాయిలో ఉంటారు.. తనది అద్భుతమైన వ్యక్తిత్వం. ఆయనకే కన్విన్స్ అవటం తెలుసు.. కన్విన్స్ చేయటం తెలుసు.. ఒక గొప్ప దర్శకుడికి ఉండాల్సిన లక్షణాలివి..

**గతంలో సంక్రాంతికి బాలకృష్ణ 'గౌతమీపుత్ర శాతకర్ణి' , చిరంజీవి ఖైదీ నెంబర్ 150 విడుదలయ్యాయి. ఇపుడు మరోసారి ఇద్దరి సినిమాలు సంక్రాంతికి విడుదల అవుతు న్నాయి ఎలా అన్పిస్తోంది?**

బాలకృష్ణగారి గౌతమీపుత్ర శాతకర్ణి, చిరంజీవిగారి ఖైదీనెం 150 నేనే రాశాను.. అదొక మర్చిపోలేని క్షణం.. ఈ రోజు మరోసారి బాలకృష్ణ, చిరంజీవిగారి సినిమాలు వస్తున్నాయి.. ఇదో పండుగ.. చిరంజీవిగారి సినిమాకు నేను రాయకపోయినా అదీ నా సినిమానే. బాబీ నా స్నేహితుడు.. నేను అంటే చిరంజీవిగారికి ఎంతో అభిమానం.. ఒకే నిర్మాణ సంస్థ. అదీ నా సినిమాతోనే సమానం.

**మైత్రీ మూవీ మేకర్స్ గురించి?**

నేను చూసిన నిర్మాతల్లో అద్భుతమైన నిర్మాతలు మైత్రీ మూవీ మేకర్స్... వాళ్లతో ఒకసారి పనిచేసినవారు మళ్లీ మళ్లీ పనిచేయాలని అనుకుంటారు.. సినిమాను బిజినెస్‌లా కాకుండా బంధంలా చూస్తారు.. అందుకే అంత సక్సెస్ రేట్‌లోఉన్నారు. మైత్రీ మూవీ మేకర్స్ లాంటి సంస్థలు ఇండస్ట్రీకి రావాలి.. ఇలాంటి నిర్మాతలు ఉంటే ఇండస్ట్రీ పచ్చగా ఉంటుంది.

**దర్శకత్వంపై ఆలోచనలు ఉన్నాయా?**

దర్శకత్వంపై ప్రస్తుతానికి దృష్టి లేదు. రచయిత కావాలని వచ్చాను. రచయితగా ఉన్నాను.ఈ ప్రయాణం ఆనందంగా ఉంది.. భవిష్యత్‌లో ఒక కథను దర్శకుడిగా చెప్పాలని అన్పించినపుడు దాని గురించి ఆలోచిస్తాను.

**ప్రస్తుతం రాస్తున్న చిత్రాలు?**

ప్రాజెక్టు కె ఉంది. హరిహార వీరమల్లు, రామ్‌చరణ్-శంకర్‌గారి సినిమా జరుగుతోంది.. అలాగే అర్జున్‌గారి సినిమా, కెఎస్ రామారావుగారితో ఒకసినిమా చేస్తున్నా.







అనంత్ అంబానీ, రాధికా మెర్చంట్ ఎంగేజ్‌మెంట్ పార్టీలో బాలీవుడ్ సెలబ్రెటీస్

# టాప్ ఫైవ్ లవ్‌స్టోరీస్‌లో '18 పేజెస్' ఉంటుంది: నిఖిల్

ప్రముఖ నటుడు నిఖిల్ సిద్ధార్థ, అనుపమ పరమేశ్వరన్ జంటగా నటించిన సినిమా '18 పేజెస్' క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 23న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ పొయిటిక్ లవ్‌స్టోరీ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటోంది.. సినిమాకు రోజురోజుకీ మంచి స్పందన వస్తోంది. ఈ సందర్భంగా సక్సెస్‌మీట్‌ను యూనిట్ నిర్వహించింది.. నిర్మాత బన్నీ వాసు మాట్లాడుతూ, ఈచిత్రం వారం పూర్తిచేసుకుందని, ఈ సక్సెస్‌మీట్ పెట్టటానికి కారణం మా ఆనందాన్ని మీతో పంచుకోవాలని




కమర్షియల్ సినిమాలకే ఆడియెన్స్ వస్తున్నారు అనుకునే తరుణంలో ఇది ఒక చాలా డీసెంట్ కథ అన్నారు. ఒక ఎమోషన్ ఉన్న కథ అన్నారు. మెయిన్ రైటింగ్‌తో ముడిపిన కథ అన్నారు. దర్శకుడు పల్నాటి సూర్యప్రతాప్ మాట్లాడుతూ, ఈసినిమాను క్యూట్ లవ్‌స్టోరీగా తీద్దామనుకున్నామని, ఈసినిమాను అరవింద్ గారికి, బన్నీవాసుగారికి చెప్పినపుడు వాళ్లు ఏమి ఫీల్ అయ్యారో ఆడియెన్స్ కూడ అదే ఫీల్ అయ్యారన్నారు. సినిమా చూసిన ప్రతిఒక్కరూ మాకు మేమే ప్రేమలో పడిన ఫీల్ వస్తుందండి అని అంటున్నారన్నారు. అదే మాకు పెద్ద అప్రీషియేషన్ అన్నారు. అనుపమ మాట్లాడుతూ,కొన్ని సినిమాలు చేసినపుడు మనకు కిక్ వస్తుందని అన్నారు. కానీ 18పేజెస్ సినిమాకు మీరు ఇచ్చిన రెస్పాన్స్ నాకు సంతృప్తినిచ్చిందన్నారు. ఒక క్రేజీ లవ్‌స్టోరిని ఎంకరేజ్ చేసినందుకు ధన్యవాదాలు అన్నారు. అల్లు అరవింద్ మాట్లాడుతూ, ఈసినిమా ఒక నవలను చదివిన ఫీలింగ్ ఇస్తుందన్నారు. దర్శకుడు అలాగే ఆసక్తికరంగా మలిచాడని అన్నారు. నిఖిల్ మాట్లాడుతూ, ఈసినిమా ఒక స్లో పాయిజన్ అన్నారు. 2022 వెనక్కు తిరిగి చూసుకుంటే టాప్ ఫైవ్ లవ్‌స్టోరీస్లఓ 18 పేజెస్ ఉంటుందన్నారు. ఈసినిమాను ఎలా ఆదరిస్తారో అనుకున్నా నని, కాన నిజంగా ఈ రోజు సర్‌ప్రైజ్ అవుతున్నానని అన్నారు. ఒక మంచి కథను బ్యూటిఫుల్‌గా చెప్తే సినమా చాలా బాగుంటుందని అన్నారు. అరవింద్‌గారికి, బన్నీవాసుగారికి థాంక్యూ అన్నారు. కెరీర్‌పరంగా నాకు నాజీవితంలో ది బెస్ట్ ఇయర్ అన్నారు.

# రిపబ్లిక్‌డే కానుకగా 'హంట్'



నైట్రో స్టార్ సుధీర్ బాబు హీరోగా భవ్య క్రియేషన్స్ పతాకంపై వి.ఆనందప్రసాద్ నిర్మిం చిన సినిమా హంట్.. మహేష్ దర్శకత్వం వహించారు. రిపబ్లిక్ డే సందర్భంగా జనవరి 26న థియేటర్లలో ఈ చిత్రం విడుదల కానుం ది.. ఈ మేరకు మేకర్స్ తెలిపారు. హంట్ విడుదల తేదీని వెల్లడిస్తూ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. సుధీర్ లుక్, కళ్లలో ఇంటెన్సిటీ ప్రేక్షకులను ఆకర్షిస్తు న్నాయి.. సుధీర్‌బాబుతోపాటు శ్రీకాంత్, ప్రేమిస్తే..భరత్ ఈసినిమాలో పోలీసు అధికారులుగా నటిస్తున్నారు. నిర్మాత వి.ఆనంద ప్రసాద్ మాట్లాడుతూ, మా హంట్ మూవీ జనవరి 26న విడుదల కానుందని తెలిపారు. ప్రేక్షకులను అలరిస్తుందని అన్నారు. చిత్రీకరణ, పోస్ట్‌ప్రొడక్షన్ పనులు అన్నీ పూర్తయ్యాయని, సినిమా రెడీగా ఉందన్నారు. అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిందని తెలిపారు. హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కించినట్టు తెలిపారు. మార్వెల్ స్టూడియోస్ నిర్మించిన పలు చిత్రాలకు వర్క్‌చేసిన రేనాడ్ ఫవెరో, బ్రయాన్ విజయర్ ఈచిత్రంలో స్టంట్స్ కంపోజ్ చేశారు.. త్వరలో ట్రైలర్ విడుదల తేదీని ప్రకటిస్తామని అన్నారు.



## సోయగాల శిల్పం

పూజా హెగ్డే.. ఫ్యాషన్ ఎంపికల్లో ఆమె తర్వాత ఎవరైనా అన్నట్టుగా ఉంటుందామె. నిత్యం కొత్త డిజైన్ దుస్తుల్లో కన్పించటానికి ఆసక్తి చూపుతూ ఉంటుందనే సంగతి తెలిసిందే.. తాజాగా ఈ అందాల సోయగం కొత్త ఫొటో ఒకటి ఇన్‌స్టాలో వైరల్‌గా మారింది.. రెడ్ హాట్‌లో సెగలు రాజేసింది.. టాప్ టు బాటమ్ రెడ్ కలర్ దుస్తుల్లో మెరిసింది.. ఈఫొటోలో అమ్మడు సొగసు చూడతరమా అంటూ అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. మరో విశేషం ఏంటంటే ఈ ఫొటోకు అమ్మడు ఓ క్యాప్షన్ కూడ పెట్టింది. ఇది సీక్రెట్ శాంటా..అ ంటూ పేర్కొంది.. కెరీర్ పరంగా చూస్తే చేతిలో ఆఫర్లుచాలానే ఉన్నాయి..

# 'వచ్చినవాడు గౌతమ్' చిత్రం ప్రారంభం

శ్రీ శైలేంద్ర సినిమాస్ పతాకంపై అశ్విన్‌బాబు, పాలక్ లల్వాని, విలక్షణ నటుడు నాజర్, కాంతారా ఫేమ్ అచ్యుత్, ఆర్‌జె హేమంత్, సంజ జనక్, మాధవి నటీనటులుగా నిర్మాత డిఎస్‌ఆర్ నిర్మిస్తున్న తాజా చిత్రం వచ్చినవాడు గౌతమ్.. ఈచిత్రానికి ఎంఆర్ కృష్ణను నూతన దర్శకుడిగా పరిచయం చేస్తున్నారు.. ఈచిత్రం పూజా కార్యక్రమాలు హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోస్‌లో ఘనంగా జరిగాయి.. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వచ్చిన నిర్మాత దామోదర ప్రసాద్ హీరో,హీరోయిన్లపై చిత్రీకరించిన తొలిసన్నివేశానికి క్లాప్ ఇచ్చారు.




నిర్మాత బెల్లంకొండ సురేష్ కెమెరా స్విచ్చాన్‌చేశారు.. నిర్మాత అనిల్ సుంకర గౌరవ దర్శకత్వం వహించారు.. ఇంకా ఈ కార్యక్రమంలో నిర్మాత బెక్కం వేణుగోపాల్, దర్శకుడు ఏఎస్ రవికుమార్, వి.సముద్ర, నటుడు రాజా రవీంద్రతోపాటు యూనిట్‌సభ్యులు పాల్గొన్నారు. టుడు చిత్ర నిర్మాత డిఎస్ రావ్ మాట్లాడుతూ, కరోనా తర్వాత చాలా మంది నిర్మాతలు సినిమాలు తీసి ఇబ్బంది పడుతున్నారని అన్నారు అయితే నేను చాలా రోజుల బ్రేక్ తీసుకుని సినిమా తీస్తున్నానని అన్నారు. దర్శకుడు కృష్ణ చెప్పిన మెడికో కథ థ్రిల్లర్ స్టోరీ అన్నారు. హీరో అశ్విన్ బాబుకు, నాకు కూడ నచ్చటంతో చేస్తున్నారని అన్నారు. సురేష్‌బాబు, కంటెంట్ బాగుంటేనే సినిమాలు ఆడతాయి అని చెప్పటంతో ఈ కథనం, సురేష్ ఫిలిం డిస్ట్రిబ్యూషన్‌లో కథ చెప్పించి అందరినీ కథ ఒప్పించి వారి బ్లెస్సింగ్స్‌తో ఈసినిమాను స్టార్ట్‌చేసినట్టు తెలిపారు. దర్శకుడు, హీరో అశ్విన్‌బాబును కొత్తకోణంలో చూపించబోతున్నారని అన్నారు. మంచి కంటెంట్‌తో వస్తునన ఈచిత్రానికి వచ్చినవాడు గౌతమ్ అనే టైటిల్‌ను పెట్టటం జరిగిందన్నారు. జనవరి నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం అవుతుందని తెలిపారు. త్వరలో ఒక యూత్ హీరోతో కూడ ఒక సినిమా చేస్తున్నట్టు ఆయన వెల్లడించారు.

# బ్లాక్‌బస్టర్ చేసిన ప్రేక్షకులకు ధన్యవాదాలు

మాస్ మహారాజా రవితేజ మాస్ యాక్షన్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ ధమాకా, త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహించిన ఈచిత్రంలో రవితేజ సరసన శ్రీలీల హీరోయిన్‌గా నటించింది.. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ గ్రాండ్‌గా నిర్మించారు. పీపుల్‌మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ ఆర్ట్స్ బ్యానర్లపై రూపొందిన ఈచిత్రానికి వివేక్ కూచిభొట్లసహనిర్మాత.. ఈనెల 23న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సూపర్‌హిట్ టాక్ అందుకుంది.. ఈచిత్రం బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ సక్సెస్ అందుకుంది.. ఈ నేపథ్యంలో యూనిట్ మాస్ మీట్ ను నిర్వహించింది. హీరో రవితేజ మాట్లాడుదూ, టీం అందరికీ కృతజ్ఞతలు అని అన్నారు.పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ ప్రమోట్ చేసిన విధానం వారి పాజిటివిటీ చాలా ఆనందాన్ని ఇచ్చిందన్నారు. విశ్వప్రసాద్‌గారు వివేక్‌గారు అద్భుతమైన వ్యక్తులన్నారు. చాలా పాజిటివ్‌ఆ ఉంటారని అన్నారు. ఈ బ్యానర్‌లో సినిమాలు రావాలని, సూపర్‌హిట్స్ కావాలని అన్నారు. ఈ బ్యానర్‌లో తాను వరుసగా సినిమాలు చేస్తానని

-'ధమాకా' మాస్‌మీట్‌లో యూనిట్



అన్నారు. అందమైన హీరోయిన్ శ్రీలీల అందం, అభినయం అన్నీ ఉన్నాయన్నారు. ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో తనో పెద్దస్టార్ కాబోతోందని అన్నారు. పండగ మీద పండగ చేసుకోవాలని, మీ సపోర్ట్ ఇలాగే కొనసాగాలని, అందరికీ కృతజ్ఞతలు అని తెలిపారు. అతిథిగా పాల్గొన్న ప్రముఖ దర్శకుడు హరీశ్ శంకర్ మాట్లాడుతూ, యూనిట్‌కు అభినందనలు అని అన్నారు. వివేక్‌గారికి కంగ్రాట్స్ అన్నారు. ఈ మధ్య కాలంలో ఇలాంటి హిట్‌ను చూడలేదన్నారు. చిత్ర దర్శకుడు త్రినాధరావు నక్కిన మాట్లాడుతూ, సమష్టి కృషి, ఎంతో మంది కష్టపడితే ఈ రోజు ధమాకాను ఎంజాయ్ చేస్తున్నామన్నారు. ధమాకా విజయాన్ని రవితేజ అభిమానులకు అంకింత చేస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ, ప్రేక్షకులకు, అభిమానులకు ధన్యవాదాలు అన్నారు. రవితేజగారితో మరిన్ని ప్రాజెక్టులు చేయాలని ఎదురుచూస్తున్నామని అన్నారు. ప్రముఖ దర్శకుడు కె.రాఘవేంద్రరావు, చిత్ర హీరోయిన్ శ్రీలీల, ప్రసన్నకుమార్, సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో, జయరాం, తేజ సజ్జా, ఆది, చిరాగ్, బండ్ల గణేష్ మాట్లాడారు.

# 'లక్కీ లక్ష్మణ్' కంప్లీట్ కామెడీ ఎంటర్ టైనర్



బిగ్‌బాస్ ఫేం సయ్యద్ సోహైల్, మోక్ష హీరో హీరోయిన్లుగా నటించిన ఈచిత్రం లక్కీలక్ష్మణ్... దత్తాత్రేయ మీడియా గ్యారంటీడ్ ఎంటర్ టైన్‌మెంట్ బ్యానర్‌పై ఎఆర్ అభి దర్శకత్వంలో హరిత గోగినేని ఈ చిత్రాన్ని నిర్మించారు..ఈచిత్రం శుక్రవారం విడుదలైంది.. హీరో సోహై ల్ మీడియాతో మాట్లాడారు. హీరోగా వెండితెరపై వర్క్ పరంగా చాలా ఎంజాయ్ చేస్తున్నాను.. ఇక పర్సనల్‌గా చూస్తే రెస్ట్ ఉండటం లేదు.. ఇక్కడ రెండు విషయాలున్నాయి.. కామన్ మ్యాన్‌గా ఉన్నపుడు పరిస్థితులు ఒకలా ఉంటాయి.. అదే బిగ్‌బాస్ సినిమానో ఏదో ఒక చిన్నదోపెద్దదో సెలబ్రిటీ స్టేటస్ వచ్చినపుడు దాన్ని హ్యాండిల్ చేయటం కష్టమైపోతుంది... ఇక ప్రొఫెషనల్‌గా చూస్తుంటే సినిమాల పరంగా కంటెంట్ పరంగా పాటలు, టీజర్, ట్రైలర్ విడుదలైతే చాలా మంచి స్పందన వస్తుంది.. సోషల్‌మీడియాలో నెగిటివిటీ ఎందుకు ఉంటుందో అర్థం కావటం లేదు. బిగ్ బాస్ నుంచి బయటకు రాగానే నేను సెలక్ట్ చేసుకున్న తొలిసినిమా మిస్టర్ ప్రెగ్నెంట్.. ఆ సినిమా ఎందుకో ఆలస్యమైంది.. దాని కోసం నేను ఏడాది పాటు వెయిట్ చేశాను.. కానీ రాలేదు.. ఆలస్యం కావటం పై ఫీలయ్యాను.. మిస్టర్ ప్రెగ్నెంట్ సినిమా రిలీజైతే మంచి పేరు వస్తుంది.. డిఫరెంట్ మూవీగా మంచి పేరు తెచ్చుకుంటుంది.. ఆ సినిమా కోసం చెమట, రక్తం దారపోశాం కదా.. త్వరగా రిలీజ్ కావాలనే ఆలోచన నాది. కానీ సినిమా ఇంకా రిలీజ్ కాలేదు.. ఆ విషయంలో కాస్త డిప్రెషన్‌కు లోనయ్యాను. ఇపుడు లక్కీ లక్ష్మణ్ ఎంచుకోవటానికి కారణం ఏంటంటే. మిస్టర్ ప్రెగ్నెంట్ తర్వాత బూట్ కట్ బాల్‌రాజ్ అనే సినిమా ఒప్పుకున్నాను. అది మాస్ ఎంటర్‌టైనర్ ఆర్గానిక్ మామ-హైబ్రిడ్ అల్లుడు కంప్లీట్ ఎంటర్‌టైనర్. ఫ్యామిలీతో సహా యూత్‌కు నచ్చే క్యూట్ లవ్‌స్టోరి చేయాలనిపించింది.. అపుడే లక్కీ లక్ష్మణ్ ఒప్పుకున్నాను.. సాధారణంగా మన లైఫ్‌లో కష్టంతోపాటు అదృష్టం కూడ కావాలి.. మనచుట్టూ ఉనన వారిలో పది మంది మాత్రమే మన మంచిని కోరుకుంటారు.. అలాంటి రిలేషన్స్, మన జీవితంలో జరిగే కొన్ని విషయాలను కూడ ఇందులో చూపిస్తున్నాం.. లక్కీ లక్ష్మణ్ కంప్లీట్ క్లీన్ కామెడీ, ఎక్కడా వల్గారిటీ ఉండదు..బిగ్‌బాస్‌లో నేను గడిపిన 104 డేస్ ఒక ఎత్తు అయితే 105 రోజున చిరంజీవిగారు, నాగార్జునగారు ఏదైతే నా గురించి మాట్లాడి మోటివేట్ చేశారో. అవి నాకు బాలా ప్లస్ అయ్యాయి.. అపుడు ఫినాలేకు వెళ్లటం నిజంగా నాలక్.. దాని వల్ల బయటకు రాగానే అందరూ చక్కగా రిసీవ్ చేసుకున్నారు.. మా నాన్నగారు నా సక్సెస్‌లో ఎంతో కీ రోల్ పోషించారు. మా కోసం ఎంతో కష్టపడ్డారు. మా నిర్మాత హరిత గోగినేనిగారు సినిమాపై కంటెంట్‌తోనమ్మకంతో ఓన్ రిలీజ్ చేస్తున్నారు. మంచి సినిమాను తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకంతోనే ఏం కూడ ఎగ్జయిటింగ్‌గా వెయిట్ చేస్తున్నాం. ఇపుడు నా చేతిలో నాలుగు సినిమాలున్నాయి.

# పొన్నియిన్ సెల్వన్2 ఏప్రిల్ 28న రిలీజ్

ఇండియన్ సిల్వర్ స్క్రీన్‌పై ఎన్నో అద్భుతమైన చిత్రాలను ఆవిష్కరించిన ఏస్ డైరెక్టర్ మణరత్నం.. ఆయన మెగా ఫోన్‌లో వచ్చిన విజువల్ వండర్ పొన్నియిన్ సెల్వన్.. చియాన్ విక్రమ్, జయం రవి, కార్తి, ఐశ్వర్యరాయ్ బచ్చన్, త్రిష, శరత్‌కుమార్, ప్రకాష్‌రాజ్ , శోభితా దూళిపాళ్ల, ఐశ్వర్యలక్ష్మి ,జయరాం నటిస్తున్నారు. మద్రాస్ టాకీస్, లైకా ప్రొడక్షన్స్ రూపొం



దిస్తున్న పొన్నియిన్ సెల్వన్ చిత్రాన్ని సుభాస్కరన్, మణిరత్నం నిర్మిస్తున్నారు. పాన్ఇండియా మూవీగా తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో సినిమా విడుదల కానుంది. రెండు భాగాలుగా వస్తున్న పొన్నియిన్ సెల్వన్ లో మొదటిపార్ట్ ఈ ఏడాదిలోనే విడుదలైంది.. ఇపుడు పొన్నియిన్ సెల్వన్2. చిత్రీకరణ జరుగుతుంది... బుధవారం ఈసినిమా రిలీజ్ డేట్‌ను యూనిట్ ప్రకటించింది.. వచ్చే ఏడాది ఏప్రిల్ 28న అయిదు భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా పొన్నియిన్ సెల్వన్2ను రిలీజ్ చేస్తున్నట్టు మేకర్స్ ప్రకటించారు. భారీ అంచనాల మధ్య అద్భుతమైన దృశ్య కావ్యంగా తెరకెక్కిన పొన్నియిన్ సెల్వన్ పార్ట్1 ప్రపంచ వ్యాప్తంగా రూ.500 కట్లోకు పైగా వసూళ్లను సాధించి సరికొత్త రికార్డులను క్రియేట్ చేసింది.. దీంతో పొన్నియిన్ సెల్వన్2పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ అంచనాలను మించేలా మణిరత్నం అండ్ టీమ్ పొన్నియిన్ సెల్వన్2ను రూపొందిస్తున్నారు.

# ఆత్మవిశ్వాసంతో ధీర వనితలు

'పక్షి తన రెక్కల్ని విశ్వసించాలే కానీ.. ఆకాశం అంచుల్ని కూడా తాకగలదు'.. మనకీ ఇదే వర్తిస్తుంది అంటారీ ధీర వనితలు. ప్రతిభ, ధైర్యం, సాహసం, ఆత్మవిశ్వాసాల తోడుగా అవాంతరా లెన్నో అధిగమించారు. ఈ ఏడాది గాజుతెరలని బద్దలు కొట్టి.. తొలి మహిళలుగా తమ పేరుని చరిత్రలో లిఖించుకున్నారు.





### ఆరు పేటెంట్లూ ఆమెవే...

పుట్టింది సాధారణ కుటుంబంలో, చదివింది తమిళ మాధ్యమంలో, అయితేనేం 80 ఏళ్ల ప్రతిష్ఠాత్మక 'కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రిసెర్చ్ (సిఎస్ఐఆర్)' సంస్థకి డైరెక్టర్ జనరల్‌గా ఎదిగారు 'నల్లతంబి కలై సెల్వి', తమిళనాడులోని కారైకుడి సీఎస్ఐఆర్ సెంట్రల్ ఎలక్ట్రో కెమికల్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కి డైరెక్టర్‌గా సెల్వి 25 ఏళ్లు పనిచేశారు. ఎలక్ట్రో కెమికల్ పవర్ సిస్టమ్స్, లిథియం అయాన్ బ్యాటరీ రంగంలోనూ విశేష కృషి చేశారు. 125 పరిశోధన పత్రాలు సమర్పించిన ఆమె ఆరు పేటెంట్లనూ సాధించారు.

### ట్రెయినీగా అడుగుపెట్టి...

మహిళలు అరుదుగా ప్రవేశించే ఆయిల్ అండ్ గ్యాస్ రంగంలో తొలితరం మహిళ డాక్టర్ అల్కా మిత్తల్. ఓఎన్‌జిసికి సిఎండిగా ఎంపికైన తొలి మహిళ ఆవిడే. డేహ్రాడూన్‌కి చెందిన ఆమె ఎకనామిక్స్‌లో పిజి, తర్వాత ఎంబిఎ, పిహెచ్‌డి చేశారు. ముప్ఫై అయిదేళ్ల క్రితం ఓఎన్‌జిసిలో అడుగుపెట్టిన ఆమె ఆ సంస్థలో తొలి పూర్తి స్థాయి డైరెక్టర్‌గా రికార్డూ సాధించారు. హెచ్‌పిసిఎల్, ఓఎన్‌జిసి మగళూరు పెట్రో కెమికల్స్ బోర్డుల్లో కీలక సభ్యురాలిగానూ ఉన్నారు.

### ఔరా అనిపించేలా...

అంతర్జాతీయ పరుగు పోటీల్లో భారత పతాకాన్ని రెపరెపలాడించిన ఘనత పిటి ఉషదే. ఇప్పుడు 95 సంవత్సరాల ఘనచరిత్ర ఉన్న 'ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్'కు అధ్యక్షురాలిగా ఎంపికైన తొలి మహిళగా రికార్డు సృష్టించారు.



కేరళలోని కూతలి గ్రామంలో పుట్టిన ఉష.. నాలుగు సార్లు ఒలింపిక్స్‌లో పాల్గొన్నారు. 2002లో 'ఉష స్కూల్ ఆఫ్ అథ్లెటిక్స్'ను ప్రారంభించి ఔత్సాహిక క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్నారు.

### వీరగాథలు విని..

ఉగ్గు పాలతోనే అభిలాషకు వీరగాథల్ని నూరి పోశారామె నాన్న ఓమ్‌సింగ్. అవే ఆమెను 'ఇండియన్ ఆర్మీ ఫస్ట్‌ఉమన్ కంబాట్ ఏవియేటర్'గా చారిత్రక గుర్తింపు పొందేలా



చేశాయి. ఈ విభాగంలో మహిళలు ఉన్నా వారివి గ్రౌండ్ డ్యూటీలే. హరియాణాకు చెందిన అభిలాష బిటెక్ చదివారు. వీళ్లది సైనిక నేపథ్యమే! ప్రొఫెషనల్ మిలిటరీ కోర్సులూ చేశారు. లక్షల జీతమొచ్చే విదేశీ ఉద్యోగాల్ని కాదని ఇ అన్నయ్య బాటలో సైన్యంలోకి నడిచారు. 2018లో 'ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ కాప్స్'లో చేరింది. 36 మంది సైనిక పైలట్లలో ఏకైక మహిళగా తొలి మహిళా యుద్ధ పైలట్‌గా నిలిచారు.

### సాధారణ ఉద్యోగిగా...

సాధారణ ఉద్యోగినిగా తన కెరియర్‌ని మొదలుపెట్టిన మాధబీ పూరీబుచ్.. సెబీ వంటి కీలకమైన ఆర్థికరంగ సంస్థకు తొలి మహిళా చైర్‌పర్సన్‌గా మారి అరుదైన రికార్డుని సొంతం చేసుకున్నారు. అహ్మదాబాద్ ఐఐఎంలో మేనేజ్‌మెంట్‌లో డిగ్రీ చేశారామె. 1989లో ఐసిఐసిఐ బ్యాంక్‌లో కెరియర్ ప్రారంభించారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, బ్రాండ్ మార్కెటింగ్ హెడ్. ఇలా వివిధ హోదాల్లో పనిచేశారు. 2017-21 వరకు సెబీ (భారత మూలధన మార్కెట్ల



నియంత్రణ సంస్థ)కి తొలి మహిళా హోల్ టైమ్ మెంబర్‌గానూ కీలకపాత్ర పోషించారు.

### సొంతంగా నేర్చుకుని....

అంతర్జాతీయ పాప్ మ్యూజిక్ బ్యాండ్‌లలో 'బ్లాక్‌స్వాన్' ఒకటి. దక్షిణకొరియాకు చెందిన ఆ బృందంలో పాడే అరుదైన అవకాశాన్ని దక్కించుకున్న తొలి భారతీయురాలిగా చరిత్ర సృష్టించింది. ఒడిశా రాక్‌స్టార్ శ్రేయాలెంకా. తమ జట్టులో ఖాళీ అయిన స్థానాల్ని భర్తీ చేయడానికి ప్రపంచవ్యాప్తంగా ఆడిషన్స్



నిర్వహించింది.ఈ బ్యాండ్. ఇందులో శ్రేయ, బ్రెజిల్ అమ్మాయి గ్యాబ్రియెలా దాల్సిన్ అర్హత సాధించారు. హిందుస్థానీ సంగీతంలో శిక్షణ తీసుకున్న శ్రేయ పాశ్చాత్య సంగీతాన్ని వీడియోలు చూసి సొంతంగానే నేర్చుకుంది. ❑

# 16వ పాశురం

నాయగనాయ్ నిన్ఱ నన్దగోపనుడైయ
కోయిల్ కాప్పానే! కొడిత్తోన్ఱుమ్ తోరణ
వాశల్ కాప్పానే! మణిక్కదవమ్ తాళ్ తిఱవాయ్
ఆయర్ శిఱుమియరోముక్కు, అఱైపఱై
మాయన్ మణివణ్ణన్ నెన్నలే వాయ్‌నేర్న్దాన్
తూయోమాయ్ వన్దోమ్ తుయిలెళ పాడువాన్,
వాయాల్ మున్న మున్నమ్ మాత్తాదే అమ్మా! నీ,
నేశనిలైక్కదవమ్ నీక్కేలో రెమ్బావాయ్॥



## తిరుప్పావై

**పదహారవ పాట**

మా నంద నాయకుని మణి మందిరాన్ని
కంటికి రెప్పవలె కాచి రక్షించు
క్షేత్రపాలక తలుపు తెరిచి పంపించు
పాలిచ్చి చంపేటి పాపి పూతన కాము
చిగురుటాకుల నడిమి చిన్ని మొగ్గలము
పసితనము వీడని పల్లెపడుచులము
నీలిరత్నము వంటి తిరుమేను కలవాని
నవనీతచోరుని నందగోపాలుని
మేలుకొలుపులు పాడి లేపవచ్చితిమి
పచ్చతోరణమున్న పసిడి ద్వారమును
దయతలచి తెరువు మా ద్వారపాలక స్వామి,
ఆశతో వచ్చితిమి అడ్డు చెప్పక నీవు .

**భావం:** అది నందగోపాలుని భవనము. జెండాలతో ప్రకాశించుచున్నవి. తోరణములతో అలంకరించబడి యున్నది. మణులతో పొదగబడిన తలుపులు గలది. లోనికేగుటకు గోపికలు, అక్కడ కావలియున్న భవన రక్షకుని అనుమతి కోరుతున్నారు. మాయావి, ఇంద్రనీలవర్ణుడగు సర్వేశ్వరుడు పర అను ధ్వనిచేయు వాయిద్యమును మాకు ఇస్తారని మాట ఇచ్చినాడు. ఏ ప్రతిఫలము ఆశించక పరిశుభ్రంగా వచ్చాము. నిద్ర నుంచి లేచునటుల పాడుటకు వచ్చినాము. నీవు ఏ అభ్యంతరము చెప్పక దృఢముగానున్న తలుపులను తెరువుము. మమ్ముల లోపలికి వచ్చుటకు అనుమతి నిమ్ము. అని గోపికలు ద్వారపాలకుని ప్రార్థిస్తున్నారు. **ఫలం:** ఆచార్యుని అనుగ్రహం లభిస్తుంది. ❑

## ఆరోగ్య భాగ్యం

# విటమిన్ల లోపంతో వచ్చే జ్వరాలు



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

శరీరానికి విటమిన్లు ఎంతో అవసరం. వీటివల్ల జ్వరం డైరక్ట్‌గా కాకుండా ఇన్ డైరక్ట్‌గా ఎఫెక్ట్ చేస్తుంది. దీన్నే న్యూట్రిషనల్ ఫీవర్స్ అని కూడా అంటారు. ముఖ్యంగా ఎ.బి.డి.విటమిన్ల లోపం వల్ల న్యూరాలాజికల్ ఫంక్షన్స్‌లో తేడా రావడంతో శరీరానికి, శరీరంలోని కణజాలానికి ఆక్సిజన్ సరఫరా సరిగా ఉండదు. దీంతో ఎండోక్రైన్ మెటాబాలిజమ్ ఎఫెక్ట్ వల్ల శరీర ఉష్ణోగ్రతలో కొద్దిగా తేడా వస్తుంది. వీరిలో ఎటువంటి కారణం లేకుండా జ్వరం (యుఎన్ఒ జ్వరం) వస్తుంది.

**కారణాలు:** ఆహారపుటలవాట్లు, అపరిశుభ్రత, విటమిన్ల లోపాన్ని గుర్తించలేకపోవ డం, విఐటి డి3, కడుపులో పురుగులుండడం, వైద్య సదుపాయాలు లేకపోవడం గాయాలు, విటమిన్ల ఆవశ్యకతని గుర్తించలేకపోవడం, అవగాహన లేకపోవడం ప్రధాన కారణాలు. విటమిన్ల ఓవర్ డోస్ కూడా దీనికి ప్రధాన లోపం. ఇది ట్రోపికల్ ఏరియాలో ఎక్కువగా వస్తుంది.ఎక్కువగా బి12, డి విటమిన్ల లోపం వల్ల వచ్చే వ్యాధి

**లక్షణాలు:** లోగ్రేడ్ ఇంటర్ మిటెంట్ ఫీవర్, నీరసం, అలసట, ఆకలి లేకపోవడం దగ్గు, శ్వాస తీసుకోవడం ఇబ్బంది, కడుపునొప్పి, తలనొప్పి, తల తిరగడం, వికారం, బాడీపెయిన్స్, వాంతులు, విరేచనాలు, మలబద్ధకం, నడపడానికి ఇబ్బంది ఏర్పడడం, కడుపులో గ్యాస్ ఏర్పడడం, నాలుక నునుపుగా ఉండడం, గుండె దడ, శరీరం పాలిపోయినట్లుం డడం, శరీరం తెలిపోయినట్టుండడం, చూపులో తేడా, కండరాల నొప్పులు, జుట్టురాలడం, నడుంనొప్పి, గాయాలు నయం కాక పోవడం, ఎముక నొప్పులు, పెదవిపై పొక్కులు రావడం వుంటుంది. నరాల తిమ్మిర్లు, మొద్దుబారడం వుంటుంది. డైరక్ట్‌గా బి12 వల్ల అరుదుగా జ్వరం వస్తుంది. మొగలో బ్లాస్టిక్ అనీమియాలో సిస్టమిక్ పైరెక్సియా వస్తుంది. ఇది ఆటోఇమ్యూన్ వ్యాధుల్లో, కేన్సర్స్ వ్యాధులో, డెంగ్యూ, మలేరియా, బోన్‌మారో వ్యాధులు, బాక్టీరి యల్, వైరల్ ఇన్ఫెక్షన్స్ డయాబెటిస్ ఉన్నప్పుడు కల్గుతుంది.



విటమిన్ డి లోపంవల్ల వచ్చే వ్యాధి లక్షణాలు నీరసం, మగత, కండరాల నొప్పులు, ఎముక నొప్పులు, బి.పి. ఎక్కువ కావడం, శరీరంలో వేడి ఆవిర్లు రావడం, తలలో అధిక చెమటలు, ముఖం, ఛాతీ, మెడభాగంలో ఎక్కువగా కన్పిస్తాయి. జాయింట్ పెయిన్స్ డిప్రెషన్, చిరాకు, ఆస్టియో మలేరియా, ఎముకల సాంద్రత తగ్గడం అస్టియోపా రోసిస్, ఎముకలు విరగడం ఉంటుంది. దీర్ఘకాలం విటమిన్ల లోపం వున్నప్పుడు ఇతర వ్యాధులవల్ల అనేక సైడ్‌ఎఫెక్ట్స్ ఏర్పడతాయి. థైరాయిడ్ లోపాలు, ఆటోఇన్యూన్ లోపాలు, కార్డియో వాస్కులార్ డిసీజెస్, ఆటోఇమ్యూన్ వ్యాధులు, కేన్సర్, బరువు పెరగడం, అల్జీమర్స్ డిసీజ్, కంటి చూపులో తేడా, ఎండోక్రైన్ పనుల అస్తవ్యస్థత, డిప్రెషన్, (సెరటోనిన్ తగ్గడం) (స్కిజోఫ్రెనియా వంటి మానసిక వ్యాధులు ఏర్పడతాయి. ఎథిరోస్క్లీరోసిస్, ఇన్‌ఫ్లమేటరీ ఆక్సిడేటివ్ ఛేంజ్ ఏర్పడతాయి. న్యూరో ట్రాన్స్‌మీటర్ ఫంక్షన్స్‌లో తేడా విటమిన్ సి లోపం వల్ల రావడంతో శ్వాసకోశ వ్యాధులు, జీర్ణకోశ వ్యాధులు కూడా వస్తాయి. ❑

# దీంతో అందం

పెరుగు తున్న వయసుని వెనక్కి మళ్లించాలని.. 20ల్లో మాదిగా పరుగులు పెట్టాలని అందరికీ ఉంటుంది. ఈ దిశగా జరుగుతున్న తాజా పరిశోధనలు చెప్పి

చర్మ సంరక్షణ లో భాగంగా అనేక సౌందర్య సాధనాలు వాడుతాం. అయితే పెట్రోలియం జెల్లీ ఎన్నో రకాలు గా ఉప యోగపడు



తుంది. మేకప్ తొలగించేందుకు, కనుబొమలను అందంగా మలచుకునేందుకు, పర్ఫ్యూమ్ ఎక్కువ సమయం నిలిచి ఉండేందుకు పెట్రోలియం జెల్లీని వాడవచ్చు. అదెలాగంటే..

- పెట్రోలియం జెల్లీ పర్ఫ్యూమ్ ప్రైమర్‌గా పనిచేస్తుంది. ఇది పర్ఫ్యూమ్ అణువులను పట్టి ఉంచి ఎక్కువ సమయం పరిమళం నిలిచి ఉండేలా చూస్తుంది. ఫ్లస్ పాయింట్ల 'చెవుల వెనుక, మెడపై భాగం, ముంజేతి) మీద కొద్ది పెట్రోలి యం జెల్లీ రాసుకున్న తరువాత పర్ ఫ్యూమ్ స్ప్రే చేసుకోవాలి.
- కళ్ల మీది నల్లటి వలయా లు పోవాలంటే కాటన్ బాల్ లేదా మేకప్ రిమూ వర్ ప్యాడ్ మీద కొద్ది పెట్రో లియం జెల్లీ రాసి కళ్ల మీద 10 నిమిషాలు ఉంచాలి. దాంతో ఐషాడో కరిగి తొలగించడం సులభం అవుతుంది. అంతేకాదు కళ్ల కింద గీతలు ఏర్పడ కుండా చూస్తుంది.
- కాటుక సరిపడా లేనప్పుడు పెట్రో లియంజెల్లీతో కనురెప్పలను అందంగా మార్చేయవచ్చు. ❑

# ఆరోగ్య వంటలు



ఆరోగ్య చిట్కాలివి.

- గ్రీన్‌టీ ఆరోగ్యానికి మేలు చేస్తుందని తెలుసుగా! అయితే దాని ఖాతాలోకి.. మరో ప్రయోజనం కూడా వచ్చి చేరింది. ఇది తాగడం వల్ల చర్మం తేమతో నిగనిగలాడుతుందట. సాగే గుణాన్ని పెంచుకుని వయసుని కాస్త వెనక్కి మళ్లిస్తుందట.



- పోషకాహారం తింటే ఒంటికి మంచిదని తెలుసు కానీ మంచి మంచి వంటలు నేర్చుకోవాలన్న ఆలోచన వచ్చినా కూడా మానసిక ఆరోగ్యం మెరుగవుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఆశ్చర్యంగా ఉన్నా నిజం. ఎప్పుడూ ఒకేరకం వండేవాళ్లతో పోలిస్తే కుకింగ్ క్లాసులకు వెళ్తూ కొత్త వంటకాలని ప్రయత్నించేవాళ్లు మానసికంగానూ, శారీరంగానూ కూడా ఆరోగ్యంగా ఉన్నట్టు పరిశోధనలు చెబుతున్నాయి.
- ఈ సారి కాయగూరల దూకాణానికి వెళ్లినప్పుడు పుట్టుగొడుగుల్ని కూడా కార్ట్‌లో వేసుకోండి. ఎందుకంటారా? శరీరంలో క్యాన్సర్ కంతులు పెరగడాన్ని ఈ పుట్టగొడుగులు సమర్థంగా నిరోధిస్తాయట. అందుకే వారంలో ఒక సారన్నా వాటిని తిందాం.



- వారంలో కనీసం పావుకిలో సీఫుడ్ అయినా తింటే గుండెకు మేలు జరుగుతుందని అంటున్నాయి అధ్యయనాలు. కానీ తీర ప్రాంతం ఎక్కువ ఉండే ప్రజలు కూడా ఇంత మొత్తంలో తినడం లేదట. చికెన్ మటన్‌కి బదులు వారంలో ఒక్కరోజు చేపల్ని తిని చూచండి. ❑

**చెలి చిట్కా**

గదిలో తేమ, పెయింగ్ వాసనలు పోవాలంటే అరగంట పాటు కొవ్వొత్తిని వెలిగించాలి. ❑...

# అవాంఛిత రోమాల సమస్యతో..

అవాంఛిత రోమాలు.. ఎంతో మంది ఈ సమస్యతోబాధపడుతుంటారు. యుక్త వయసులో కొంత మందికి చనుమొనల వద్ద కూడా ఇలా రోమాలు కనిపిస్తుం టాయి.



హార్మోన్ల అసమతుల్యత, పిసిఓఎస్ లటివి ఇందుకు కారణం కావచ్చంటున్నారు నిపుణులు. అలాగని కంగారు పడాల్సిన అవసరం లేదు. ఓసారి సంబంధిత నిపుణులను సంప్రదిస్తే కారణం తెలుసుకుని తగిన చికిత్సలు సూచిస్తారు. అలాగే ఇంట్లోనే ఆపలించే కొన్ని చిట్కాలు సైతం దీనికి కొంతవరకు పరిష్కారం చూపిస్తాయి. **గుడ్డతో ఇలా చేయండి...** ఒక గుడ్డలోని తెల్లసొన, టేబుల్‌స్పూన్ చక్కెర, అర టీ-స్పూన్ కార్న్‌ఫ్లోర్.. ఈ మూడింటినీ ఒక బౌల్‌లోకి తీసుకొని బాగాగిలక్కొట్టాలి. తద్వారా ఇది మృదువైన పేస్ట్‌లా తయారవుతుంది. ఇప్పుడు దీన్ని సమస్య ఉన్కన చోట రోమాలు పెరిగే దిశలో అప్లై చేయాలి. కాసేపటి తర్వాత ఇది గట్టిపడుతుంది. అప్పుడు దీన్ని వ్యతిరేక దిశలో లాగేస్తే అవాంఛిత రోమాలు తొలగే అవకాశం ఉంటుంది.

**ఈ స్క్రబ్‌తో...** ఒక చిన్న గిన్నెలో టేబుల్‌స్పూన్ పసుపు తీసుకోవాలి. దీనికి టీస్పూన్ పాలు జత చేస్తూ పేస్ట్‌లా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని సమస్య ఉన్న చోట రోమాలు పెరిగే దిశలో అప్లై చేసుకోవాలి. ఇది పూర్తిగా ఆరిపోయాక వేళ్లను తడి చేసుకొని వ్యతిరేక దిశలో గుండ్రంగా రుద్దాలి. ఆపై చల్లటి నీటితో కడిగేసుకుంటే సరిపోతుంది. ఇలా వారానికి రెండుమూడు సార్లు చేస్తే క్రమంగా అవాంఛిత రోమాల పెరుగుదల మందగిస్తుంది.

**బొప్పాయి-పసుపుతో...** బాగా పండిన ఒక బొప్పాయి పండును గిన్నెలోకి తీసుకొని మ్యాష్ చేయాలి. ఇందులో టీస్పూన్ పసుపు వేసి బాగా కలుపుకోవాలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని సమస్య ఉన్న చోట అప్లై చేసి మదువుగా రుద్దాలి. ఆపై చల్లటి నీళ్లతో కడిగేసుకోవాలి. ఇదే పద్ధతిని ఆరినికి రెండుమూడు సార్లు చేయడం వల్ల.. ఆ ప్రదేశంలో అవాంఛిత రోమాల సమస్య క్రమంగా తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుంది. ఇవన్నీ సహజసిద్ధమైన పదార్థాలే కాబట్టి సాధారణంగా దుష్ప్రభావాలు ఉండవు. అయితే ఇంట్లో ఈ చిట్కాలను పాటించడం తో పాటు సంబంధిత నిపుణులను సంప్రదించడం కూడా మంచిది. ❑



# మచ్చలు పోతాయిలా!

- రాత్రి పడుకునే ముందు తేనెను ముఖానికి పట్టించి ఉదయాన్నే గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. ఒకవేళ చర్మం తెగిన గాట్లు ఉంటే తేనె ఉపయోగించ కూడదు. ఎందుకంటే మంటను కలిగించే గుణం తేనెకు ఉంది.
- కలబందకు మచ్చలను పోగొట్టే గుణం ఉంది. అంతే కాకుండా దెబ్బతిన్న చర్మకణాలు తిరిగి పునర్నిర్మాణం అయ్యేందుకు తోడ్పడుతుంది. రోజుకు రెండు సార్లు కలబందను ముఖానికి పట్టించి గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. ❑



# ముగ్గులకు ఆహ్వానం

మా చిరునామా:
ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్,
హైదరాబాద్- 500080.మెయిల్: cheli@vaartha.com

14 చుక్కలు
4 వరుసలు
ఇటు అటు వదిలి
4 వరకు





- లక్ష్మీ ప్రసన్న
బి.ఎన్.రెడ్డి నగర్



11 చుక్కలు మధ్య చుక్కలు
6 వచ్చే వరకు



ఎం. సంధ్య
చెన్నై

# కేన్సర్‌తోపోరాడి ఓడిన ఫుట్‌బాల్ దిగ్గజం

## చికిత్సపొందుతూ బ్రెజిల్ స్టార్ పీలే కన్నుమూత



**బ్రాసిలియా:** ఫుట్‌బాల్ దిగ్గజం బ్రెజిల్ స్టార్ ఫుట్‌బాలర్ 82 ఏళ్ల పీలే కేన్సర్‌తో పోరాడి కన్ను మూసారు. కొంతకాలంగా మహమ్మారితో పోరాడుతున్న పీలే సావోపోలోలోని అలర్బర్ట్ ఐన్‌స్టీన్ ఆసుపత్రిలో చికిత్సపొందుతూ తుదిశ్వాస విడిచాడు. తండ్రి మరణ వార్తను కుమార్తె ధృవీకరించింది. గత ఏడాది సెప్టెంబరులోనే వైద్యులు పెద్దపేగులో కేన్సర్ కణితిని తొలగించారు. అప్పటినుంచి కీమోథెరపీ చేస్తున్నారు. ఆరోగ్యం మరింత విషమించడంతో ఆసుపత్రిలోచేర్చారు. ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. ఈ క్రమంలో పలు అవయవాలు పనిచేయకపోవడంతో పీలే కన్నుమూసాడు. 1958, 1962, 1970 ప్రపంచకప్‌లలో బ్రెజిల్ విజయంలో కీలక పాత్రపోషించాడు. రెండుదశాబ్దాలపాటు ఎన్నో రికార్డులు సొంతంచేసుకున్నాడు. మూడు ప్రపంచకప్‌లు సాధించిన ఏకైకవ్యక్తి పీలే. ఉత్తమ ఫుట్‌బాల్ ఫార్వర్డ్ క్రీడాకారుడిగా పేరు లిఖించుకున్న పీలే. 16యేళ్లకే బ్రెజిల్ తరపున అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో అరంగేట్రంచేసాడు. 92 మ్యాచ్‌ల్లో 77 గోల్స్‌చేసి జట్టుతరపున ఎక్కువ గోల్స్‌చేసాడు. 1956నుంచి 1974 వరకూ బ్రెజిలియన్ క్లబ్ శాంటోస్ తరపున ఆడాడు. 659 మ్యాచ్‌ల్లో 643 గోల్స్‌చేసాడు. 1961నుంచి 1968 మధ్యలో ఆరుసార్లు తన క్లబ్‌కు బ్రెజిల్ లీగ్ టైటిల్‌ను అందించాడు. న్యూయార్క్ కాస్మోస్ తరపున రెండేళ్లు యుఎస్‌లో ఆడాడు. అర్జెంటీనా దిగ్గజం డిగో మారడోనాతో కలిసి ప్లేయర్ ఆఫ్‌ది సెంచరీ అవార్డు పీలే అందుకున్నాడు.

**చివరి సందేశం**

గతనెలలోనే తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రికిచేరిన పీలే చివరిసారి ఇన్‌స్టాలో సందేశం పోస్ట్‌చేసాడు. మిత్రులారా నెలవారీ చెకప్‌లోభాగంగా ఆసుపత్రికి వచ్చాను. ఇలా మీనుంచి నాకు పాజిటివ్ సందేశాలు వస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉంది. నాకు సందేశాలు పంపుతున్న అందరికీ ధన్యవాదాలు అని అన్నాడు.

1940లో పుట్టిన పీలే అసలుపేరు ఎడిసన్ అరాంట్స్ డో నాసిమియాంటో అమెరికా శాస్త్రవేత్త థామస్ అల్వా ఎడిసన్‌పై ప్రేమతో ఆపేరుపెట్టారు. పాఠశాలలో ఆతడికి పీలే అనే నిక్‌నేమ్ వచ్చి స్థిరపడిపోయింది. తనపేరుకు అర్థం తనకే తెలియదని పీలే తరచూ చెపుతుంటాడు. చిన్ననాటినుంచి కడుపేదరికంలో పెరిగిన పీలే సాక్సులో పేపర్లు నింపి బంతిలాచేసి ఆడుతుండేవాడు. రేడియం అనే ఫుట్‌బాల్‌జట్టు సభ్యుడిగా 14 ఏళ్లలోనే సీనియర్లతో ఆడాడు. ఒకదశలో పీలే జట్టు ఇండోర్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ గెలిచింది. ఆటోర్నీలో పీలే సుమారు 15 గోల్స్‌చేసాడు. 1956లో చిన్ననాటి కోచ్ డి్రిటో పీలేను శాంటోస్ ఫుట్‌బాల్‌క్లబ్‌కు పరిచయంచేసాడు.

15ఏళ్ల వయసులోనే లీగ్‌మ్యాచ్ ఆడేందుకు పీలేకు ఛాన్స్ వచ్చింది. తర్వాత బ్రెజిల్ జాతీయ జట్టునుంచి పిలుపురావడంతో ఇక ఎదురే లేకుండా పోయింది. 1958 ప్రపంచకప్‌లో మోకాలి గాయంతోనే మ్యాచ్‌లో ఆడాడు. మూడో మ్యాచ్ సమయానికి పీలే కోలుకుని బరిలోకి దిగాడు. సోవియట్‌తో జరిగిన మాన యచ్‌లో విన్నింగ్ గోల్‌కు అసిస్ట్‌చేసాడు. క్వార్టర్‌ఫైనల్‌లో తొలిగోల్ చేయగా సెమీస్‌లో హ్యాట్రిక్‌నమోదుచేసాడు. ఫైనల్స్‌లో రెండు గోల్స్‌చేసి బ్రెజిల్‌ను విజేతగా నిలిపాడు. స్వీడిష్ డిఫెండర్‌తలపైనుంచి బంతిని తప్పించి కొట్టినగోల్ ఫిఫా చరిత్రలోనే రికార్డుగా నమోదయింది. 1959 ఒక్కఏడాదే పీలే 126 గోల్స్‌చేసాడు. మూడుప్రపంచకప్‌లు అందుకున్న ఏకైక ఆటగాడు కూడా పీలే. కెరీర్‌మొత్తం 1363 మ్యాచ్‌లు ఆడి 1281 గోల్స్‌చేసాడు. అధికారికంగా ఆడిన 831 మ్యాచ్‌ల్లో 767 గోల్స్‌చేసాడు. మెస్సీ, రొనాల్డోలకు ఈగోల్స్‌చేయడానికి వెయ్యిమ్యాచ్‌లు ఆడాల్సి వచ్చింది.




# ఐపిఎల్ సంపాదనలో వీరే టాప్!

**న్యూఢిల్లీ:** టీమిండియా కెప్టెన్‌ముంబై ఇండియన్స్ సారథి రోహిత్‌శర్మ అరుదైన ఘనత సాధించాడు. 15 ఏళ్ల ఐపిఎల్‌చరిత్రలో అత్యధికవేతనం అందుకున్న తొలిప్లేయర్‌గా నిలిచాడు. దిగ్గజ కెప్టెన్ దోనీ రికార్డునుకూడా బ్రేక్‌చేసాడు. మనీబాల్‌నివేదికలుచూస్తే ముంబయి ఇండియన్స్ కెప్టెన్ రోహిత్‌శర్మ 16 ఏళ్లలో ఐపిఎల్‌ద్వారా మొత్తం 178.6 కోట్లరూపాయలు సంపాదించాడు. దోనీ ఆ తర్వాతస్థానంలో ఉన్నాడు. ఇన్నేళ్లలో ధోనీ ఐపిఎల్‌ద్వారా రూ.176.84 కోట్లు ఆర్జించాడు. ఐపిఎల్‌లో సంపాదనలో రోహిత్‌దోనీ తర్వాత విరాట్‌కోహ్లీ మూడోస్థానంలో నిలిచాడు. 16 ఐపిఎల్‌సీజన్లలో కోహ్లీ ఇప్పటివరకూ 173.2కోట్ల సొమ్ములు ఆర్జించాడు. 2008 ఐపిఎల్ వేలంలో ధోనీ వేలంలో అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిలిచాడు. ఆరుకోట్లకు సిఎస్కే ధోనీని కొనుగోలుచేసింది. తర్వాత ఆదాయం పెరిగింది. గత ఐపిఎల్‌సీజన్‌లో ధోనీ తన వేతనాన్ని రూ.12కోట్లకు తగ్గించుకున్నాడు. దానితో ఆతడు అగ్రస్థానం కోల్పోయాడు. ఇక రోహిత్‌ను 2008 ఐపిఎల్‌వేలంలో డెక్కన్ ఛార్జర్స్ రూ.3 కోట్లకు కొన్నది. తర్వాతరెండుసీజన్లలోనూ డెక్కన్‌ఛార్జర్స్‌కు అదే జీతంతో పనిచేసాడు. 2011లో రోహిత్‌రూ.9.2 కోట్లకు ముంబయి ఇండియన్స్‌లోచేరాడు. 2014లో ముంబయి ఆతడికి 12.5 కోట్లు, 2018లో 15 కోట్లు ఇచ్చింది. ఐపిఎల్ 2న022కోసం రోహిత్‌ను ముంబయి ఇండియన్స్ 16 కోట్లకు రిటైన్‌చేసుకుంది. ఇక విరాట్‌కోహ్లీ తొలినాళ్లలో 12 లక్షలకే బెంగళూరు జట్టుకొనుగోలుచేసింది. 2011లో ఆర్సీబి రూ.8.2 కోట్లు ఇచ్చింది. 2014లో 12.5కోట్లు, 2018లో 17 కోట్లు 2021వరకూ ఆదే వేతనంతో పనిచేసాడు. 2022 సీజన్‌లో జట్టుకోసం రెండు కోట్లు తగ్గించుకున్నాడు. ఇక వీరితోపాటు సురేష్ రైనా ఐపిఎల్‌లో సంపాదనపరంగా నాలుగోప్లేస్‌లో ఉన్నాడు. 14 ఏళ్లలో లీగ్‌ద్వారా రూ.110.7 కోట్లు ఆర్జించాడు. తర్వాత సునీల్ నరైన్ ఎక్కువ మొత్తం రాబట్టాడు. వెస్టిండీస్‌కు చెందిన ఈ డాషింగ్ ఆల్‌రౌండర్ 12 ఏళ్లలో ఐపిఎల్‌నుంచి మొత్తం 107.02 కోట్లు సంపాదించాడు. డివిలియన్స్ 102.5 కోట్లు, గంభీర్ 94.6 కోట్లు, ధావన్ 91.8 కోట్లు, దినేశ్‌కార్తీక్ 86.92 కోట్లు టాప్ పదిమంది జాబితాలో నిలిచారు.

# శ్రీలంక సిరీస్‌కు సంజూ బెటర్ ఆప్షన్!



**న్యూఢిల్లీ:** శ్రీలంకతో వన్డేలకు సంజూశాంసన్‌ను ఎంపికచేయకపోవడంపై కొందరు విశ్లేషకులు ఆశ్చర్యం వ్యక్తంచేసారు. శాంసన్‌ని వన్డేలకు ఎందుకు ఎంపికచేయలేదన్న వాటిపై పలు కారణాలు చెపుతున్నారు. వచ్చేనెల 10న గువాహతిలో శ్రీలంక భారత్ మూడు వన్డేల సిరీస్ మొదలవుతుంది. ఈ సిరీస్‌కు 16 మంది ప్లేయర్లతో టీమిండియా జట్టుప్రకటించారు. వన్డే సిరీస్‌కుముందు శ్రీలంకతో మూడు టి20లను కూడా ఇండియా ఆడుతోంది. టి20లలో సీనియర్‌ప్లేయర్లను పక్కనపెట్టి హార్దిక్‌ను కెప్టెన్‌గా ప్రకటించారు. అయితే టి20 వన్డే సిరీస్‌కు సంజూశాంసన్‌ను ఎంపికచేసిన సెలక్టర్లు వన్డేలకు దూరంపెట్టారు. కెఎల్‌రాహుల్, ఇషాన్‌కిషన్‌లను వికెట్‌కీపర్లుగా వన్డేజట్టుకు ఎంపికయ్యారు. వన్డేలకు సంజును ఎంపికచేయకపోవడంపై కొందరు విశ్లేషకులు ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. శాంసన్‌ను వన్డేలకు ఎందుకు ఎంపికచేయాల్సింది అందుకు కారణాలేమిటన్న అంశంపై ఆసక్తికరమైన చర్చలు సాగుతున్నాయి. శాంసన్ పది మ్యాచ్‌లలో తొమ్మిదిసార్లు ఐదు లేదా ఆరోస్థానంలో బ్యాటింగ్‌చేసాడు. టాప్ ఆర్డర్‌లో మూడోస్థానంలో బ్యాటింగ్క్‌చేసి 46 పరుగులుచేసాడు. మూడో స్థానంలో బ్యాటింగ్‌కు శాంసన్ బెటర్ అయితే భారత్ అతడిని లోయర్‌ఆర్డర్‌లో వినియోగించింది. కొన్నేళ్లుగా ఇండియన్ ప్లేయర్లకు ఫినిషర్‌రోల్ కష్టంగానేఉంది. వన్డేల్లో అవకాశాలున్నా సరైన పరుగులు చేయలేక పోయాడు. ఇవిషయం గ్రహించిన భారత్ శాంసన్‌కు ఎక్కువ ఛాన్స్‌లు ఇవ్వాల్సింది ఇవ్వలేదు. విజయం సాధించలేకపోయినా సవాళ్లు ధీటుగా ఎదుర్కొన్నాడు. తన పది ఇన్నింగ్స్‌లో ఐదింటిలో నాటౌట్‌గా నిలిచాడు. సగటు 66గా ఉంది. ఐదోస్థానంలో బ్యాటింగ్‌కు దిగిన సంజు 89.66 స్ట్రైక్‌రేట్‌తో సగటు 52తో పరుగులుచేసాడు. ఆరోస్థానంలో వచ్చిన నాలుగు ఇన్నింగ్స్‌లో 90 స్ట్రైక్‌రేట్‌తో 117.65 సగటుతో స్కోరుచేసాడు. వన్డేల్లో అత్యధికంగా 86 పరుగులుచేసాడు. మొత్తంమీద వన్డేల్లో శాంసన్ మెరుగ్గారాణించాడు. 28 ఏళ్ల ప్లేయర్‌ను శ్రీలంక సిరీస్‌కు ఎంపికచేసేందుకు అన్ని అర్హతలున్నాయి.

# మ్యూజియంగా మెస్సీ బసచేసిన రూమ్

**దోహా:** ప్రపంచకప్ విజేతగా నిలిచిన అర్జెంటీనా జట్టు కెప్టెన్ లియోనల్ మెస్సీకి తీపి గుర్తుగా ఆ స్టార్ ఆటగాడు బసచేసిన హోటల్ రూమ్‌ను మ్యూజియంగా మారుస్తున్నారు. ప్రపంచకప్‌లో మొత్తం ఏడు గోల్స్‌చేసిన ఆతడు గోల్డెన్ బాల్ అవార్డు అందుకున్నాడు. ఈక్రమంలోనే మెస్సీకి ప్రపంచకప్ చిరకాలం గుర్తుండిపోయేలా ఖతార్ ఏర్పాట్లుచేస్తోంది. మెస్సీ బసచేసిన హోటల్‌రూమ్‌నిమ్యూజియంగా మార్చాలని నిర్ణయించినట్లు ఖతార్ యూనివర్సిటీ ప్రకటించింది. ఇకనుంచి ఆరూమ్‌ని బసకోసం కేటాయించాలని పేర్కొంటూ చిన్న మ్యూజియంగా మార్చడానికి ప్రణాళికలు వేస్తోంది. ఆరూమ్‌లో ఎలాంటిమార్పులుచేయడంలేదు. ఇకనుంచి పర్యాటకుల బసకోసం ఆరూమ్ కేటాయించకుండా కేవలం సందర్శనకు మాత్రమే అందుబాటులో ఉంచుతామని ప్రకటించింది. మెస్సీ సాధించిన గొప్ప ఘనతలను విద్యార్థులు, భవిష్యత్ తరాలకు తెలియజేయడానికే ఇలాచేస్తున్నామని ఖతార్ యూనివర్సిటీ అధికారులు తెలిపారు. తమ దేశంలో ఆడి కప్ గెలిచిన లియోనల్ మెస్సీని ఖతార్ అరుదైన రీతిలో గౌరవించాలనినిర్ణయించి ఆతడు బసచేసిన హోటల్‌రూమ్‌నే ఇపుడు మ్యూజియంగా మారుస్తోంది.

# డ్రైవింగ్‌పై పంత్‌కు ధావన్ క్లాస్




**ముంబయి:** టీమిండియా వికెట్‌కీపర్ రిషబ్‌పంత్ రోడ్డుప్రమాదానికి గురికా వడంతో అభిమానులు తీవ్ర ఆందోళనకు దురయ్యారు. ప్రస్తుతం పంత్ ఆరోగ్యం స్థిరంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. డ్రైవింగ్‌పరంగా పంత్‌ను మూడేళ్లక్రితమే శిఖర్‌ధావన్ హెచ్చరించాడు. ఆ హెచ్చరిం చిన వీడియో ఒకటి ఇపుడు నెట్‌లోవైరల్ అవుతోంది. ఐపిఎల్ 2019 సమయంలో పంత్, ధావన్‌లు ఢిల్లీకేపిటల్స్‌కు ఆడారు. ఈసందర్భంగా ఇద్దరూ సరదాగా ఒకరినొకరు ఇంటర్వ్యూచేసుకున్నారు. ఆ సమయంలో తనకంటే సీనియర్ అయిన ధావన్‌ను భయ్యా ఒక సీనియర్‌గా నువ్వునాకు ఏమి సలహా ఇస్తావ్ అని అడిగాడు. జవాబిస్తూ ధావన్‌డ్రైవింగ్‌పరంగా జాగ్రత్తగా ఉండు అని అన్నాడు. తాజాగా పంత్‌కారు ప్రమాదం బారినపడటంతో ధావన్‌పంత్‌ల పాత వీడియోమరోసారి సోషల్‌మీడియాలో చక్కర్లు కొట్టింది.

# కరెంట్ ఖాతా లోటు పైపైకి!

**ముంబై, డిసెంబరు 30:** యేడాది ముగింపుకు వస్తున్న సమయంలో ప్రపంచ వ్యాప్తంగా అలుముకున్న ఆర్థిక సంక్షోభం ప్రభావం భారత్‌పై కూడా పడినట్లు కనిపిస్తోంది. ద్రవ్యోల్బణాన్ని తగ్గించేందుకు చేస్తున్న పనులు కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయని తెలుస్తోంది. జులై-సెప్టెంబర్‌లో ఆల్ టైమ్ గరిష్టమైన 36.4 బిలియన్ డాలర్లకు కరెంట్ ఖాతా లోటు చేరుకుందని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా డేటా విడుదల చేసింది. కరెంట్ ఖాతా లోటు ఏప్రిల్- జూన్‌లో 18.2 బిలియన్ డాలర్లుగా ఉంది. 2012-13 మూడవ త్రైమాసికం సమయంలో గరిష్టంగా కరెంట్ ఖాతా లోటు 31.77 బిలియన్ డాలర్లకు చేరుకుని రికార్డు సృష్టించింది. జులై-సెప్టెంబర్‌లో భారత దేశ కరెంట్ ఖాతా లోటు ఆల్‌టైమ్ గరిష్టస్థాయికి పెరుగుతుందని అంచనా వేయబడినప్పటికీ, లోటు పరిమాణం తమ అంచనా శ్రేణి 31-34 బిలియన్ డాలర్లను మించి పోయిందని ఆర్థికవేత్త అతిది నాయర్ పేర్కొన్నారు. అలా 2022-23 మొదటి అర్థభాగంలో కరెంట్ ఖాతా లోటు 54.5 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇది 2021-22 మొదటి ఆరు నెలల్లో నమోదైన 3.1 బిలియన్ల డాలర్ల లోటు కంటే 15 రెట్లు ఎక్కువని చెప్పుకోవాలి. ఫిబ్రవరి చివరలో రష్యా-ఉక్రెయిన్‌పై దాడి చేసిన తర్వాత ప్రపంచ వస్తువుల ధరల పెరుగుదల కారణంగా సిఎడిలో తీవ్రక్షీణత అంచనా వేయబడింది. దీనిఫలితంగా జులై- సెప్టెంబరులో భారత దిగుమతుల బిలుంల దాదాపు 200 బిలియన్ డాలర్లకు పెరిగింది. సాఫ్ట్‌వేర్, వ్యాపారం, ప్రయాణ సేవల ఎగుమతులు పెరుగుతున్న నేపథ్యంలో సేవల ఎగుతులు యేడాది ప్రాతిపదికన 30.2 శాతం వృద్ధిని నమోదు చేశాయని ఆర్‌బిఐ తన నివేదికలో పేర్కొంది. ఇటీవలి నెలల్లో సరుకుల వాణిజ్య లోటు తగ్గుముఖం పట్టినప్పటికీ నవంబరులో ఏడు నెలల కనిష్ట స్థాయి అయిన 23.89 బిలియన్ డాలర్లకు చేరుకుంటుంది. 2023 ఆర్థిక సంవత్సరంలో కరెంటు ఖాతా లోటు 115 బిలియన్ డాలర్లుగా ఉండవచ్చని ఇక్రా నిపుణులు నాయర్ అంచనా వేస్తున్నారు.




# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 30:** దేశీయ స్టాక్ మార్కెట్లు 2022కు నష్టాలతో ముగింపు పలికాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాల మధ్య లాభాలతో ప్రారంభమైన మార్కెట్లు మధ్యాహ్నం తర్వాత క్రమంగా అమ్మకాల ఒత్తిడి తగిలింది. ఇంట్రాడే గరిష్టాల నుంచి సెన్సెక్స్ 550 పాయింట్లకుపైగా నష్టపోయింది. మొత్తంగా ఈ యేడాది సెన్సెక్స్ 4.4శాతం, నిఫ్టీ 4.3శాతం పెరిగాయి. చివరికి సెన్సెక్స్ 293.14 పాయింట్లు క్షీణించి 60,840.74 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 85.70 పాయింట్లు నష్టపోయి 18,105.30 వద్ద నిలిచింది. బజాజ్ ఫిన్‌సర్వ్, టైటాన్ కంపెనీ, బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్, టాటా మోటార్స్, విప్రో, కోటాక్ మహీంద్రా బ్యాంకు, టెక్‌మహీంద్రా, రిలయన్స్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఐసిఐసిఐ బ్యాంకు, భారతీఎయిర్ టెల్, హెచ్‌డిఎఫ్‌సి, ఎల్‌అండ్‌టి, నెస్లే ఇండియా, ఐటిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, ఇన్ఫోసిస్ వంటి షేర్లు క్షీణించాయి. హరియాణాలో ఆరు వరుసల రోడ్డు నిర్మాణానికి సంబంధించి హెచ్‌జి ఇన్‌ఫ్రాకు ఎన్‌హెచ్‌ఎఐ నుంచి లెటర్ ఆఫ్ అవార్డు అందింది. దీంతో కంపెనీ షేరు శుక్రవారం 8.05శాతం పుంజుకొని రూ.621 వద్ద నిలిచింది. ఏసియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు నుంచి శ్రీరామ్ ఫైనాన్స్ 100 మిలియన్ డాలర్ల నిధులను సమీకరించింది. ఈ నేపథ్యంలో కంపెనీ షేరు కూడా 5.30శాతం పెరిగి 1381.85 రూపాయల వద్ద నిలిచింది.



# పప్పుదినుసుల దిగుమతికి గడువు పెంపు

**ముంబై, డిసెంబరు 30:** పప్పుల ధరలు మరింతగా పెరిగిపోతున్నాయి. ఇటీవలి కాలంలో కంది పప్పు ధర భారీగా పెరిగింది. ప్రభుత్వ లెక్కలే ఇందుకు నిదర్శనం. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, గత ఆరు నెలల్లో పప్పుల ధరలు 10 శాతం పెరిగాయి. కంది, మినుములో గరిష్ట పెరుగుదల కనిపించింది. వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం, డిసెంబర్ 29, పావురం బఠానీ లేదా పప్పు సగటు ధర కిలోకు రూ.111.9కి చేరుకుంది. ఇది జూన్ 1, 2022న కిలో రూ.102.87గా ఉంది. జూన్ 1న కిలో రూ.100 ఉన్న మోడల్ ధర ఇప్పుడు రూ.110. భారతదేశంలో చాలా మంది ప్రజలు కందిపప్పు తినడానికి ఇష్టపడతారు. ఈ కాలంలో మినుముల ధరలు కూడా పెరిగాయి. డిసెంబరు 29, 2022 నాటి ప్రభుత్వ డేటా ప్రకారం కంది పప్పు కిలోకు సగటు ధర రూ.110 ఉండగా, ఇది జూన్ 1, 2022న కిలో రూ.100కి అందుబాటులో ఉండేది. ఆరు నెలల్లో ధరలు 10 శాతం పెరిగాయి. నవంబర్‌లో పప్పుల ద్రవ్యోల్బణం 3.15 శాతంగా ఉంది. కందిపప్పు, మినపప్పు ధరలను నియంత్రించడానికి ప్రభుత్వం ఈ రెండు పప్పుల కోసం ఉచిత-దిగుమతి విధానాన్ని 31 ఆగస్టు 2024 వరకు పొడిగించింది. ఈ పాలసీ ప్రకారం ఎలాంటి పరిమితులు లేకుండా పప్పులను దిగుమతి చేసుకోవచ్చు. భారతదేశం తన పప్పులలో 15 శాతం దిగుమతి చేసుకుంటుంది. 2021-22లో 2 మిలియన్ టన్నుల పప్పుధాన్యాలు దిగుమతి అయ్యాయి. ద్వైపాక్షిక ఒప్పందం ప్రకారం, మయన్మార్ నుంచి 0.25 మిలియన్ టన్నుల మినుములు, 0.1 మిలియన్ టన్నుల కందులు దిగుమతి చేసుకోవడానికి భారత దేశం హామీ ఇచ్చింది. భారత్ కూడా మొజాంబిక్ నుంచి కందిపప్పును దిగుమతి చేసుకుంటోంది. ఇది కాకుండా, మాలావి నుంచి కూడా దిగుమతి చేసుకోవచ్చు.



# టెలికం టార్గెట్ రూ.1.5 కోట్లు!

# వాణిజ్యం

**ముంబై, డిసెంబరు 30:** ఒకప్పుడు భారత వృద్ధిలో కీలక పాత్ర పోషించిన టెలికం రంగం తర్వాత కొన్నేళ్లకు అప్పుల ఊబిలో కూరుకుపోయింది. అనేక సంస్థలు కకావికలమై వ్యాపారం నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది. తదనంతరం వచ్చిన అనేక సంస్కరణలతో పునరుజ్జీవం పోసుకొని స్థిరత్వం సాధించింది. 2022లో 5జి రాకతో కొత్త శకాన్ని ఆహ్వానించి ఇప్పుడు కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టబోతోంది. 5జి సేవలతో ప్రజలను అనుసంధానించడం దగ్గరి నుంచి నిర్వహణ వ్యయాలను తగ్గించుకోవడం వరకు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుంది. ఆధునిక అవసరాలకు అనుగుణంగా నెట్‌వర్క్‌లను విస్తరించడానికి రూ.1.5 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులను ఆకర్షించాలని ఆకాంక్షిస్తోంది. వీటితో పాటే పెరుగుతున్న వ్యయాలకు అనుగుణంగా టారిఫ్ ఛార్జీలను పెంచే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాల అంచనా. ఇప్పటికే దేశీయ పారిశ్రామిక దిగ్గజం రిలయన్స్ ఇండస్ట్రీస్ తమ టెలికం వ్యాపారం జియో ద్వాఅర 5జి నెట్‌వర్క్ విస్తరణ కోసం 2023 చివరి నాటికి రూ.2 లక్షల కోట్ల పెటుట్బడులు పెట్టనున్నట్లు ప్రకటించింది. దీంట్లో రూ.87,946 కోట్లు స్పెక్ట్రమ్ కేటాయింపుల కోసం ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంది. మిగిలిన రూ.1.12 లక్షల కోట్లను పూర్తిగా 5జి నెట్‌వర్క్ విస్తరణ, అనుసంధానం కోసం 2023లో వినియోగించనున్నట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. మరోవైపు భారతీ ఎయిర్‌టెల్ 27,000-28,000 కోట్లు వెచ్చించనున్నట్లు ప్రకటించిది. అలాగే బిఎస్ఎన్ఎల్ 2023లో దేశవ్యాప్తంగా 4జి నెట్‌వర్క్ విస్తరణకు రూ.16,000 కోట్లు కేటాయించనుంది. దీన్నే తదనంతరం 5జికి అప్‌గ్రేడ్ చేయనుంది. మరో వ్యాపార దిగ్గజం అదానీ గ్రూప్ ఇంకా తమ పూర్తిస్థాయి టెలికం ప్రణాళి కల్ని ప్రకటించాల్సి ఉంది. మొత్తంగా 2023లో టెలికం రంగం రూ.1.5 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించే యోచనలో ఉంది. 2022లో టెలికం రంగంలో అనేక నిర్మాణాత్మక సంస్కరణలు వెలుగుచూశాయని సిఒఎఐ డైరెక్టర్ జనరల్ ఎస్‌పి కొచ్చర్ తెలిపారు. ఇ-కెవైసి, స్పెక్ట్రమ్ వినియోగ రుసుముల తొలగింపు, ప్రత్యక్ష మార్గంలో 100శాతం ఎఫ్‌డిఐ, బ్యాంకు గ్యారంటీలు, సర్దుబాటు చేసిన స్థూల ఆదాయాలు, వడ్డీరేట్లు, జరిమానాలు, రైట్ ఆఫ్ వే వంటి అంశాల హేతుబద్ధీకరణ 2022లో టెలికం రంగంలో గుణాత్మక మార్పు తీసుకొచ్చిందని పేర్కొన్నారు. అలాగే చాలా వరకు రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలకు అనుగుణంగా టెలికం మౌలికవసతుల కల్పనకు అనువైన విధానాలను తీసుకొచ్చాయని డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడర్స్ అసోసియేషన్ డైరెక్టర్ జనరల్ టిఆర్ దువా తెలిపారు.




# కేపిటాల్యాండ్ చేతికి ఐటి పార్క్



**న్యూఢిల్లీ, డిసెంబరు 30:** సొంత అనుబంధ సంస్థ ద్వారా పుణెలోని ఐటి పార్క్‌ను కొనుగోలు చేయనున్నట్లు కేపిటాల్యాండ్ ఇండియా ట్రస్ట్ తాజాగా పేర్కొంది. ఎకో స్పేస్ ఐటి పార్క్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ఇందుకు అసెండస్ ఐటి పార్క్‌తో తప్పనిసరి ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు తెలియచేసింది. ఈ ఐటి సెజ్‌లో 100శాతం వాటా కొనుగోలుకి రూ.1,350 కోట్లు వెచ్చించనున్నట్లు వెల్లడించింది. ఈ సెజ్ నాలుగు భవంతులతో మొత్తం 2.3 మిలియన్ చదరపు అడుగుల విక్రయ అవకాశమున్న ప్రాంతాన్ని కలిగి ఉంది. ఈ ఆస్తిలో దాదాపు 100 శాతం ఐటి, ఐటి ఆధారిత సాఫ్ట్‌వేర్ కంపెనీలకు లీజ్‌కిచ్చారు. వీటిలో ఇన్ఫోసిస్, సినెక్రాన్ టెక్నాలజీస్ తదితర కంపెనీలున్నాయి. కాగా అసెండస్ ఐటి పార్క్‌లో కేపిటాల్యాండ్ ఇండియా ట్రస్ట్ 78.5 శాతం వాటా, భాగస్వామి మహారాష్ట్ర ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ 21.5 శాతం చొప్పున వాటాలు సొంతం చేసుకోనున్నాయి.

**వార్త జర్నలిజం కళాశాల**

**ట్రైనీ జర్నలిస్టులకు ఆహ్వానం**

జాతీయ తెలుగు దినపత్రిక **'వార్త'** నిర్వహిస్తున్న జర్నలిజం కళాశాలలో ప్రవేశానికి అభ్యర్థుల నుంచి దరఖాస్తులకు ఆహ్వానం.

**అర్హతలు** : తెలుగు, ఇంగ్లీషు భాషా పరిజ్ఞానం కలిగి ఉండాలి. వర్తమాన సామాజిక అంశాలపై అవగాహన, విశ్లేషణ సామర్థ్యం అవసరం. కనీస విద్యార్హత ఏదైనా డిగ్రీ.

**దరఖాస్తు విధానం :** వయసు, విద్యార్హతలు, తదితర విషయాలను వివరంగా తెలియజేయాలి. అభ్యర్థుల ఫోటో జతచేస్తూ, సర్టిఫికేట్లు జిరాక్స్ ప్రతులు అందజేయాలి.

అభ్యర్థుల ఆసక్తికి తగినట్లుగా ఎడిటింగ్, రిపోర్టింగ్‌లో శిక్షణ ఉంటుంది. శిక్షణ కాలంలో నెలకు రూ.10 వేలు స్కాలర్‌షిప్ లభిస్తుంది. 6 నెలల శిక్షణ అనంతరం అర్హులైన వారికి తగిన వేతనంతో **'వార్త'** ఎడిషన్లలో ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతుంది. అభ్యర్థులు కనీసం రెండేళ్లు వార్తలో పనిచేయవలసి ఉంటుంది.

అభ్యర్థులకు రాత పరీక్ష, ఇంటర్వ్యూలు ఉంటాయి. సమకాలీన రాజకీయ, సామాజిక అంశాలపై సొంతంగా రాసిన వ్యాసం జతచేసి దరఖాస్తులు పంపాలి.

అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ ప్రకటన నుంచి పదిరోజులలోగా అందేట్లు పంపాలి రాత పరీక్ష, ఇంటర్వ్యూ తేదీలు వారికి తెలియజేయడం జరుగుతుంది.

వార్త

దరఖాస్తులు పంపవలసిన చిరునామా
ఎడిటర్,
'వార్త' జాతీయ తెలుగు దినపత్రిక
# 396, లోయర్ టాంక్ బండ్, హైదరాబాద్.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.